www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

మంగళవారం మే 27, 2025 | సంపుటి : 21 | సంచిక : 250 | పేజీలు : 12 + 8 | వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


ఒకే ఎన్నికతో
## దేశానికి ఎంతో మేలు



ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్న పదేపదే ఎన్నికలు

వన్ నేషన్ - వన్ ఎలక్షన్ సెమినార్‌లో పవన్ కళ్యాణ్

2వ పేజిలో..

TV3 CHANNEL

నాలుగో ఆర్థిక వ్యవస్థగా నవోదయం..!

4లో

ముంబైలో జడివానతో
## అతలాకుతలం

107 సంవత్సరాల రికార్డు బ్రేక్



ముంబై, (నినాదం) మే 26 : ఆర్థిక రాజధాని ముంబయి మహానగరంలో వర్షాలు దంచికొడుతున్నాయి. గత 75 సంవత్సరాల్లో ఎన్నడూలేని విధంగా నైరుతి రుతుపవనాలు ముందస్తుగా ప్రవేశించాయి. ఈ క్రమంలో భారీ వర్షం కురిసింది. ఫలితంగా 107 సంవత్సరాల రికార్డు బద్దలయ్యింది. మే మాసంలో 107 సంవత్సరాల తర్వాత ఈ స్థాయిలో భారీ వర్షం కురిసింది. ముంబయికి నైరుతి రుతుపవనాలు చేరాయని వాతావరణశాఖ తెలిపింది. సాధారణంగా జూన్ 11 వరకు వస్తుండగా.. ఈ సారి మాత్రం 16 రోజుల ముందుగానే వచ్చాయని తెలిపింది. భారత వాతావరణ శాఖ శాస్త్రవేత్త సుష్మా నాయర్ మాట్లాడుతూ.. గతంలో నైరుతి రుతుపవనాలు తొలిసారిగా 1956 మే 29న ముంబయికి ముందస్తుగా చేరాయని.. ఆ తర్వాత 1962, 1971లో అదే రోజుల్లో

మిగతా 2లో..

నేటి నుంచి టీడీపీ
# మహానాడు



జెండా ఆవిష్కరణతో కార్యక్రమం ప్రారంభం

తొలిరోజు జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ప్రసంగం

స్వాగత తోరణాల ఏర్పాటుతో పసుపుమయంగా మారిన కడప నగరం

తరలివచ్చిన మంత్రులు, నాయకులు, ప్రజాప్రతినిధులు

సభా ప్రాంగణంలో పారపట్టి మట్టిని చదును చేసిన మంత్రి నిమ్మల

కార్యకర్తలతో కలిసి సైకిల్ యాత్రగా బయలుదేరిన మంత్రి సవిత

ముూడ్రోజుల పండగ కోసం నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాక

రాయలసీమ జిల్లాల నడిబొడ్డున కడప వేదికగా తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహణకు సర్వం సిద్ధమైంది. మంగళవారం ఉదయం 8.30 గంటలకు ప్రతినిధుల నమోదుతో పసుపు పండగ ప్రారంభమవుతుంది. అనంతరం ఫొటో ఎగ్జిబిషన్, రక్తదాన శిబిరాలు ప్రారంభించనున్నారు. ఉదయం 10.45 గంటలకు పార్టీ జాతీయ అధ్యక్షులు, పొలిట్‌బ్యూరో సభ్యులు, ఇతర ముఖ్య నాయకులు వేదికపైకి చేరుకుంటారు. చంద్రబాబు పార్టీ జెండాను ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేసి, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తారు. అనతరం 'మా తెలుగు తల్లికి' గీతాలాపనతో మహానాడు లాంఛనంగా ప్రారంభమవుతుంది.

కడప ప్రతినిధి (నినాదం) : కడప జిల్లాలో తొలిసారి జరుగుతున్న మహానాడు కోసం నగరంలో భారీగా స్వాగత తోరణాలను ఏర్పాటు చేశారు. ఉదయం ప్రతినిధుల నమోదుతో మహానాడు మొదలు కానుంది. తొలిరోజు పార్టీ ప్రతినిధుల సభ, సంస్థాగత నిర్మాణం, భవిష్యత్తు కార్యాచరణతో పాటు టీడీపీ మౌలిక సిద్ధాంతాలు, మంత్రి లోకేశ్ ప్రతిపాదించిన 6 సూత్రాల ఆవిష్కరణ, పార్టీ నియామవళిలో సవరణలపై ప్రధాన చర్చ జరగనుంది. ఆరు సూత్రాల్లో మొదటి రెండు సూత్రాలపై మొదటిరోజు చర్చ జరుగనుంది. అలాగే పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. రెండో రోజు ప్రతినిధుల సభతో పాటు పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ 102వ జయంతిని పురస్కరించుకుని నివాళులర్పించనున్నారు. ఆరు సూత్రాల్లో మిగిలిన నాలుగు సూత్రాలపై చర్చించి, తీర్మానాలు చేయనున్నారు.

5

భారత్‌ను ద్వేషించడమే
# పాక్ పని...

- మనకు హాని కలిగించే చర్యలతోనో సరి
- భారత విభజన తరవాత పాక్ సాధించింది ఇదే..
- పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధిపై భారత్ దృష్టి
- గుజరాత్ పర్యటనలో మరోమారు పాక్‌పై ప్రధాని విమర్శలు



గాంధీనగర్, (నినాదం) మే 26 : భారత్‌ను ద్వేషించడం, మనకు హాని కలిగించే మార్గాల గురించి ఆలోచిం చడమే పాకిస్తాన్ ముందున్న లక్ష్యమని ప్రధాని మోడీ మండి పడ్డారు. గుజరాత్ పర్యటనలో పాకిస్థాన్‌పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ దేశం ఏకైక లక్ష్యం అదేనన్నారు.

2

## కులగణన ముమ్మాటికీ రాహుల్ విజయం

ఇదే విషయాన్ని ప్రజల్లోకి తీసుకు వెళతాం

మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



న్యూఢిల్లీ (నినాదం) మే 26 : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఒత్తిడి వల్లే కేంద్ర ప్రభు త్వం కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాడానికి కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. సోమవారం ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లో ఓబీసీ ప్రతినిధులతో కీలక సమావేశం జరిగింది.

2

సరస్వతీ పుష్కరాలను...
## ఛాలెంజ్‌గా తీసుకున్నం



సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు పుష్కరాలు దిగ్విజయం

అధికార యంత్రాంగం చేసిన సేవలు అభినందనీయం

రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ మహాదేవపూర్ (నినాదం):

ప్రసిద్ధి గాంచిన కాళేశ్వర క్షేత్రంలో అంతర్వాహిణి సరస్వతి పుష్కరాలను ఛాలెంజ్‌గా తీసుకుని నిర్వహించామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. సోమవారం సాయంత్రం సరస్వతి ఘాట్ వద్ద రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడుతూ 12 రోజుల నుండి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాత్రదారుల య్యారని జిల్లా యంత్రాంగాన్నిఅభినందించారు. భగవంతుడు పుష్కరాలను నిర్వహించే అవకాశం కల్పించాడని 40 కోట్ల రూపాయలతో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పుష్కరాలకు ప్రాతినిధ్యం వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. 15 నుండి 26 వరకు జరిగిన పుష్కరాలకు ఈ ప్రాంత

మిగతా 2లో..

సినిమా రంగం కోసం
## ప్రత్యేక విధానం

త్వరలో సమగ్ర విధానంతో ముందుకు వస్తాం

చిత్ర పరిశ్రమ అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటున్నాం..

చిన్న థియేటర్లను కూడా రక్షించుకోవాల్సి ఉంది

పరిశ్రమ పెద్దలతో చర్చించడానికి ప్రభుత్వం సిద్ధం

మీడియా సమావేశంలో మంత్రి కందుల దుర్గేశ్

5లో



రాజమహేంద్రవరం (నినాదం) : అగ్ర కథానాయకుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నటించిన 'హరి హర వీరమల్లు' మూవీ విడుదల సమయంలోనే థియేటర్ల బంద్ అనే అంశం ఎందుకు తెరపైకి తీసుకొచ్చారని ఏపీ సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రశ్నించారు. దీనిని రాజకీయ లబ్ధికోసం వాడుకుంటున్న వైసీపీ.. కొన్ని వాస్తవాలను గ్రహించాలన్నారు.

చార్మినార్ అందాలకు
## ఆఫ్రికన్ డెలిగేట్స్ ఫిదా..

ఐదురోజుల పర్యటనలో భాగంగా హైదరాబాద్‌కు రాక

హైదరాబాద్‌కు చిహ్నంగా నిలిచే చార్మినార్ అందాలకు ఆఫ్రికన్ డెలిగేట్‌లు ముగ్ధులయ్యారు. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 5 రోజుల పర్యటనలో భాగంగా ఆఫ్రికా ఖండంలో మధ్య, పచ్చిమ ఆఫ్రికన్ దేశాల కంటెంట్ క్రియేటర్లు ఆదివారం హైదరాబాద్‌కు వచ్చారు. పర్యటనలో భాగంగా సోమవారం హైదరాబాద్‌లోని చార్మినార్, సాలార్ జంగ్ మ్యూజియం, గోల్కొండ కోటలను సందర్శించారు.



2

## కవిత లేఖ ఎఫెక్ట్...

బీజేపీపై విమర్శలకు దిగిన కేటీఆర్

చర్లపల్లి రైల్వే స్టేషన్, ఢిల్లీ విమానాశ్రయాలపై పోస్ట్

హైదరాబాద్ (నినాదం) : బీజేపీని ఎందుకు విమర్శించటం లేదని పార్టీ మహిళా నేత.. మరో పక్క సొంత చెల్లెలైన కల్వకుంట్ల కవిత లేఖాస్త్రం సంధించడంతో దాని ప్రభావమో ఏమో కానీ... బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం బీజేపీని టార్గెట్ చేశారు.

2



అందాల పోటీలకు 200 కోట్లు..
## రైతన్నలకు మాత్రం మొండిచేయి




కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్‌రావు విమర్శలు

సిద్దిపేట (నినాదం) : అందాల పోటీలకు రూ.200 కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం.. రైతుల సమస్యలను మాత్రం పట్టించు కోవడం లేదని మాజీ మంత్రి, బీఆర్ ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు మండిపడ్డారు. లక్ష కోట్లకు టెండర్లు పిలిచి పనులు చేస్తున్నారు కానీ.. పేదలు, రైతులు అడిగితే రూపాయి లేదంటున్నారని ఫైర్ అయ్యారు. రేవంత్‌రెడ్డి ఎవరి కడుపు నింపేందుకు అందాల పోటీలు పెడుతున్నారని ప్రశ్నించారు.

2

దేశంలో పెరుగుతున్న
## కరోనా కేసులు

కేరళలో 400 దాటిని కేసుల సంఖ్య




న్యూఢిల్లీ (నినాదం) : దేశంలో మరోసారి కరోనా వైరస్ కలకలం సృష్టిస్తోంది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నాయి. దీంతో సర్వత్రా ఆందోళన నెలకొంది. అన్ని రాష్ట్రాలు కరోన పట్ల జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. దిల్లీలో ప్రస్తుతం 104 మంది వైరస్‌తో బాధపడుతున్నారు. కేరళలో కేసుల సంఖ్య 400 దాటింది. దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 1009గా ఉండగా.. వారం వ్యవధిలో 750 మందికి కొత్తగా కరోనా సోకిందని సోమవారం ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. కేసుల పరంగా కేరళ మొదటి స్థానంలో ఉంది.

2లో



20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం

మిగులు ఉత్పత్తి ఉండేలా ప్రణాళికలు

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చినా కోతలు లేకుండా ఇస్తున్నామంటే అది కాంగ్రెస్ పాలన.. 2050 నాటికి గాలి, సోలార్, నీటి ద్వారా విద్యుత్ ఉత్పత్తిని 20 వేల మెగావాట్ల లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం అని భట్టి అన్నారు. 29 లక్షల పంపు సెట్లకు ఇచ్చే కరెంట్‌కు రూ.12,500 కోట్లు రైతుల పక్షాన కడుతున్నాం.. మహిళల అభివృద్దే, రాష్ట్ర అభివృద్ధి అని ముందుకు సాగుతున్నాం.. మహిళలకు లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి అన్నారు.

కాంగ్రెస్ వస్తే...
# కరెంట్ ఉండదన్నారు

హైదరాబాద్, (నినాదం) మే 26 : కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని అన్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తు చేశారు. విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్లు పెట్టకుండా ఎలా ఇస్తున్నారు.. ఉన్నవన్నీ కాంగ్రెస్ పార్టీ హయంలోనివే అని చెప్పాను.. నాగర్ కర్నూల్ జిల్లా పోల్కంపల్లి, బొమ్మంపల్లి, పదర సబ్ స్టేషన్లను ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న పదేళ్లలో గిరిజనుల గురించి కేసీఆర్ ఆలోచించారా? అని ప్రశ్నించారు. భద్రాద్రి, యాదాద్రి నుంచి కరెంటు ఉత్పత్తి

మిగతా 2లో..

పాక్‌కు గూఢర్యం చేస్తున్న
## సీఆర్‌పీఎఫ్ ఉద్యోగి




ఉద్యోగి మోతీరామ్‌ను అరెస్ట్ చేసిన ఎన్ఐఏ

2లో

## పూరీలో స్పీడ్ బోట్ బోల్తా..

ప్రమాదం నుంచి బైటపడ్డ సౌరభ్ గంగూలీ ఫ్యామిలీ

సమయానికి లైఫ్ జాకెట్ ఉండటంతో తప్పిన ప్రాణనష్టం

2లో



## దేశంలో పెరుగుతున్న కరోనా కేసులు

**న్యూఢిల్లీ, మే 26 :** దేశంలో మరోసారి కరోనావైరస్ కలకలం సృష్టిస్తోంది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నాయి. దీంతో సర్వత్రా ఆందోళన నెలకొంది. అన్ని రాష్ట్రాలు కరోన పట్ల జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. దిల్లీలో ప్రస్తుతం 104 మంది వైరస్‌తో బాధపడుతున్నారు. ఒక వారంలోనే 99 మంది దీని బారినపడటం ఆందోళన కలిగిస్తోంది. కేరళలో కేసుల సంఖ్య 400 దాటింది. దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 1009గా ఉండగా.. వారం వ్యవధిలో 750 మందికి కొత్తగా కరోనా సోకిందని సోమవారం ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. కేసుల పరంగా కేరళ మొదటి స్థానంలో ఉండగా.. తర్వాత మహారాష్ట్ర, దిల్లీ, గుజరాత్, కర్ణాటక, ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లో వైరస్ తీవ్రత కనిపిస్తోంది. తాజాగా బిహార్‌లో తొలి కేసు నమోదైంది. కేసులు నమోదవుతున్నప్పటికీ.. తీవ్రత తక్కువేనని ఇటీ-వల కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది. అయినా అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని తెలిపిన సంగతి తెలిసిందే.ఇటీవల ఆసియా దేశాలు మరీ ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్, థాయ్‌లాండ్‌తో పాటు- చైనాలోనూ కొవిడ్-19 వ్యాప్తి విపరీతంగా ఉంది. వారానికి వేల సంఖ్యలో కేసులు వెలుగు చూస్తున్నాయి. వైరస్ వ్యాప్తికి జేఎన్.1 వేరియంట్, దాని ఉపరకాలే కారణంగా అధికారులు చెబుతున్నారు. జేఎన్.1 ఉపరకాలైన ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8 వేరియంట్ల వ్యాప్తి అధికంగా ఉందని ఇటీవల సింగపూర్ ఆరోగ్యశాఖ తెలిపింది. జ్వరం, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి, నీరసం వంటి స్వల్ప లక్షణాలు కనిపిస్తున్నాయని, బాధితులు నాలుగు రోజుల్లో కోలుకుంటున్నారని వైద్య నిపుణులు వెల్లడించారు. అవే ఉపరకాలను భారత్‌లో గుర్తించినట్లు ఇటీవల ఇండియన్ సార్స్‌కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియంగత వారం వెల్లడించిన సంగతి తెలిసిందే.

## కాళేశ్వరంలో ముగిసిన పుష్కరాలు

**కాళేశ్వరం, మే 26 :** కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు ఘనంగా సాగుతున్నాయి. సోమవారంతో పుష్కరాలు ముగియనున్నాయి. దీంతో చివరి రోజైన సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. పవిత్ర త్రివేణి సంగమంలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకుంటున్నారు. ముగింపు వేడుకలను అట్టహాసంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తెలంగాణలో సరస్వతి నది పుష్కరాలు మే 15న ప్రారంభమైన సంగతి తెలిసిందే. కాళేశ్వరంలో ఆధ్యాత్మికతతో శోభిల్లిన సరస్వతి పుష్కరాలు నేటితో ముగియనున్నాయి. త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాల కోసం వేలాదిమంది భక్తులు పోటెత్తారు. వేకువజాము నుంచే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుండి భక్తులు తరలివచ్చారు. భక్తులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి నదిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పలువురు దంపతులు కలిసి త్రిగుణాత్మక నదుల సాన్నిధ్యంలో స్నానం చేసి పుణ్యఫలాన్ని అందుకుంటున్నారు. తీరం వెంట సైకత లింగాలను ఏర్పాటు- చేసి భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. అలాగే, పితృదేవతలకు శ్రాద్ధకర్మలతో తీరాన్ని పరిపూర్ణంగా అలాగే పుష్కరాల ముగింపు సందర్భంగా పూజారులు చండీ హోమాన్ని నిర్వహించనున్నారు. చివరి రోజు కావడంతో అధికారులు భారీగా భక్తుల రాకను ఊహించి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సరస్వతీ మాత, శుభానందదేవి అమ్మవారుల దర్శనార్థం లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. ఒకవైపు భక్తి భావన, మరోవైపు భక్తుల ఉత్సాహంతో కాళేశ్వరం పుష్కర క్షేత్రంగా ప్రకాశించింది.

## పాక్‌కు గూఢచర్యం చేస్తున్న సిఆర్‌పిఎఫ్ ఉద్యోగి

**న్యూఢిల్లీ, మే 26 :** పాకిస్థాన్‌కి గూఢచర్యం చేస్తున్న యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా అరెస్ట్ తర్వాత కేంద్రం అప్రమత్తమైంది. దేశవ్యాప్తంగా పాకిస్థాన్ కోసం పని చేస్తున్న వ్యక్తులను జల్లెడ వేసి పట్టుకొనే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. దీంతో ఇప్పటికే పలువురు అనుమానితుల్ని అరెస్ట్ చేశారు. తాజాగా సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్‌పిఎఫ్) ఉద్యోగి మోతీరామ్ జాట్‌ను జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఎ అధికారులు అరెస్ట్ చేశారు. పాక్ ఇం-టె-లిజెన్స్ అధికారులకు మోతీరామ్ సున్నిత సమాచారం అందిస్తున్నట్లు గుర్తించారు. 2023 నుంచి పాక్ ఇంటెలిజెన్స్ అధికారులతో సిఆర్‌పిఎఫ్ ఉద్యోగి మోతీరామ్ టచ్‌లో ఉన్నట్లు బయటపడింది. అనంతరం అతడిని ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. కోర్టు అతనికి జూన్ 6వ తేదీ వరకూ ఎన్ఐఎ (కఐఅ) కస్టడీలో ఉండాలని ఆదేశించింది. మోతీరామ్‌పై వచ్చిన ఆరోపణలు దేశ భద్రతకు పెను ముప్పుగా మారే అవకాశం ఉందని కోర్టు వ్యాఖ్యానించింది. అతను పాకిస్థాన్‌కు ఏ విధమైన రహస్యాలు అందించాడో విచారణలో వెలికి తీయాలని పేర్కొంది. మోతిపై చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం సెక్షన్ 15, సెక్షన్ 16, సెక్షన్ 18 కింద కేసులు నమోదు చేశారు.

## పూరీలో స్పీడ్ బోట్ బోల్తా..

(మొదటిపేజీ తరువాయి)

సౌరభ్ గంగూలీ సోదరుడు, ఆయన భార్య ఒడిషాకు వెళ్లారు. అక్కడ స్పీడ్ బోట్‌లో ఎక్కి సముద్రంలోకి వెళ్లారు. ఇంతలో స్పీడ్ బోట్ కాస్త బోల్తా పడింది. ఈ ఘటనతో ఒక్కసారిగా కుటుంబం టెన్షన్‌కు గురైంది. సమయానికి లైఫ్ జాకెట్ ఉండటం వల్ల ప్రాణాలతో బైటపడ్డారని చెప్పుకోవచ్చు. వివరాల్లోకి వెళితే, స్నేహాశీష్ గంగూలీ, ఆయన భార్య అర్పిత పూరీ సముద్ర తీరంలో వాటర్ గేమ్స్ ఆడుతున్నారు. దీనిలో భాగంగా స్పీడ్ బోట్ ఎక్కి అక్కడ సర్ఫింగ్ చేస్తున్నారు. ఇంతలో ఒక్కసారిగా బోట్ బోల్తా పడింది. దీంతో బోట్ లో ఉన్న గంగూలీ సోదరుడు,ఆయన భార్య ఇద్దరు కూడా నీళ్లలోకి పడిపోయారు. కానీ వారు లైఫ్ జాకెట్ వేసుకుని ఉండటం వల్ల ప్రాణాలతో బైటపడ్డారు. వెంటనే అక్కడున్న మిగత బోట్ వారు వేగంగా స్పందించి, అక్కడకు రావడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదానికి బోటు నిర్వాహకుల నిర్లక్ష్యమే కారణమని అర్పిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటన జరిగినప్పుడు బోటులో తగినంత మంది ప్రయాణికులు లేరని ఆమె ఆరోపించారు. ఈ సందర్భంగా అర్పిత మాట్లాడుతూ, "సముద్రంలో అలల తీవ్రత ఎక్కువగా ఉందని, ఒక్కో స్పీడ్‌బోటులో 10 మంది ప్రయాణికులు ఉండాలన్నారు . కానీ డబ్బులకు కక్కుర్తి పడి తక్కువ మందితొ బోట్ ను తీయడం వల్ల.. తెలికైన బోట్ అలల తాకిడికి తిరగబడిందని చెప్పుకొచ్చింది.

## కులగణన ముమ్మాటికీ రాహుల్ విజయం



**న్యూఢిల్లీ, మే 26 :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఒత్తిడి వల్లే కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాడానికి కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. సోమవారం ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లో ఓబీసీ ప్రతినిధులతో కీలక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ వల్లనే కులగణన సాకారం కాబోతుంది.. రాహుల్ గాంధీకి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపడం, తదుపరి కార్యాచరణ ఖరారు చేసుకోవాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ ఓబీసీ నేతలు, ప్రజా ప్రతినిధులు సమావేశమయ్యాం అని ఆయన పేర్కొన్నారు. రాహల్ గాంధీ డిమాండ్, ఒత్తిడి వల్లనే కేంద్ర ప్రభుత్వం కూడా దేశ వ్యాప్తంగా కుల గణనకు నిర్ణయం తీసుకుంది.. అయితే, దేశ వ్యాప్తంగా కుల గణన చేసేందుకు కేంద్ర బడ్జెట్ లో రూ. 500 కోట్లు మోడీ ప్రభుత్వం కేటాయుంపులు చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కానీ, దేశంలో కుల గణన చేసేందుకు సుమారు 8 వేల కోట్ల రూపాయలు అవసరమని అంచనా ఉందని మంత్రి పొన్నం తెలిపారు. పైగా, కుల గణన పూర్తికి నిర్దిష్ట కాలపరిమితి కూడా కేంద్ర ప్రభుత్వం నిర్ధారించలేదు.. అందుకనే, కేంద్ర ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తేవాలన్నదే కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓబీసీ నేతల అభిప్రాయం తీసుకున్నామని చెప్పుకొచ్చారు. అన్ని అంశాలపై చర్చించి, తదుపరి కార్యాచరణపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకుంటాం అన్నారు. లక్షల సంఖ్యలో పెద్ద ఓబీసీ ర్యాలీని కూడా నిర్వహించాలని నిర్ణయం తీసుకుంటామని పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

## ముంబైలో జడివానతో అతలాకుతలం

(మొదటిపేజీ తరువాయి)

వచ్చినట్లుగా పేర్కొంది.రుతుపవనాల ఆగమనంతో ఉదయం 8.30 నుంచి 11.30 గంటల మధ్య కొలాబాలో 105.2 మి.మీ వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత శాంటాక్రూజ్ (55 మిల్లీమీటర్లు), బాంద్రా 68.5, జుహు విమానాశ్రయం 63.5, చెంబూర్ 38.5, విక్రోలి 37.5 , మహాలక్ష్మి 33.5, సియోన్ 53.5లో మిల్లీమీటర్ల వర్షాపాతం రికార్డయినట్లు- వాతావరణశాఖ తెలిపింది. జడివాన కారణంగా ముంబయిలోని అనేక లోతట్టు ప్రాంతాలతో పాటు రైల్వే ట్రాక్‌లు నీటితో నిండిపోయాయి. దాంతో ఉదయం రోడ్లు, స్థానిక రైలు సర్వీసులకు అంతరాయం కలిగింది. బలమైన ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో ముంబయిలో కొన్ని గంటల పాటు వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. సెంట్రల్ రైల్వే నెట్‌వర్క్‌లోని మసీదు, బైకుల్లా, దాదర్, మాటుంగా, బద్లాపూర్ రైల్వే స్టేషన్లలో భారీ వర్షాల కారణంగా ట్రాక్‌లు నీట మునిగాయి.

# భారత్‌ను ద్వేషించడమే పాక్ పని...

**గాంధీనగర్, మే 26 :** భారత్‌ను ద్వేషించడం, మనకు హానికలిగించే మార్గాల గురించి ఆలోచించడ మే పాకిస్తాన్ ముందున్న లక్ష్యమని ప్రధాని మోడీ మండిపడ్డారు. గుజరాత్ పర్యటనలో పాకిస్థాన్‌పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ దేశం ఏకైక లక్ష్యం అదేనని అన్నారు. భారత్ మాత్రం దేశంలోని పేదరికాన్ని నిర్మూలించి ఆర్థికాభివృద్ధి సాధించే లక్ష్యంతో ముందుకెళ్తోందన్నారు. సోమవారం గుజరాత్‌లోని దాహోద్‌లో రూ.24వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఇటీవల భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించిన ప్రధాని.. మన సోదరీమణుల సిందూరాన్ని తుడిచిపెట్టే దుస్సాహసానికి ఒడిగట్టిన వారి ముగింపు దగ్గరపడినట్లేనని తెలిసేలా చేశామన్నారు. దేశ విభజన తర్వాత ఏర్పాటైన పాకిస్థాన్ భారత్ పట్ల ద్వేషంతో బతుకుతోందని.. మనకు హాని చేయాలనుకుంటోందని మండిపడ్డారు. కానీ, భారత్ మాత్రం పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధి సాధించడం, అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడమే లక్ష్యంగా నిర్దేశిరచుకొని ముందుకెళ్తోందని చెప్పారు. 2014లో ఇదేరోజు తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టానని నరేంద్రమోదీ గుర్తుచేసుకున్నారు. తొలుత గుజరాత్ ప్రజలు తనను ఆశీర్వదించారని, తర్వాత కోట్లాది మంది భారతీయులు ఆశీస్సులు అందించారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో భాజపా నేతలు ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ పర్యటనలో దాహోద్‌లో వేల కోట్లు- రూపాయల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు.



వెరావల్-అహ్మదాబాద్ మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్, వల్సాద్-దాహోద్‌ల మధ్య ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా ఊపారు. ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. 'దేశాన్ని వికసిత్ భారత్ దిశగా మార్చేందుకు 140 కోట్ల మంది ప్రజలు ఐక్యంగా పనిచేస్తున్నారు. ఈ 11 ఏళ్లలో ఎన్నో నిర్ణయాలు తీసుకున్నాం. దశాబ్దాల నాటి సంకెళ్లను బద్దలు కొట్టి, దేశాన్ని తయారీ కేంద్రంగా మార్చుతున్నాం. కార్లు, ఫోన్లు, బొమ్మలు, ఆయుధాలు ఎగుమతి చేస్తున్నాం. మూడు సంవత్సరాల క్రితం ఈ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశాను. దీనిపై ఎన్నో విమర్శలు వినిపించాయి. ఎన్నికల సమయం కాబట్టి ప్లాంట్‌కు పునాది వేశారు కానీ ఏ నిర్మాణాలు చేపట్టరని విమర్శించారు. కానీ ఈ రోజు ఇక్కడ ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారైంది. అది మనకు కనిపిస్తోందని మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన తర్వాత, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేడు తన సొంత రాష్ట్రం గుజరాత్ లో పర్యటిస్తున్నారు. ఆయన రూ.77 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఐదు నగరాల్లో నాలుగు రోడ్ షోలు, మూడు బహిరంగ సభల్లో ప్రధాని ప్రసంగించ నున్నారు. దీనితో పాటు-, 'మేక్ ఇన్ ఇండియా' కింద, దాహోద్‌లో రూ. 21 వేల కోట్లకు పైగా వ్యయంతో ఏర్పాటు- చేసిన రైల్వే ఉత్పత్తి యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. తన రెండు రోజుల పర్యటనలో మొదటి రోజున, ప్రధాని వడోదర, భుజ్, అహ్మదాబాద్‌లలో రోడ్ షోలు నిర్వహించనున్నారు. సోమనాథ్-అహ్మదాబాద్ వందే భారత్ రైలును ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్ సైనిక చర్య కాదని అన్నారు. ఇది మన భారతీయుల సంస్కృతి, భావాల వ్యక్తీకరణ. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేసే వారు మోడీతో పోటీ-పడటం ఎంత కష్టమో కలలో కూడా ఊహించి ఉండరు. పిల్లల ముందే తండ్రిని కాల్చి చంపారు. ఈరోజు కూడా ఆ ఫోటోలు చూసినప్పుడు నా రక్తం మరిగిపోతుంది. ఇది 140 కోట్ల మంది భారతీయులకు సవాలు విసిరింది. కాబట్టి మోడీ దేశస్థులు అతనికి ఇచ్చిన పనిని చేశాడు. మోడీ తన త్రివిధ సైన్యాలకు స్వేచ్ఛా హస్తం ఇచ్చారు. మన సైన్యం గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచం చూడనిది చేసింది. సరిహద్దు వెంబడి పనిచేస్తున్న తొమ్మిది అతిపెద్ద ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఏప్రిల్ 22వ తేదీన పాక్ ఆడిన ఆటను మే 6వ తేదీ రాత్రి 22 నిమిషాల్లోనే మేము నాశనం చేసాము. కానీ పాకిస్తాన్ సైన్యం సాహసోపేతంగా వ్యవహరించినప్పుడు, మన సైన్యం పాకిస్తాన్ సైన్యాన్ని ఓడించింది అని మోడీ అన్నారు. అనంత రం రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. 2022లో ఆధునిక ఎలక్ట్రిక్ ఇంజిన్లను తయారు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. 2023లో ఆ దిశగా పని మొదలైంది. ఇప్పుడు ఆ ఫ్యాక్టరీ సిద్ధమైందని వెల్లడించారు. వేదికవద్దకు చేరుకోవ డానికి ముందు మోదీ ర్యాలీలో పాల్గొన్నారు. ప్రజలకు అభివాదం చేశారు. ఆ ర్యాలీలో కర్నల్ సోఫియా ఖరేషీ కుటుంబం పాల్గొంది. వారు మోదీ పై పూలు చల్లి ఘనస్వాగతం పలికారు. ఆపరేషన్ సిందూర్ వివరాలను మీడియాకు వివరించడంతో సోఫియా పేరు వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే.

## కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదన్నారు

(మొదటిపేజీ తరువాయి)

కాలేదని చెప్తే కేసీఆర్ నుంచి సమాధానం లేదు.. మిగులు విద్యుత్ ఉత్పత్తి ఉండేలా ప్రణాళికలు తయారు చేసుకొని ముందుకు సాగుతున్నాం.. 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చినా కోతలు లేకుండా ఇస్తున్నామంటే అది కాంగ్రెస్ పాలన.. 2050 నాటికి గాలి, సోలార్, నీటి ద్వారా విద్యుత్ ఉత్పత్తిని 20 వేల మెగావాట్ల లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం అని భట్టి అన్నారు. 29 లక్షల పంపు సెట్లకు ఇచ్చే కరెంట్ కు రూ.12,500 కోట్లు రైతుల పక్షాన కడుతున్నాం.. మహిళల అభివృద్దే, రాష్ట్ర అభివృద్ధి అని ముందుకు సాగుతున్నాం.. మహిళలకు లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి అన్నారు. ఇక, 22 వేల కోట్ల రూపాయలతో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పదేళ్లలో గిరిజనుల గురించి ఏనాడైనా ఆలోచించారా? అని ప్రశ్నించారు. సాగు చేసుకుంటుంటే ఆడవాళ్ళు అని చూడకుండా



చెట్టుకు కట్టేసి కొట్టారు.. మా ప్రభుత్వంలో ఇందిరా సౌరగిరి జలవికాస పథకం అమలు చేస్తున్నాం.. అడవీని రక్షిస్తూనే.. అడవి బిడ్డల ఆత్మగౌరంగా బతికేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం.. గత ప్రభుత్వ హయంలో పెండింగ్ లో ఉంచిన రూ. 8వేల కోట్ల బకాయిలు తీర్చాం.. దెయ్యాలకు నాయకత్వం వహించిన వాళ్ళు దేవుడెలా అవుతారని అడిగారు. ప్రజలను వేధించే దెయ్యాలను తరిమికొట్టే సమయం ఆసన్నమైంది.. ఈ రాష్ట్రంలో సంపద సృష్టిస్తాం, ప్రజలకు పంచేస్తామన్నారు. ప్రజల పక్షమే, మా పాలన లక్ష్యం.. పాలమూరు జిల్లాలో కట్టిన ప్రతి ప్రాజెక్ట్ కాంగ్రెస్ కట్టిందే.. పాలమూరుపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం.. ప్రాధాన్యతగా ప్రాజెక్ట్ లు పూర్తి చేస్తాం.. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టును నిత్యం పర్యవేక్షిస్తూ.. అవసరమైన చోట భూసేకరణకు నిధులు విడుదల చేస్తున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు. భూమి లేని నిరుపేదలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తున్నామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రూ.12 వేల కోట్లతో ఇటీవల నల్లమల డిక్లరేషన్ ప్రకటించామన్నారు. ఉద్యోగులకు గత భారాస ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బకాయిలను క్రమంగా చెల్లిస్తున్నామన్నారు. ఉద్యోగులకు రూ.10 వేల కోట్ల బకాయిలు ఉంటే రూ.8వేల కోట్లు చెల్లించాం. రాష్ట్రంలో ఇళ్లులేని కుటు-ంబం ఉండకూడదని ప్రభుత్వం ఆలోచిస్తోంది. రూ.5 లక్షలకు తగ్గకుండా ఇందిరమ్మ ఇళ్లకు డబ్బులు ఇవ్వాలని ఆలోచిస్తున్నాం. విద్యావ్యవస్థను గాడిలో పెడుతున్నామని భట్టి విక్రమార్క అన్నారు.

## అందాల పోటీలకు 200 కోట్లు.. రైతన్నలకు మాత్రం మొండిచేయి

**సిద్దిపేట, (నినాదం) మే 26 :** అందాల పోటీలకు రూ.200 కోట్లను ఖర్చు చేసిన ప్రభుత్వం.. రైతుల సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే



హరీష్ రావు మండిపడ్డారు. లక్ష కోట్లకు టెండర్లు పిలిచి పనులు చేస్తున్నారు కానీ.. పేదలు, రైతులు అడిగితే రూపాయి లేదంటున్నారని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి ఎవరి కడుపు నింపేందుకు అందాల పోటీలు పెడుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతీ గ్రామంలో చెరువులకు నీళ్ళు ఇచ్చి ముదిరాజ్‌లకు ఉపాధి కల్పించామని గుర్తుచేశారు. చేపల పెంపకాన్ని భారీగా పెంచామన్నారు. సమైక్య రాష్ట్రంలో ఇక్కడి ప్రాజెక్‌లను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సగం జిల్లాలో చెరువుల్లో, కుంటల్లో చేపలు పోయలేదన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపల పెంపకం కోసం టెండర్లు పిలవడం లేదని మండిపడ్డారు. ఈ ఏడాది అన్ని చెరువుల్లో చేపలు వదలాలని.. లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలేది లేదని హెచ్చరించారు. కాగా.. సోమవారం నాడు జిల్లాలోని నంగునూరు మండలం పాలమాకులలో కొరివి కృష్ణస్వామి, పండగ సాయన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు, శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండ ప్రకాష్ మాట్లాడు తూ.. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రముఖుల విగ్రహాలను పెట్టుకుని గుర్తించుకుంటు న్నామని.. ప్రముఖుల చరిత్రలు బయటకు వస్తున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఏర్పడ్డ 1956 తరవాత మొదటి మేయర్ కృష్ణ స్వామి అని అన్నారు. పండగ సాయన్న భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తుచేశారు. పెద్దోన్ని కొట్టు పేదలకు పెట్టాలనే నినాదంతో ఆయన పని చేశారన్నారు. స్వాతంత్రం వచ్చి 70 ఏండ్లు అయినా పేద ముదిరాజ్‌లకు సంక్షేమ పథకాలు అందడం లేదని వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకుంటే యుద్ధానికి కూడా సిద్ధమని బండ ప్రకాష్ హెచ్చరించారు.

## కవిత లేఖ ఎఫెక్ట్

**హైదరాబాద్ (నినాదం), మే 26 :** బీజేపీని ఎందుకు విమర్శించటం లేదని పార్టీ మహిళా నేత.. మరో పక్క సొంత చెల్లెలైన కల్వకుంట్ల కవిత లేఖాస్త్రం సంధించడంతో ..దాని ప్రభావమో ఏమో కానీ... బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం బీజేపీని టార్గెట్ చేశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్, ఢిల్లీ విమానాశ్రయం వీడియోలు పెట్టి సోషల్ మీడియాలో సెటైర్లు వేశారు. హైదరాబాద్‌లో రూ.430 కోట్లు ఖర్చు పెట్టి కట్టిన చర్లపల్లి రైల్వే స్టేషన్ అయినా, లేదా ఢిల్లీ విమానాశ్ర యం పైకప్పులైనా, బిజెపి మార్క్ చాటిచెప్పటానికి ఒక సాధారణ వర్షం సరిపోతుంది. అంటూ ఎద్దేవా చేశారు. బిజెపి ప్రవేశపెట్టిన షేప్‌షిఫ్టర్ పైకప్పుల అద్భుతమైన కొత్త మోడల్‌ను ఏ ఏజెన్సీ నిర్వహిస్తోందనని నేను ఆశ్చర్యపోతు న్నాను?! అంటూ కామెంట్ చేశారు కేటీఆర్. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## చార్మినార్ అందాలకు ఆఫ్రికన్ డెలిగేట్స్ ఫిదా..

**హైదరాబాద్ (నినాదం), మే 26 :** హైదరాబాద్‌కు చిహ్నంగా నిలిచే చార్మినార్ అందాలకు ఆఫ్రికన్ డెలిగేట్‌లు ముగ్ధులయ్యారు. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 5 రోజుల పర్యటన లో భాగంగా ఆఫ్రికా ఖండంలో మధ్య, పచ్చిమ ఆఫ్రికన్ దేశాల కంటెంట్ క్రియేటర్లు ఆదివారం హైదరాబాద్‌కు వచ్చారు. పర్యటనలో భాగంగా సోమవారం హైదరాబాద్‌లోని చార్మినార్, సాలార్ జంగ్ మ్యూజియం, గోల్కొండ కోటలను సందర్శించారు. ప్రొఫెసర్ సాయి గైడ్‌గా వ్యవహరించారు. చార్మినార్‌లోకి వెళ్లి గంటకు పైగా ఉన్నారు. మొదటి అంతస్తు నుండి చార్మినార్, నగర అందాలను వీక్షించడంతోపాటు నిర్మాణ నేపథ్యం తదితర అంశాలను తెలుసుకొని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తమ కెమెరాల్లో చార్మినార్ అందాలను నిక్షిప్తం చేశారు. అనంతరం సాలార్ జంగ్ మ్యూజియం ను సందర్శించారు. సాలార్జంగ్ తరాలకు చెందిన వస్తువులు, సేకరణలైన ఫర్నిచర్, శిల్పాలు, చిత్రలేఖనాలు, లిఖిత ప్రతులు, పింగాణి వస్తువులు, వస్త్రాలు, గడియారాలు, ఏనుగు దంతాల కళాకృతులు లోహపు వస్తువులతోపాటు మ్యూజియంలో భారతీయ కళలు, యూరోపియన్ పెయింటింగ్స్, మిడిల్ ఈస్టర్న్ పురాతన వస్తువులు, ఓరియంటల్ కళాఖండాలు వంటి వస్తువులను ఆసక్తిగా తిలకించారు. మనిషి బొమ్మ వచ్చి గంటలు మోగించే మ్యూజికల్ క్లాక్ ను స్వయంగా వీక్షించి అబ్బురపడ్డారు.



చివరగా చారిత్రాత్మక గోల్కొండ కోటను సం దర్శించారు. చిరుజల్లులు కురుస్తున్న గంటన్న రకు పైగా గోల్కొండ కోట అందాలను వీక్షిం చారు. ఆఫ్రికన్ కంటెంట్ క్రియేటర్‌ల హైదరా బాద్ పర్యటన కార్యక్రమాలను రాష్ట్ర సమాచా ర, పౌర సంబంధాల శాఖ సమన్వయం చేస్తుంది. యోవానీ నాయుడు అనే యువతి కంటెంట్ క్రియేటర్ గా దక్షిణాఫ్రికా దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. భారతదేశ పర్యటన లో భాగంగా హైదరాబాద్ వచ్చారు. పేరులోనే కాదు... ముఖ కవళికల్లో అచ్చు తెలుగుదనం, భారతీయత ఉట్టిపడుతుంది. యువతి తండ్రి తెలుగు వ్యక్తి కాగా తల్లి తమిళనాడు. వారి పూర్వీకులు శతాబ్దాల క్రితం దక్షిణాఫ్రికా వలస వెళ్ళారు. తాను ఆరో తరానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. తెలుగు, తమిళనాడు భాషలు రాకున్నా సంస్కృతి , సంప్రదాలయకు దూరం కాలేదు. కట్టు బొట్టు, సంప్రదాయ దుస్తుల్లో ఉంటూ .... స్థానిక భారతీయ రాలు లాగే కనిపిస్తుంది. వెస్ట్రన్ ట్రెడిషన్ సంగీతాన్ని మేళవిస్తూ మ్యూజిక్, కల్చర్, లాంగ్వేజ్ ను ప్రమోటింగ్ చేస్తుంది. భౌతికంగా భారత్‌కు దూరమైన మానసికంగా ఎప్పటికీ దగ్గరగానే ఉన్నామని చెబుతుంది. తల్లిదండ్రుల ప్రోత్సహం తో 5 సంవత్సరాల నుంచే తనకు సంగీతంపై మక్కువ కలిగిందన్నారు. శ్రేయా ఘోషల్, చిత్ర, అనిరుధ్, రహమాన్ లు తనకు ఇష్టమన్నారు. తెలుగు పాటలు చక్కగా పాడే యోవానీ నాయుడు.. టాలీవుడ్, కోలివుడ్‌లకు గ్రేట్ ఫ్యాన్ అంటూ దక్షిణాఫ్రికా కు ప్రాతినిధ్యం వహించడం గర్వంగా ఉందన్నారు.

## ఒకే ఎన్నికతో దేశానికి ఎంతో మేలు

### ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్న పదేపదే ఎన్నికలు

### వన్ నేషన్-వన్ ఎలక్షన్ సెమినార్‌లో పవన్ కళ్యాణ్

**చెన్నై, మే 26 :** ఒకేదేశం ఒకే ఎన్నిక అవసరమని, దేశ ప్రగతికి అది ఎంతగానో దోహద పడుతుందని జనసేనాని, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. తరచూ ఎన్నికల వల్ల అభివృద్ధి కుంటుపడడమే గాకుండా, భారీగా ప్రజాధనం వృధా అవుతోందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెన్నైలోని తిరువాన్మియూర్‌లో జరిగిన 'వన్ నేషన్-వన్ ఎలక్షన్' అనే సెమినార్‌కు ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సెమినార్‌లో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. తిరువల్లువర్, భారతియార్, ఎంజీఆర్ జీవించిన నేల తమిళనాడు.. తమిళనాడు సిద్ధుల భూమి. తమిళ దేవుడు మురుగన్ భూమి.. నేను తమిళనాడులో నివసించాను.. నేను చెన్నైలో పెరిగాను.. నేను తమిళనాడు వదిలి వెళ్ళిపోయినా, తమిళనాడు నన్ను వదిలి వెళ్ళలేదు అని అన్నారు. వేర్వేరు ఎన్నికలు నిర్వహించడం వల్ల భారత్ భారీ వ్యయాలను ఎదుర్కొంటోంది. ఎన్నికల కారణంగా, అధికారులు, పోలీసు అధికారులు, ఉపాధ్యాయులు ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నం కావాల్సి వస్తుంది. ఒకే దేశం, ఒకే ఎన్నికతో దేశం ప్రగతి పథంలో ప్రయాణిస్తుంది. ఒక దేశం, ఒక ఎన్నిక ఎన్నికల ఖర్చులను గణనీయంగా తగ్గించగలదని అన్నారు. ఒక దేశం, ఒక ఎన్నిక గురించి చాలా తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక అనే అంశంపై ప్రతిపక్ష పార్టీలు డబుల్ గేమ్ ఆడుతున్నాయి. కరుణానిధి ఒకే దేశం, ఒకే ఎన్నికల వ్యవస్థను సమర్థించారు. కరుణానిధి జస్టిస్ ఫర్ ది హార్ట్‌లో ఒక దేశం, ఒక ఎన్నికల వ్యవస్థను సమర్థిస్తున్నట్లు పేర్కొన్నారు. కరుణానిధి మద్దతు ఇచ్చిన ఒకే దేశం, ఒకే ఎన్నికల వ్యవస్థను స్టాలిన్ వ్యతిరేకించడం వింతగా ఉందన్నారు. అత్తగారు పగలగొడితే, అది మట్టి కుండ.. 'కోడలు పగలగొడితే బంగారు కుండ' అన్నట్లుగా ప్రతిపక్ష పార్టీలు వ్యవహరిస్తున్నాయి. ప్రతిపక్ష పార్టీలు గెలిస్తే, వారు ఈవీఎంలకు మద్దతుగా మాట్లాడతారు. ప్రతిపక్ష పార్టీలు ఓడిపోతే, ఈవీఎం ట్యాంపరింగ్ జరిగిందని గగ్గోలు పెడుతుంటారని పవన్ కళ్యాణ్ మండిపడ్డారు. తెలంగాణ మాజీ గవర్నర్, 'వన్ నేషన్-వన్ ఎలక్షన్ తమిళనాడు రాష్ట్ర కన్వీనర్ తమిళిసై సౌందర రాజన్ నేతృత్వంలో ఈ సెమినార్ ఏర్పాటైంది.

## సరస్వతీ పుష్కరాలను ఛాలెంజ్‌గా తీసుకున్నం...

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలు ఆశీస్సులు అందించారని అభినందించారు. ఎన్నికల నిబంధనలు వల్ల పనులు చేపట్టేందుకు కొద్దిగా ఇబ్బంది కలిగినా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యవేక్షణలో జిల్లా యంత్రాంగం తక్కువ సమయంలో ముఖ్యమంత్రి ఆలోచన మేరకు చేసిన పుష్కరాలు దిగ్విజయం చేశారని తెలిపారు. వర్షం వల్ల అంతరాయం ఏర్పడినా భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేశారని అన్నారు. గోదావరి, ప్రాణహిత, అంతరవాహిని సరస్వతి సంగమంలో మొట్ట మొదటిసారిగా పుష్కరాలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. సరస్వతి మాతా 17 అడుగులు విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. దాదాపు 30 లక్షల మంది భక్తులు పుణ్య స్నానాలు చేశారని, ఈ ప్రాంతానికి అన్ని లక్షల మంది ఎన్నడూ రాలేదని తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు భక్తులకు మంచినీరు, అన్నదానం చేసారని అభినందించారు. రాబోవు గోదావరి పుష్కరాలను మరింత వైభవంగా జరుపుతామని అన్నారు. తెలంగాణ లో ఎపుడు ఇలాంటి కార్యక్రమాలు జరగలేదని తెలిపారు. కాశీ పండితులు. ప్రతి రోజు సరస్వతి నవరత్న మాలా కార్యక్రమం నిర్వహించారని తెలిపారు. మీడియా ద్వారా లక్షలాది. మంది భక్తులు వచ్చేలా ప్రచారం చేశారని, టివి ఛానళ్లు ద్వారా వీక్షించే అవకాశం కల్పించారని అభినందించారు. శాఖల సమన్వయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బ్రహ్మణోత్తములు ప్రతి రోజు వేద మంత్రాలు వల్లించారని అభినందించారు. పుణ్య స్నానాలు సంవత్సరం



పాటు చేసేందుకు అవకాశం ఉందని, రాలేని భక్తులు సంవత్సర కాలంలో ఎపుడైనా పుష్కర స్నానాలు చేయొచ్చని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ సరస్వతి పుష్కరాల నిర్వహణ కోసం అహర్నిశలు కృషి చేసిన అధికారులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చాలా తక్కువ సమయంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ప్రత్యేక చొరవతో ముందస్తు ప్రణాళికల ద్వారా అధికారులకు సూచనలు జారీ చేస్తూ సలహాలు తీసుకుంటూ అందుకు అనుగుణంగా సరస్వతి పుష్కరాలు విజయవంతానికి కృషి చేశారని అభినందించారు. రానున్న గోదావరి పుష్కరాలకు శాశ్వత సదుపాయాలు కల్పిస్తామని, పుష్కరాల ముగింపు సందర్భంగా చిరుజల్లులు కురవడంతో ఆ దేవతల అనుగ్రహం అందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణం చిన్న గ్రామం అని ఈ గ్రామంలో ఇంత గొప్ప మహా సరస్వతీ పుష్కరాలు నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. 5 నెలల ముందు నుండి ప్రణాళికలు సిద్ధం చేశామని అందుకు అనుగుణంగా ప్రభుత్వం 40 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందని, వాటి ద్వారా భక్తులకు సౌకర్యాలు కల్పన చేశామని అన్నారు. పుష్కరాల నిర్వహణకు సహకరించిన స్థానిక ప్రజలకు, అధికారులకు క్షేత్రస్థాయిలో పనిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సరస్వతి పుష్కరాలు మొదటి 12రోజులు ఆది ఆరంభమ ని, సంవత్సర కాలం పొడవున ఈ సరస్వతీ పుష్కరాలు కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ నాగఫణి శర్మ, ఆర్ అండ్ బి ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, మదన్ మోహన్, మక్కన్‌సింగ్, ట్రేడ్ ప్రమోషన్ ఛైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే తదితరులు పాల్గొన్నారు.



# సరస్వతీ పుష్కరాలను ఛాలెంజ్‌గా తీసుకున్నం

- సీఎం ఆలోచన మేరకు పుష్కరాలు దిగ్విజయం
- అధికార యంత్రాంగం సేవలు అభినందనీయం
- రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/మహదేవపూర్ (నినాదం):** ప్రసిద్ధి గాంచిన కాళేశ్వరం క్షేత్రంలో అంతర్వాహిని సరస్వతి పుష్కరాలను ఛాలెంజ్ గా తీసుకుని నిర్వహించామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. సోమవారం సాయంత్రం సరస్వతి ఘాట్ వద్ద రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడుతూ 12 రోజుల నుండి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాత్రదారులయ్యారని జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. భగవంతుడు పుష్కరాలు నిర్వహించే అవకాశం కల్పించాడని 40 కోట్ల రూపాయలతో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పుష్కరాలకు ప్రాతినిధ్యం వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. 15 నుండి 26 వరకు జరిగిన పుష్కరాలకు ఈ ప్రాంత ప్రజలు ఆశీస్సులు అందించారని అభినందించారు. ఎన్నికల నిబంధనలు వల్ల పనులు చేపట్టేందుకు కొద్దిగా ఇబ్బంది కలిగినా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యవేక్షణలో జిల్లా యంత్రాంగం తక్కువ సమయంలో ముఖ్యమంత్రి ఆలోచన మేరకు చేసిన పుష్కరాలు దిగ్విజయం చేశారని తెలిపారు. వర్షం వల్ల అంతరాయం ఏర్పడినా భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేశారని అన్నారు. గోదావరి, ప్రాణహిత, అంతర్వాహిని సరస్వతి సంగమంలో మొట్ట మొదటిసారిగా పుష్కరాలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. సరస్వతి మాతా 17 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. దాదాపు 30 లక్షల మంది భక్తులు పుణ్య స్నానాలు చేశారని, ఈ ప్రాంతానికి అన్ని లక్షల మంది ఎన్నడూ రాలేదని తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు భక్తులకు మంచినీరు, అన్నదానం చేశారని అభినందించారు. రాబోవు గోదావరి పుష్కరాలను మరింత వైభవంగా జరుపుతామని అన్నారు. తెలంగాణ లో ఎప్పుడు ఇలాంటి కార్యక్రమాలు జరగలేదని తెలిపారు. కాశీ పండితులు ప్రతి రోజు సరస్వతి నవరత్న మాలా కార్యక్రమం నిర్వహించారని తెలిపారు. మీడియా ద్వారా లక్షలాది మంది భక్తులు వచ్చేలా ప్రచారం చేశారని, టీవీ ఛానెల్స్ ద్వారా వీక్షించే అవకాశం కల్పించారని అభినందించారు. శాఖల సమన్వయం వల్ల పూర్తి విజయం చేశారు. బ్రహ్మోత్సవాలు ప్రతి రోజు వేద మంత్రాలు వల్లించారని అభినందించారు. పుణ్య స్నానాలు సంవత్సరం పాటు చేసేందుకు అవకాశం ఉందని, రాలేని భక్తులు సంవత్సర కాలంలో ఎప్పుడైనా పుష్కర స్నానాలు చేయొచ్చని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ సరస్వతి పుష్కరాల నిర్వహణ కోసం అహర్నిశలు కృషి చేసిన అధికారులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చాలా తక్కువ సమయంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్ ప్రత్యేక చొరవతో ముందస్తు ప్రణాళికల ద్వారా అధికారులకు సూచనలు జారీ చేస్తూ సలహాలు తీసుకుంటూ అందుకు అనుగుణంగా సరస్వతి పుష్కరాలు విజయవంతానికి కృషి చేశారని అభినందించారు. రాష్ట్ర గోదావరి పుష్కరాలకు శాశ్వత సదుపాయాలు కల్పిస్తామని, పుష్కరాల ముగింపు సందర్భంగా చిరుజల్లులు కురవడంతో ఆ దేవతల అనుగ్రహం అందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణం చిన్న గ్రామం అని ఈ గ్రామంలో ఇంత గొప్ప మహా సరస్వతి పుష్కరాలు నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. 5 నెలల ముందు నుండి ప్రణాళికలు సిద్ధం చేశామని అందుకు అనుగుణంగా ప్రభుత్వం 40 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని, వాటి ద్వారా భక్తులకు సౌకర్యాలు కల్పన చేశామని అన్నారు. పుష్కరాల నిర్వాహణకు సహకరించిన స్థానిక ప్రజలకు, అధికారులకు క్షేత్రస్థాయిలో పనిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సరస్వతి పుష్కరాలు మొదటి 12 రోజులు ఆది ఆరంభమని, సంవత్సర కాలం పొడవున ఈ సరస్వతి పుష్కరాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ నాగఫణి శర్మ, ఆర్ అండ్ బి ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, మదన్ మోహన్, మక్కన్ సింగ్, ట్రేడ్ ప్రమోషన్ ఛైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే తదితరులు పాల్గొన్నారు.


## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

### లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, అరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారు దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని **24.05.2025న లాంఛనముగా స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| **1) మోహన్ రావు కుందనం, తండ్రి: మాదన్న కుందనం,** వయస్సు: 52 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇం.నెం: 7-2-296, ఎస్ఆర్‌టి-75, సనత్ నగర్, సనత్ నగర్ బస్ స్టాప్ దగ్గర, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా-500018, బి/ఓ: "కుందనం ట్రేడర్స్" యొక్క యజమాని- నెం. 2-104, కుందనం టవర్స్, సూరారం ఎక్స్ రోడ్స్, సాయిబాబా ఆలయం దగ్గర, కుత్బుల్లాపూర్, హైదరాబాద్-500055, సెల్: 9951124577. **2) కుందనం లత, భర్త: కె మోహన్ రావు,** వయస్సు: 44 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇం.నెం: 7-2-296, ఎస్ఆర్‌టి-75, సనత్ నగర్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా-500018, సెల్: 9502486383. **3) కళ్యాణి కృష్ణ, తండ్రి: రామి రెడ్డి,** వయస్సు: 55 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇం.నెం. 7-2-295, ఎస్ఆర్‌టి-74, ఎస్ఆర్‌టి కాలనీ, సనత్ నగర్, హైదరాబాద్-500018, బి/ఓ: "కృష్ణా శానిటరీ వర్క్స్" యొక్క యజమాని, సనత్ నగర్, హైదరాబాద్-500018, 9948325510. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారు/చట్టబద్దవారసులు | రూ. 32,32,796/- (రూపాయలు ముప్పై రెండు లక్షల ముప్పై రెండు వేల ఏడు వందల తొంభై ఆరు మాత్రమే) |

**BSRBGTF1906150005 - స్థిరాస్తి యొక్క వివరణ:** ఆస్తి యజమాని పేరు కుందనం మోహన్ రావ్, తనఖాపెట్టబడిన దస్తావేజు **తేదీ: 15.06.2019,** తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. **13656/2019, కుత్బుల్లాపూర్** సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కుత్బుల్లాపూర్ సర్కిల్, జిహెచ్ఎంసి క్రింద, కుత్బుల్లాపూర్ మం॥, గాజులరామారం గ్రా॥ వద్ద సర్వే నెంలు. 44, 45, 46, 57 & 58 లలో మొత్తం విస్తీర్ణము 164.4 చ॥గ॥లు లేదా 137.50 చ॥మీ॥లు కలిగిన ప్లాట్ నెం. 18/భాగము (ఉత్తరం వైపు పోర్షన్), ఇం.నెం. 2-104, పిటిఐఎన్: 1150203617 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** 100'-0" ఎస్.హెచ్ రోడ్డు, ప్రస్తుతం: 100 అడుగుల రోడ్డు, **పడమర వైపు:** ప్లాట్ నెం. 29, **ఉత్తరం వైపు:** ప్లాట్ నెం. 19, ప్రస్తుతం: పొరుగువారి ఇల్లు, **దక్షిణం వైపు:** ప్లాట్ నెం. 18/భాగము (దక్షిణం వైపు పోర్షన్), ప్రస్తుతం: భవనం ఇం.నెం. 2-104/1.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: కుత్బుల్లాపూర్ — సం/- అధీకృత అధికారి
తేది: 24.05.2025 — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक Union Bank of India

మహబూబ్‌నగర్-1 బ్రాంచ్ (SOL ID: 33100) - మహబూబ్‌నగర్ రీజియన్, మొబైల్ నెం. 9100660222, ఇ-మెయిల్ ఐడి: ubin0533106@unionbankofindia.Bank.

Ref: 33100/SARFAESIA/Possession Notice/610369740/2025-26 Date: 21.05.2025

### స్వాధీనతా ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1))
(స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (చట్టం నెం. 2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మహబూబ్‌నగర్-1 బ్రాంచ్ (SOL ID: 33100)** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన **డిమాండ్ నోటీసు తేది: 28.02.2025** ప్రకారము రుణగ్రహీత/లు, **రుణగ్రహీత/దరఖాస్తుదారు: శ్రీమతి కె రాజేశ్వరి భర్త కె క్రాంతి కుమార్, చిరునామా:** ఇం.నెం. 8-6-21/బి, పద్మావతి కాలనీ, మహబూబ్‌నగర్ పోస్ట్ & జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509001, మొబైల్: 9440663906. **సహ-దరఖాస్తుదారు: శ్రీ కె క్రాంతి కుమార్ తండ్రి కె మృత్యుంజయ, చిరునామా:** ఇం.నెం. 8-6-21/బి, పద్మావతి కాలనీ, మహబూబ్‌నగర్ పోస్ట్ & జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509001, మొబైల్: 9440663906 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 12,58,673/- (రూపాయలు పన్నెండు లక్షల యాభై ఎనిమిది వేల ఆరు వందల డెబ్బై మూడు మాత్రమే) + వడ్డీ + ఈ తేదీ వరకు ఇతర ఛార్జీలు** సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **21 మే, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మహబూబ్‌నగర్-1 బ్రాంచ్ (SOL ID-33100)** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 12,58,673/- (రూపాయలు పన్నెండు లక్షల యాభై ఎనిమిది వేల ఆరు వందల డెబ్బై మూడు మాత్రమే)** + వడ్డీ + ఈ తేదీ వరకు ఇతర ఛార్జీల క్రింద వర్తించును. రుణగ్రహీత సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

### ఆస్తి యొక్క షెడ్యూల్

**శ్రీమతి కె రాజేశ్వరి (రుణగ్రహీత) భర్త కె క్రాంతి కుమార్** కు చెందియుండి తెలంగాణ రాష్ట్రం-509001, మహబూబ్‌నగర్ జిల్లా & పోస్ట్, పద్మావతి కాలనీ వద్ద సర్వే నెం. 211/1లో 433.00 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 3 & 4లోని నివాస ఇంటి నెం. 8-6-21/బి యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** రాంభూపాల్ రెడ్డి యొక్క ప్లాట్ నెం. 5/ఇం.నెం. 8-6-8/3, **పడమర:** 20'-0" అడుగుల రోడ్డు, **ఉత్తరం:** ఎన్‌జిఓస్ హెచ్‌బిఎస్ పార్క్, **దక్షిణం:** మాజీ సైనికుడికి కేటాయించబడిన భూమి/10 అడుగుల రోడ్డు.

తేది: 21.05.2025 — చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం: మహబూబ్‌నగర్ — మహబూబ్‌నగర్-1 బ్రాంచ్ (SOL ID: 33100), యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## HINDUJA HOUSING FINANCE LIMITED

HINDUJA HOUSING FINANCE

నమోదిత కార్యాలయం: 27-ఎ, డెవలప్డ్ ఇండస్ట్రీయల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, తమిళనాడు. ఇ-మెయిల్: auction@hindujahousingfinanace.com

అనుబంధం-4-ఎ (రూల్ 8(6)లోని నిబంధనలను చూడుము)

### ఇ-వేలం సహిత అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన (అనుబంధం- IV-A) (రూల్ 8 (6))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై "చట్టం") క్రింద హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHF), కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై- 600 015 మరియు **బ్రాంచ్ ఆఫీస్: 8-4-238/6 1వ అంతస్తు, హనుమాన్ నగర్, కరీంనగర్, తెలంగాణ -505001** వారికి తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం. అయితే HHF యొక్క అధీకృత అధికారి ("AO") క్రింద తెలిపిన రుణ ఖాతాలు/ప్రాస్పెక్ట్ నంబర్లలో చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసుకు అనుగుణంగా దిగువ ఆస్తి/లను స్వాధీనం చేసుకున్నారు. రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రావల్సిన బకాయిల **మొత్తం రూ.40,07,916/-** రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలానే & అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన విక్రయించెదరు. వెబ్‌సైట్: www.bankeauctions.comలో అందించబడిన ఇ-వేలం ప్లాట్‌ఫారమ్ ద్వారా దిగువ సంతకందారుచే విక్రయించబడును.

**ఆస్తి తనిఖీ తేదీ: 10-జూన్-2025. బయానా చివరి తేదీ: 16-జూన్-2025న సా.5 గం.ల వరకు.**
**ఇ-వేలం తేదీ/సమయం: 18-జూన్-2025 -1100 గంటలు-1300 గంటలు. బిడ్ పెరుగుదల మొత్తం: రూ. 10,000/-**

1 **AP/WGL/KRNR/A000000377. 1. శ్రీ కలిపిండి జగదీష్ ఫణీంద్ర తండ్రి కలిపిండి దుర్గారావు. ఇం.నెం. 9-63/1బి, కుశాల్‌నగర్, మిలన్ గార్డెన్ దగ్గర, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం - 502103 2. శ్రీమతి కలిపిండి లక్ష్మీ పార్వతి భర్త శ్రీ కలిపిండి దుర్గారావు. ఇం.నెం. 19-55/5బి, సిద్దిపేట మండలం, సిద్దిపేట, మెదక్, హనుమాన్ టెంపుల్, రూరల్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, భారతదేశం - 502103. 3. తండ్రి కలిపిండి కొరుమ నాయుడు. ఫ్లాట్ నెం. 306, మూడవ అంతస్తు, వార్డ్ నెం 3, రంగదంపల్లి, సిద్దిపేట టౌన్, సిద్దిపేట మున్సిపాలిటీ, సిద్దిపేట జిల్లా-502103. స్వాధీనత తేదీ: 16-04-2024**

| డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం | రిజర్వ్ ధర | బయానా (ఇఎండి) |
|---|---|---|
| డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 09-09-2023 & రూ.29,81,374/- 18-06-2025 నాటికి బకాయి మొత్తం: రూ.37,11,803/- | రిజర్వ్ ధర రూ.32,40,080/- | బయానా (ఇఎండి): రూ.3,24,008/- |

స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: సిద్దిపేట్ జిల్లా 502103, సిద్దిపేట్ మున్సిపాలిటీ, సిద్దిపేట్ టౌన్, రంగదంపల్లి, వార్డు నెం.3 వద్ద ఉన్న సర్వే నెం. 1050/ఎ, 1050/సి, 1049 లలోని 2742.82 చ.గ.లు లేదా 2291.27 చ.మీ.ల విస్తీర్ణము గల భూమిలో "గ్రీన్ హోమ్స్"కి సంబంధించి 2742.82 చ.గ.లలో 58.9 చ.గ.ల అవిభాజ్య వాటాతో పాటు 1197.00 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన మూడవ అంతస్తులో ఫ్లాట్ నెం.306. సరిహద్దులు: భూమికి సరిహద్దులు: ఫ్లాట్ తూర్పు: ఖాళీ ప్రదేశం, పశ్చిమం: ఖాళీ ప్రదేశం, ఉత్తరం: 6'-06" వెడల్పు కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశం. అపార్ట్‌మెంట్ తూర్పు: ఇతరుల యొక్క ఓపెన్ ప్లేస్, పశ్చిమం: 21'-00" వెడల్పు రోడ్డు, ఉత్తరం: 30'-00" వెడల్పు రోడ్డు & ఇతరుల యొక్క ఓపెన్ ప్లేస్, దక్షిణం: ఇతరుల యొక్క ఓపెన్ ప్లేస్.

2 **AP/WGL/KRNR/A000000526. 1. శ్రీ మాచర్ల గణేష్ 2. శ్రీమతి మాచర్ల సునీత. ఇం.నెం. 5-33/1, అంబేద్కర్ నగర్, చేర్యాల, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం - 506223. స్వాధీనత తేదీ: 22-07-2024**

| డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం | రిజర్వ్ ధర | బయానా (ఇఎండి) |
|---|---|---|
| డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 27/02/2024 & రూ.9,67,770/- 19-06-2025 నాటికి బకాయి మొత్తం: రూ.12,35,617/- | రిజర్వ్ ధర రూ.13,69,440/- | బయానా (ఇఎండి): రూ.1,36,944/- |

స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: సబ్ జిల్లా చేర్యాల రిజిస్ట్రార్ అధికార పరిధి క్రింద తెలంగాణ రాష్ట్రం, సిద్దిపేట్ జిల్లా, చేర్యాల మండలం, చేర్యాల మున్సిపాలిటీ, చేర్యాల గ్రామం వద్ద ఉన్న 47.66 చ.గ.ల విస్తీర్ణము గల ఇం.నెం. 5-33/1 గల నిర్మాణ ఇంటి క్రింద ఉన్న ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు: 6'.0" వెడల్పు రోడ్డు, పశ్చిమం: మాచర్ల శ్రీనివాస్ ఇల్లు, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: కాటం యెల్లయ్య ఇల్లు మరియు ఓపెన్ ప్లేస్.

**ఆస్తి తనిఖీ తేదీ: 16-జూన్-2025. బయానా చివరి తేదీ: 30-జూన్-2025న సా.5 గం.ల వరకు.**
**ఇ-వేలం తేదీ/సమయం: 02-జూలై-2025 -1100 గంటలు-1300 గంటలు. బిడ్ పెరుగుదల మొత్తం: రూ. 10,000/-**

3 **1. AP/WGL/KRNR/A000000290 & AP/WGL/KRNR/A000000388. 1 శ్రీ చట్లపల్లి చంద్ర శేఖర్ 2. శ్రీమతి చట్లపల్లి భవాని. ఇం.నెం. 7-21 రుద్రారం, మిర్దొడ్డి, అర్బన్, సిద్దిపేట తెలంగాణ, భారతదేశం - 502212 మరియు సర్వే నెం. 1806/1 ప్లాట్ నెం 18 మరియు పార్ట్ 19, కరీంనగర్, ప్రశాంత్ నగర్, అర్బన్, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం-502103. స్వాధీనత తేదీ: 23-07-2024**

| డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం | రిజర్వ్ ధర | బయానా (ఇఎండి) |
|---|---|---|
| డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 10/07/2024 & రూ.14,48,434/- 25-06-2025 నాటికి బకాయి మొత్తం: రూ.14,63,217/- | రిజర్వ్ ధర రూ.48,14,929/- | బయానా (ఇఎండి): రూ.4,81,493/- |

స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: భారత దేశం- 502103, తెలంగాణ, సిద్దిపేట్, కరీంనగర్ అర్బన్, 183.52 చ.మీ.లకు సమానమైన 219.50 చ.గ.ల విస్తీర్ణము ప్లాట్ నెం. 18 మరియు భాగము 19 (ఉత్తరం వైపు), సర్వే నెం. 1806/1లోని సిద్దిపేట్ జిల్లా, సిద్దిపేట్, ప్రశాంత్ నగర్ (పాత జీపీ) వద్ద ఉన్న స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు: ఇతరుల ఓపెన్ ప్లేస్, పశ్చిమం: రోడ్డు 18 అడుగులు, ఉత్తరం: ప్లాట్ నెం. 17, దక్షిణం: ఇతరుల ఓపెన్ ప్లేస్.

4 **AP/WGL/KRNR/A000000015. 1. శ్రీ రవీందర్ పోదేటి 2. సరోజా పోదేటి. ఇం.నెం. 7-4-90/బి, జమ్మికుంట మండలం, జమ్మికుంట మండలం, సివిల్ హాస్పిటల్ రోడ్ దగ్గర, అర్బన్, కరీంనగర్, తెలంగాణ, భారతదేశం - 505122 & సర్వే నెం. 1361, ఇం.నెం. 3-7-635/1, వావిలాలపల్లి, కరీంనగర్ ఇం.నెం. 10-4-214 సమీపాన, మొత్తం చ.గ.లు 166.66, వావిలాలపల్లి, కరీంనగర్, విద్యాధారి హై స్కూల్ & సెయింట్ పాల్స్ హై స్కూల్ సమీపాన, అర్బన్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా - 505001. స్వాధీనత తేదీ: 14-09-2024**

| డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం | రిజర్వ్ ధర | బయానా (ఇఎండి) |
|---|---|---|
| డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 05.06.2024 & రూ.42,47,710/- 17-04-2025 నాటికి బకాయి మొత్తం: రూ.46,70,218/- | రిజర్వ్ ధర రూ.62,12,080/- | బయానా (ఇఎండి): రూ.6,21,208/- |

స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: కరీంనగర్- 505001, సబ్ జిల్లా మరియు జిల్లా అధికార పరిధి క్రింద కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కరీంనగర్ టౌన్, వావిలాలపల్లి లొకాలిటీ వద్ద ఉన్న సర్వే నెం. 1361లోని 150.00 చ.గ.ల విస్తీర్ణము గల ఇంటి ప్లాట్ నెం.16. సరిహద్దులు: తూర్పు: వి.అరుణ జ్యోతి యొక్క ప్లాట్ నెం.14 మరియు రాజేంద్ర ప్రసాద్ యొక్క ప్లాట్ నెం. 13. పశ్చిమం: వావిలాల రాజి రెడ్డి యొక్క పాట్ నెం.18. ఉత్తరం: వావిలాల మల్లా రెడ్డి యొక్క ప్లాట్ నెం.15. దక్షిణం: 20 అడుగుల వెడల్పు రోడ్డు.

చెల్లింపు విధానం :- అన్ని చెల్లింపులు కరీంనగర్ వద్ద చెల్లించబడేలా హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా లేదా RTGS/NEFT ద్వారా చెల్లించవలెను.

ప్రత్యేక సూచనలు / హెచ్చరిక: చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్‌ను బిడ్డర్లు వారి స్వంత ఆసక్తితో నివారించాలి. హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా సర్వీస్ ప్రొవైడర్ అటువంటి సందర్భాలలో బిడ్డర్ నుండి ఏదైనా లోపాలు/వైఫల్యానికి (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) వాటిరి బాధ్యత వహించదు. అటువంటి ఆకస్మిక పరిస్థితిని నివారించడానికి, బిడ్డర్లు అవసరమైన అన్ని ఏర్పాట్లు / బ్యాకప్ విద్యుత్ సరఫరా వంటి ప్రత్యామ్నాయాలు మరియు అవసరమైన ఏవైనా వాటిని చేయాలని కోరబడుతున్నారు. తద్వారా వారు అటువంటి విపత్కర పరిస్థితిని తప్పించుకోగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలరు.


**ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకానికి నిబంధనలు & షరతులు:-** 1. ఆస్తిని "ఎక్కడ ఉందో అలాగే, అక్కడ ఏమైనా & రిసోర్స్ ప్రాతిపదికన" అమ్ముతున్నారు. కాబట్టి అమ్మకం ఎలాంటి వారంటీలు & పరిహారాలు లేకుండా జరుగుతుంది. 2. ఆస్తి/ఆస్తుల వివరాలు (ఉదాహరణకు ఇ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న పరిధి & కొలతలు సెక్యూర్డ్ క్రెడిటర్ మరియు సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క ఉత్తమ సమాచారం మేరకు పేర్కొనబడ్డాయి) ఏదైనా లోపం, తప్పు ప్రకటన లేదా లోపానికి బాధ్యత వహించదు. వాస్తవంగా ఉన్నవి & కొలతలు భిన్నంగా ఉండవచ్చు. 3. సెక్యూర్డ్ క్రెడిటర్ జారీ చేసిన ఇ-వేలం అమ్మకపు నోటీసు అనేది సాధారణ ప్రజలకు వారి బిడ్‌లను సమర్పించడానికి ఆహ్వానం మరియు ఇది సెక్యూర్డ్ క్రెడిటర్ తరపున ఎటువంటి నిబద్ధత లేదా ప్రాతినిధ్యాన్ని కలిగి ఉండదు మరియు పరిగణించబడదు. ఆసక్తిగల బిడ్డర్లు సెక్యూర్డ్ క్రెడిటర్‌తో టైటిల్ డీడ్‌ల కాపీలను పరిశీలించాలని మరియు బిడ్/లు సమర్పించే ముందు ఆస్తి/ఆస్తుల శీర్షిక & ప్రస్తుత స్థితి మరియు క్లెయిమ్‌లు/బకాయిల గురించి స్వంతంగా స్వతంత్ర విచారణలు/తగిన శ్రద్ధ వహించాలని సూచించారు. 4. వేలం/బిడ్డింగ్ https://www.bankeauctions.com వెబ్‌సైట్ ద్వారా లేదా సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అందించిన వేలం ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ మోడ్" ద్వారా మాత్రమే జరుగుతుంది, వారు ఈ-వేలం వేదిక ద్వారా వేలం ప్రక్రియ మొత్తాన్ని ఏర్పాటు చేసి సమన్వయం చేసుకోండి. 5. బిడ్డర్లు తమకు నచ్చిన ప్రదేశం నుండి బిడ్డింగ్ కోసం ఈ-వేలంలో పాల్గొనవచ్చు. ఇంటర్నెట్ కనెక్టివిటీని బిడ్డర్ స్వయంగా నిర్ధారించుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ ఓన్, విద్యుత్ వైఫల్యం మొదలైన వాటికి సెక్యూర్డ్ క్రెడిటర్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. 6. వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలంపై ఆన్‌లైన్ బిడ్డింగ్ కోసం కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం-68, 3వ అంతస్తు సెక్టార్ 44 గుర్గావ్ హర్యానా-122003 (సంప్రదింపు నెం. 7291981124,25,26)ను సంప్రదించవచ్చు. మద్దతు ఇమెయిల్ Support@bankeauctions.com, మిస్ ధరణి మొబైల్: 9948182222. ఇమెయిల్: andhra@clindia.com 7. ఇ-వేలంలో పాల్గొనడానికి ఉద్దేశించిన బిడ్డర్లు https://www.bankeauctions.comలో ముందుగానే తమ పేరును నమోదు చేసుకోవాలి మరియు యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందాలి. సర్వీస్ ప్రొవైడర్ నుండి పాస్‌వర్డ్ అందుకున్న వెంటనే ఉద్దేశించిన బిడ్డర్లు పాస్‌వర్డ్‌ను మాత్రమే మార్చుకోవాలని సూచించారు. 8. ఇ-వేలంలో పాల్గొనడానికి, ఉద్దేశించిన బిడ్డర్లు రిజర్వ్ ధరలో 10% (పైన పేర్కొన్న విధంగా) తిరిగి చెల్లించదగిన బయానాని ఆసక్తిగల బిడ్డర్లు డిమాండ్ డ్రాఫ్ట్/NEFT/RTGS ద్వారా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరుతో 30-జూన్-2025న లేదా అంతకు ముందు చెల్లించాలి. 9. ఉద్దేశించిన బిడ్డర్లు బిడ్ ఫారమ్ (https://www.bankeauctions.comలో అందుబాటులో ఉన్న ఫార్మాట్) ను సక్రమంగా నింపి బయానా నిమిత్తం డిమాండ్ డ్రాఫ్ట్ చెల్లింపుతో పాటు, అధీకృత అధికారి, HHFL ప్రాంతీయ కార్యాలయం: నెం. హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ 8-4-238/6 1వ అంతస్తు, హనుమాన్ నగర్, కరీంనగర్, తెలంగాణ-505001 అనే చిరునామాకు సీలు వేసిన కవర్‌లో సమర్పించాలి. చివరిగా 30-జూన్-2025 మ. 03:00 గంటలలోపు పంపాలి. సీల్డ్ కవర్ పై "ఇ-వేలం అమ్మకంలో పాల్గొనడానికి బిడ్ - (పైన పేర్కొన్న విధంగా) ఆస్తి (పైన పేర్కొన్న విధంగా)" అని వ్రాయాలి. బయానాతో బిడ్లను సమర్పించడానికి చివరి తేదీ ముగిసిన తర్వాత, అధీకృత అధికారి తాను అందుకున్న బిడ్లను పరిశీలించి, అర్హత కలిగిన బిడ్డర్ల వివరాలను (రిజర్వ్ ధర కంటే ఎక్కువ బిడ్లను కోట్ చేసి, సెక్యూర్డ్ క్రెడిటర్‌తో పేర్కొన్న బయానాను చెల్లించిన) సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్‌కు నిర్ధారించాలి, తద్వారా ఇ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఆ బిడ్డర్లు మాత్రమే ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్/వేలం ప్రక్రియలలో పాల్గొనడానికి వీలు కల్పిస్తారు. 11. అర్హత కలిగిన బిడ్డర్లలో ఇంటర్-సే బిడ్డింగ్ అర్హత కలిగిన బిడ్డర్లు కోట్ చేసిన అత్యధిక బిడ్ నుండి ప్రారంభమవుతుంది. ఇంటర్-సే బిడ్డింగ్ ప్రక్రియలో, ప్రతి ఒక్కరికి "10" నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది, అంటే చివరి పొడిగింపు నుండి 10 నిమిషాలలోపు బిడ్ చేయబడితే ఇ-వేలం ముగింపు సమయం స్వయంచాలకంగా ప్రతిసారీ 10 నిమిషాలు పొడిగించబడుతుంది. 12. ఒకసారి వేసిన బిడ్లను రద్దు చేయలేరు లేదా ఉపసంహరించుకోలేరు. బిడ్డర్‌కు ఇచ్చిన యూజర్ ఐడి నుండి చేసిన అన్ని బిడ్‌లు అతనే చేసినట్లుగా పరిగణించబడుతుంది. 13. ఇ-వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే, అత్యధిక బిడ్డర్ తాను కోట్ చేసిన బిడ్ మొత్తాన్ని అధీకృత అధికారి, కె.శంకర్, హిందూజా హౌసింగ్ లిమిటెడ్, ప్రాంతీయ కార్యాలయం: 8-4-238/6 1వ అంతస్తు, హనుమాన్ నగర్, కరీంనగర్, తెలంగాణ-505001 కు ఇమెయిల్ ద్వారా ధృవీకరించాలి. మరియు ఇ-వేలం విక్రయ ప్రక్రియలో విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడటానికి సర్వీస్ ప్రొవైడర్. 14. విజయవంతమైన బిడ్డర్ అమ్మకం జరిగిన రోజునే బిడ్ మొత్తంలో 25% (బయానాతో సహా) డిపాజిట్ చేయాలి, అతని పేరున కొట్టివేయబడుతుంది. మరియు బిడ్ మొత్తంలో మిగిలిన 75% అమ్మకం తేదీ నుండి 15 రోజులలోపు డిడి/పే ఆర్డర్/NEFT/RTGS/Chq ద్వారా హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చెల్లించాలి. 15. విజయవంతమైన బిడ్డర్/వేలం కొనుగోలుదారు నిర్ణీత సమయంలోపు పైన పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో విఫలమైతే, అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు ఇప్పటికే చెల్లించిన మొత్తం (బయానాతో సహా) జప్తు చేయబడుతుంది మరియు ఆస్తిని మళ్ళీ అమ్మకానికి ఉంచబడుతుంది. 16. విజయవంతమైన బిడ్డర్ అభ్యర్థన మేరకు, అధీకృత అధికారి తన పూర్తి అభీష్టానుసారం బిడ్ మొత్తంలో మిగిలిన మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి వ్రాతపూర్వకంగా మరింత సమయం ఇవ్వవచ్చు. 17. విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరలో 1% (అమ్మకపు ఆదాయంలో) టిడిఎస్ కింద చెల్లించాలి మరియు టిడిఎస్ సర్టిఫికేట్‌ను అధీకృత అధికారికి సమర్పించాలి మరియు అమ్మకపు ధర మొత్తాన్ని (టిడిఎస్ నిమిత్తం 1% తగ్గించిన తర్వాత) డిపాజిట్ చేయాలి, అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన 15 పని దినాలలోపు బయానాను సర్దుబాటు చేయాలి లేదా అధీకృత అధికారి తగినదిగా భావించే పొడిగించిన సమయంలోపు బయానాను సర్దుబాటు చేయాలి, లేనిచో బయానా డిపాజిట్ జప్తు చేయబడుతుంది. 18. అమ్మకపు ధృవీకరణ పత్రం జారీ చేయడానికి ముందు విజయవంతమైన బిడ్డర్ మున్సిపల్/పంచాయతీ పన్నులు, విద్యుత్ బకాయిలు (ఏదైనా ఉంటే) మరియు ఏవైనా ఇతర అధికారుల బకాయిలు (ఏదైనా ఉంటే) చెల్లించాలి. ఆస్తికి సంబంధించిన అన్ని చట్టబద్ధమైన బకాయిలను పరిగణనలోకి తీసుకుని బిడ్‌లు చేయాలి. 19. మొత్తం [illegible] /బిడ్ మొత్తాన్ని డిపాజిట్ చేసి, అన్ని పన్నులు/ఛార్జీల చెల్లింపుకు సంబంధించి అవసరమైన రుజువును అందించిన తర్వాత మాత్రమే [illegible] బిడ్డర్ పేరున అధీకృత అధికారి అమ్మకపు సర్టిఫికేట్ జారీ చేస్తారు. 20. రవాణా, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ కొరకు వర్తించే చట్టపరమైన [illegible] లు మరియు ఇతర అనుషంగిక ఛార్జీలను వేలం కొనుగోలుదారు భరించాలి. 21. అధీకృత అధికారి ఎటువంటి కారణం చెప్పకుండానే ఇ-[illegible] చర్యలను వాయిదా వేయవచ్చు/రద్దు చేయవచ్చు. షెడ్యూల్ చేయబడిన ఇ-వేలం అమ్మకం షెడ్యూల్ చేయబడిన అమ్మకపు తేదీ నుండి [illegible] ందు తదుపరి తేదీకి వాయిదా వేయబడితే, అది సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడుతుంది. 22. అధీకృత అధికారి నిర్ణయం తుది, [illegible] వలెను మరియు ప్రశ్నించలేనిది. 23. బిడ్‌లను సమర్పించిన అందరు బిడ్డర్లు, ఇ-వేలం అమ్మకం యొక్క నిబంధనలు మరియు షరతులను [illegible] సుకున్నట్లుగా మరియు వాటికి కట్టుబడి ఉంటారని భావించబడుతుంది. 24. మరిన్ని వివరాలు మరియు సందేహాల కోసం, హిందూజా [illegible] న్స్ లిమిటెడ్‌లోని అధీకృత అధికారిని సంప్రదించండి: కె.శంకర్, మొబైల్ నెం. 9676399441 & 9704128567. 25. ఈ ప్రచురణ [illegible] టరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) ప్రకారం, పైన పేర్కొన్న తేదీ/స్థలంలో వేలం అమ్మకం నిర్వహించడం గురించి పైన [illegible] ఖాతా యొక్క రుణగ్రహీత/తనఖాదారు/హామీదారులకు 30 (ముప్పై) రోజుల నోటీసుగా కూడా ఉంటుంది.

ప్రదేశం: తెలంగాణ, తేదీ: 27.05.2025. — సం/- అధీకృత అధికారి - హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్




# ఆఖరి రోజు అదే హోరు అదే జోరు

- గోదావరినదిని ముంచెత్తిన భక్తుల వరద
- పుణ్యస్నానమాచరించిన ప్రముఖులు
- పుష్కరాలను సక్సెస్ చేసిన అధికార యంత్రాంగం
- కాళేశ్వరంలో ముగిసిన సరస్వతీ పుష్కరాలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/మహాదేవపూర్ (నినాదం):** గత 12రోజులుగా దక్షణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వర క్షేత్రంగా అత్యంత వైభవంగా జరిగిన సరస్వతీ పుష్కరాలు సోమవారంతో ముగిశాయి. సరస్వతీ పుష్కరాలు చివరి రోజు, సోమవారం శివుడికి అత్యంత పవిత్రమైన రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పుష్కర స్నానాలు ఆచరించి స్వామి వారి దర్శనం చేసుకున్నారు. ఈ నెల 15న సరస్వతీ పుష్కరాలు ప్రారంభం కాగా నాటి నుంచి ముగిసే వరకు భక్తుల తాకిడి ఏ మాత్రం తగ్గలేదు. తెలంగాణ, మహా రాష్ట్ర, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలతో పాటు ఇతర జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించారు. ఆఖరి రోజున సైతం కాళేశ్వర క్షేత్రానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

**భక్తుల సౌకర్యాల్లో అధికార యంత్రాంగం...**

గత 11 రోజులుగా గోదావరి, ప్రాణహిత, అంతర్వాహిని సరస్వతీ త్రివేణి సంగమంలో పుష్కర స్నానం, స్వామి వారి దర్శనం కోసం వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యం త్రాంగం పటిష్ట చర్యలు చేపట్టారు. భక్తులకు త్రాగునీరు సరఫరా, త్రివేణి సంగమం వరకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు. వివిధ ప్రాంతాల నుండి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. వైద్య ఆరోగ్యశాఖ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ఓఆర్ఎస్, ఏదేని అస్వస్థతకు గురైన భక్తులకు వైద్య సేవలు అందించారు. పంచాయతీ రాజ్ విభాగం మూడు షిఫ్టుల వారీగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్ డబ్ల్యూఎస్ శాఖ ద్వారా మంచినీరు, మరుగుదొడ్లు నిర్వహణ చేశారు. విద్యుత్తు శాఖ ద్వారా నిరంతరం విద్యుత్తు సరఫరా చేశారు.

**ఉప్పొంగిన భక్తి పారవశ్యం...**

సరస్వతీ పుష్కరాల చివరి రోజు కావడంతో భక్తుల్లో భక్తి పారవశ్యం ఉప్పొంగిపోయింది. గోదావరినదిలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు కాళేశ్వర ముక్తీశ్వరస్వామిని దర్శించుకున్నారు. అయితే సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు గోదావరినది తీరం, ఆలయ పరిసరాల్లో సెల్ఫీలు, దిగుతూ శివయ్య సన్నిధిలో భక్తి పారవశ్యంతో ఉప్పొంగి పోయారు. చిన్నారులు ఆట బొమ్మలు కొనుగోళ్లు, శీతల పానీయాలు, నిమ్మ రసం, లస్సీ, విజయ డైరీ ఉత్పత్తులు, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ ఏర్పాటు చేసిన త్రాగునీరు సేవించి ఎండ తీవ్రత నుండి ఉపశమనం పొందారు,

**ప్రముఖుల పుష్కర స్నానాలు...**

కాళేశ్వర క్షేత్రంలో జరుగుతున్న సరస్వతీ పుష్కరాల చివరి రోజు కావడంతో పలువురు ప్రముఖులు కాళేశ్వరం చేరుకుని గోదావరినదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. సరస్వతి ఘాట్ లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు దంపతులు, ప్రత్యేక స్పెషల్ సెక్రటరీ వికాస్ రాజ్ దంపతులు పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు సంకల్పం, తర్పణం, అర్ఘ్యం, సూర్య నమస్కారాలు చేశారు. అలాగే ధర్మపురి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సైతం కాళేశ్వరంలో పుష్కర స్నానం ఆచరించి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శనం చేసుకున్నారు.








## లక్ష్మీ ఫైనాన్స్ & ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్

CIN: L65920TG1923PLC000044
రిజిస్టర్డ్ ఆఫీస్: 1-10-60/3, "సూర్యోదయ", 1వ అంతస్తు, బేగంపేట్, హైదరాబాద్-500 016.
టెలి సం. 040-27760301/27767794, ఇ-మెయిల్: lakshmi_lfic@yahoo.com, వెబ్‌సైట్: www.lakshmifinance.org.in

31 మార్చి, 2025 నాటి త్రైమాసిక మరియు సంవత్సర ముగింపు కొరకు ఆడిట్‌అయిన ఆర్థిక ఫలితాల స్టేట్‌మెంట్ సారాంశం (మొత్తం రూ. లక్షలలో)

| క్ర. సం. | వివరములు | త్రైమాసిక ముగింపు 31.03.2025 | సంవత్సర ముగింపు 31.03.2025 | త్రైమాసిక ముగింపు 31.03.2024 |
|---|---|---|---|---|
| 1 | ఆపరేషన్స్ నుండి మొత్తము ఆదాయము | 169.43 | 771.91 | 355.83 |
| 2 | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) (పన్ను, మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ పూర్వము) | (479.80) | 243.25 | 176.24 |
| 3 | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) పన్నుకు పూర్వము, (మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | (479.80) | 243.25 | 176.24 |
| 4 | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) పన్నుల తర్వాత (మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | (263.77) | 357.98 | 191.29 |
| 5 | ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలమునకు లాభము/(నష్టము) కలిగియుండి (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయము (పన్ను తర్వాత)) | (268.17) | 353.58 | 196.87 |
| 6 | ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 300.00 | 300.00 | 300.00 |
| 7 | రిజర్వులు (రివాల్యుయేషన్ రిజర్వ్ మినహా) గత సంవత్సరపు ఆడిట్ అయిన బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధంగా | 0 | 5,584.98 | 0 |
| 8 | ఒక్కొక్క షేర్ నుండి ఆదాయములు (ఒక్కొక్కటి రూ.10/- చొప్పున) (ఆపరేషన్స్ కొనసాగిన లేక కొనసాగక పోయిననూ) -బేసిక్ మరియు డైల్యూటెడ్. | (8.79) | 11.93 | 6.38 |

**గమనికలు:1** పైన తెలిపిన ఆర్థిక ఫలితాలను ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించబడినవి మరియు 26 మే, 2025న జరిగిన బోర్డు డైరెక్టర్ల సమావేశంలో ఆమోదించడమైనది.
**2.** కంపెనీ సభ్యుల ఆమోదానికి లోబడి 31 మార్చి, 2025 సంవత్సర ముగింపు కొరకు ఒక్కొక్కటి రూ.10/- చొప్పున ఒక ఈక్విటీ వాటాకు రూ.03/- (30%) వంతున డివిడెండును బోర్డు వారు సిఫారసు చేసినారు.
**3.** సెబి (లిస్టింగ్ మరియు ఇతర డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద త్రైమాసికపు/ వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క పైన తెలిపిన వివరణాత్మక నమూనాను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో దాఖలు చేయడమైనది. త్రైమాసికపు/ వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి నమూనాను స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల వెబ్‌సైట్ మరియు జాబితాలో గల సంస్థ వద్ద కూడా లభ్యమగును.

బోర్డు డైరెక్టర్ల తరపున మరియు కొరకు
లక్ష్మీ ఫైనాన్స్ & ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్
సం/-
ప్రదేశం: హైదరాబాద్ — కె. హరిశ్చంద్రప్రసాద్
తేది: 26.05.2025 — ఫలితాలను చూచుటకు QR కోడ్ స్కాన్ చేయవలెను. — మేనేజింగ్ డైరెక్టర్ (DIN No. 00012564)

# ధాన్యం కొనుగోళ్లు మిథ్య!

సంపాదకీయం

తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల కురిసిన అకాల వర్షానికి పలుచోట్ల ధాన్యం తడిసి ముద్దయింది. అనేక ప్రాంతాల్లో కల్లాల్లో ఆరబోసిన ధాన్యం కుప్పలు పూర్తిగా తడిసిపోయాయి. ధాన్యం కొనుగోళ్లలో ఆలస్యం కారణంగా తడిసి ముద్దవ్వడంతో ఇప్పుడు కొనుగోళ్లకు మళ్లీ ఆందోళన చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఏటా ఇదే పరిస్థితి ఉంటోంది. శాశ్వతంగా ధాన్యం సేకరించే విధానం అమలుకావడం లేదు. పండించిన పంటలు అమ్ముకోవడం కూడా గగనంగా మారుతోంది.ప్రభుత్వాలు నతుల చెప్పడమే తప్ప రైతులకు అండగా నిలవడం లేదు. ఇక మద్దతు ధరల మాట సరేసరి. ఇదే అదనుగా దళారుల మోసాలకు రైతులు చిత్తవు తున్నారు. పండించిన పంటలను మద్దతు ధరలకు గ్యారెంటీగా కొనుగోలు చేస్తారన్న గ్యారెంటీ లేదు. సీజన్ వచ్చి దాదాపు నెల రోజులుకావస్తున్నా కొనుగోళ్ల పంచాయితీ జరుగుతోందే తప్ప ధాన్య కాంటాల కెక్కడం లేద. రకరకాల కారణాలతో కొర్రీలుపెడుతున్న మార్కెట్ అధికారులు, తడిసిన ధాన్యం వైపు చూడడం లేదు. కనీసం ధాన్యం తేమగా ఉన్నా తీసుకోవడం లేదు. వాతావరణంలో మార్పులతో ధాన్యం తేమ ఎక్కుతోంది. పొడి ధాన్యం కోసం ఆరబోస్తే తడిసిపోయింది. పలుచోట్ల ధాన్యం కొట్టుకు పోయి. నానా రకాలుగా తంటాలు పడుతున్నరైతులను ఆదుకునేలా కార్యాచరణ చేయకుండా నేతలు రాజకీయాలు చేస్తున్నారు. కొనుగోళ్లలో ఆలస్యం చేస్తున్న అధికారుల నిర్లక్ష్యం వల్లే తమ ధాన్యం తడిసిపోయిందని వారు ఆరోపిస్తున్నారు.దీనికితోడు రుతుపవనాలు ముందే పలకరించడంతో వాతావరణం చల్లబడింది. ధాన్యంలో తేమకు కారణం అవుతోంది. అక్కడక్కడా వర్షాలు కూడా ధాన్యం తడవడానికి కారణమయ్యింది. దీనికితోడు సకాలంలో ధాన్యం కొనుగోలు చేయడం లేదు. అందువల్లే ఈ దుస్థితి ఏర్పడింది. తమకు న్యాయం చేయాలంటూ రోడ్డు ఎక్కి నిరసన వ్యక్తం చేస్తున్న రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాధానం ఇచ్చుకోవాలి. పరస్పర విమర్శలు,ఆందోళనలతో రైతులను మోసం చేసే యత్నాలను కట్టిపెట్టాలి. ఇకపోతే తెలంగాణలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగిందని సిఎం రేవంత్ రెడ్డి ఇటీవల నీతి ఆయోగ్ సమావేశలోనూ ప్రకటించారు. వరిధాన్యం ఉత్పత్తితో దేశానికే ధాన్యాగారంగా మారింది. ఆహారపంటల ఉత్పత్తిలో దేశంలో పంజాబ్ తర్వాత తెలంగాణ నిలిచిందని కేంద్రం కూడా ఒప్పుకుంది. అయితే ఆహారధాన్యాల ఉత్పత్తిలో రైతులు పడుతున్న కష్టాలను ప్రభుత్వాలు ఏనాడూ గుర్తించడం లేదు. ఇకపోతే స్థాయికి మించి ఉత్పత్తి జరిగినప్పుడు వాటినేం చేయాలన్నది కేంద్రమే ఆలోచించాలి. వరిధాన్యాన్నే తీసుకుంటే.. దక్షిణాది రాష్ట్రాల్లోనే బియ్యాన్ని ఆహారంగా ఎక్కువగా తీసుకుంటారు. ఉత్తర భారతంలో గోధుమ ప్రధాన ఆహారం. దేశీయ అవసరాలకు మించి వరిధాన్యం ఉత్పత్తి అయినప్పుడు ఆ ధాన్యాన్ని ఎగుమతి చేయటం ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలి. అనేక దేశాలు అన్నం కోసం అల్లాడుతున్నాయి. మనదేశంలో కూడా చాలామందికి నేటికీ తిండిగింజలకు నోచుకోవడం లేదు. వరిధాన్యం ఉపయోగించుకునేందుకు వ్యవసాయా ధారిత పరిశ్రమలు నెలకొల్పాలి. ఇవేవీ చేయకుండానే ఇప్పటికే నిల్వలు పేరుకుపోయాయని, అవసరాని కన్నా ఉత్పత్తి ఎక్కువ ఉంటే తామేమీ చేయలేమని చేతులెత్తేయటం బాధ్యతారాహిత్యమే కాగలదు. ధాన్యం సేకరణలో విస్పష్ట విదానం ఉండాలి. తెలంగాణ, ఇప్పుడిప్పుడే కష్టాల నుంచి గ్గటెక్కుతున్నది. గతంలో 40 లక్షల ఎకరాలకు మించని సాగు భూమి, నేడు కోటి 20 లక్షల ఎకరాలకు చేరుకున్నది. ఈ నేపథ్యంలోనే తెలంగాణలో ప్రధాన పంట అయిన వరి దిగుబడి రికార్డు స్థాయిలో వచ్చింది. రాష్ట్ర అవసరాలనే తీసుకుంటే ఒక పంటలో వచ్చే ధాన్యమే సరిపోతుంది. మిగతా ధాన్యాన్ని కొనాల్సిన బాధ్యత కేంద్రానిదే కాగలదు. ధాన్యం కొనుగోళ్లలో ఉన్న తిరకాసును పక్కన పెట్టాలి. కేంద్ర, రాష్ట్రాల మధ్య సంబంధాలు తీవ్ర ఘర్షణపూరితంగా మారకుండా చూసుకోవాలి. ఎపిలోనూ ధాన్యం కొనుగోళ్ల కోసం రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. ఈ క్రమంలో కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయి. కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి 20 రోజులైనా లారీలు రావడం లేదనే సాకుతో కాంటా వేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ యాసంగి సీజన్‌లో ప్రభుత్వం మండలాల వారీగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. అయితే ఏ ఒక్క కేంద్రంలోనూ కొనుగోళ్లు సక్రమంగా జరగకపోవడంతో రైతులు రోజుల తరబడి అక్కడే పడిగాపులుకాస్తున్నారు. సరిపడా గన్నీ బ్యాగులు లేవని, కొనుగోలు చేసిన ధాన్యం లోడింగ్ కోసం లారీలు రావడం లేదని నిర్వాహకులు సాకులు చెప్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో పక్షపాతం చూపిస్తూ.. నిర్వాహకులు తమకు అనుకూలంగా ఉన్న వారి ధాన్యం ముందుగా కాంటా వేసి.. మిగతా వారిని పట్టించుకోవడం లేదని,పైగా తేమశాతం పేరుతో సాకులు చెప్తూ నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని కోరుతున్నారు. నిజానికి ఏటా కనిపించే సమస్యలే. కానీ పక్కాగా చర్యలు మాత్రం తీసుకోవడం లేదు. మిల్లర్లు, దళారులు,ప్రభుత్వ అధికారులు అందరూ రైతు దోపిడీలో భాగస్వాములే కావడం దారుణం.

# నాలుగో ఆర్థిక వ్యవస్థగా నవోదయం!



ప్రపంచ ఆర్థిక చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఒక మైలురాయిని మనం దాటాం. మే 2025 నాటికే, మనదేశం జపాన్‌ను అధిగమించి, ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది! ఇది కేవలం ఒక అంకె కాదు, మన దేశ ప్రగతికి, మన ప్రజల నిరంతర కృషికి, మోదీ ప్రభుత్వ పటిష్టమైన విధానాలకు లభించిన అరుదైన గౌరవం. నీతి ఆయోగ్ సీఈఓ బి.వి.ఆర్. సుబ్రహ్మణ్యం స్వయంగా అంతర్జాతీయ ద్రవ్య నిధి డేటాను ఉటంకిస్తూ ఈ శుభవార్తను తెలియజేశారు. ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థల జాబితాను చూస్తే, అమెరికా సంయుక్త రాష్ట్రాలు, చైనా, జర్మనీ తర్వాత మన భారతదేశం నాలుగో స్థానంలో నిలబడటం నిజంగా గర్వకారణం. గతంలో ఐదో స్థానంలో ఉన్న మనం, సుమారు $4.19 లక్షల కోట్ల డాలర్లు (సుమారుగా 35,600 కోట్ల రూపాయలు) నుంచి 4.39 లక్షల కోట్ల డాలర్ల స్థూల జాతీయోత్పత్తితో జపాన్‌ను వెనక్కి నెట్టగలిగాం. ఈ పరిణామం మన దేశం ఎంత వేగంగా పురోగమిస్తోందో, ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎంత బలంగా ఎదుగుతోందో స్పష్టం చేస్తోంది.

**ఈ విజయం వెనుక ఉన్న ప్రస్థానం: మలుపులు, మార్పులు:**

స్వాతంత్ర్యం వచ్చినప్పుడు, మన భారతదేశం వ్యవసాయ ఆధారిత, తక్కువ ఆదాయ ఆర్థిక వ్యవస్థగా ఉండేది. ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధానాలు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రాబల్యం, 'లైసెన్స్ రాజ్' వంటివి తొలి దశాబ్దాల్లో వృద్ధిని కొంత పరిమితం చేశాయి. అయితే, ముఖ్యంగా గత దశాబ్దంలో మనం స్థిరంగా అధిక వృద్ధి రేట్లను నమోదు చేస్తూ వచ్చాం. ఈ అద్భుతమైన ఆర్థిక వృద్ధికి అనేక అంశాలు దోహదపడ్డాయి. వాటిని కాస్త లోతుగా పరిశీలిద్దాం.

**సేవల రంగం: ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక**

మన దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచింది సేవల రంగం. సమాచార సాంకేతికత , ఐటీ ఆధారిత సేవలు, ఆర్థిక సేవలు, టెలికమ్యూనికేషన్స్ వంటివి అద్భుతమైన వృద్ధిని నమోదు చేశాయి. ప్రపంచ వ్యాప్తంగా మన ఐటీ నిపుణులు తమ సత్తా చాటుతున్నారు. అంతేకాదు, యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ వంటి ఆవిష్కరణలతో డిజిటల్ చెల్లింపులలో మనం ప్రపంచ నాయకులుగా మారాం. ఫిన్‌టెక్ స్టార్టప్‌లు, సరసమైన డేటా ధరలు, విస్తృతమైన మొబైల్ నెట్‌వర్క్ ఇవన్నీ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాదిని వేశాయి. పర్యాటకం, ఆరోగ్య సంరక్షణ, విద్య వంటి ఇతర సేవలు కూడా గణనీయంగా పుంజుకుంటున్నాయి.

**తయారీ, వ్యవసాయ రంగాలు – నూతన ఉత్తేజం**

కేవలం సేవల రంగానికే పరిమితం కాకుండా, "మేక్ ఇన్ ఇండియా", "ఆత్మనిర్భర్ భారత్" వంటి కార్యక్రమాలు దేశీయ తయారీని ప్రోత్సహిస్తున్నాయి. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకాలు మొబైల్ ఫోన్లు, ఫార్మాస్యూటికల్స్, ఆటోమొబైల్స్, ఎలక్ట్రానిక్స్ వంటి కీలక రంగాలలో దేశీయ ఉత్పత్తిని గణనీయంగా పెంచాయి. ఇది దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడమే కాకుండా, భారతదేశాన్ని ప్రపంచ సరఫరా గొలుసులో ఒక ముఖ్యమైన భాగంగా మార్చుతోంది. ఇప్పటికీ మన జనాభాలో అధిక భాగం వ్యవసాయంపైనే ఆధారపడి ఉంది. దేశ ఆహార భద్రతకు ఈ రంగం కీలకం. సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, మెరుగైన నీటిపారుదల, పంటల వైవిధ్యీకరణ ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ వృద్ధికి కూడా అపారమైన అవకాశాలున్నాయి.

**జనాభా ప్రయోజనం, పెట్టుబడుల ఆకర్షణ**

140 కోట్లకు పైగా జనాభా, పెరుగుతున్న పట్టణీకరణ, అధికమవుతున్న ఆదాయాలతో, భారతదేశం ఒక పెద్ద వినియోగ మార్కెట్‌గా ఆవిర్భవించింది. మన దేశ జనాభాలో ఎక్కువ భాగం యువతే కావడంతో, వారి ఆకాంక్షలు, వినియోగపు అలవాట్లు ఆర్థిక వృద్ధిని నడిపిస్తున్నాయి. ఇది మన దేశానికి లభించిన జనాభా ప్రయోజనం. స్థిరమైన ఆర్థిక వాతావరణం, ప్రభుత్వ సంస్కరణలు, ఇంత పెద్ద మార్కెట్ కారణంగా భారతదేశం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను నిరంతరం ఆకర్షిస్తోంది.

**మౌలిక సదుపాయాలు, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్**

రహదారులు, రైల్వేలు, పోర్టులు, విమానాశ్రయాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న భారీ వ్యయం ప్రైవేటు పెట్టుబడులకు కూడా అనుకూల వాతావరణం కల్పిస్తోంది. ఆధార్, డిజీలాకర్ వంటి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (ఇండియా స్టాక్) ఆర్థిక కార్యకలాపాలను సులభతరం చేసింది, పారదర్శకతను పెంచింది, ఆర్థిక చేరికను ప్రోత్సహించింది. గ్రామీణ ప్రాంతాలకు కూడా ఇంటర్నెట్ సౌకర్యం విస్తరిస్తుండటంతో డిజిటల్ సేవలకు డిమాండ్ పెరుగుతోంది.

**విధాన సంస్కరణలు, రాజకీయ స్థిరత్వం**

వస్తు సేవల పన్ను పరోక్ష పన్నుల వ్యవస్థను ఏకీకృతం చేసి, "ఒకే దేశం, ఒకే మార్కెట్" లక్ష్యానికి దోహదపడింది. దివాలా స్మృతి వంటి సంస్కరణలు రుణ సంస్కృతిని మెరుగుపరిచాయి. "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్"లో మనం సాధించిన పురోగతి వ్యాపార ప్రక్రియలను సులభతరం చేసింది. గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న రాజకీయ స్థిరత్వం కూడా ఆర్థిక ప్రణాళికలు, సంస్కరణల అమలుకు ఎంతో తోడ్పడింది. ఈ అన్ని అంశాల సమ్మేళనమే మన భారతదేశాన్ని ప్రపంచ ఆర్థిక యవనికపై ఈ స్థాయిలో నిలబెట్టింది.

**భవిష్యత్ లక్ష్యం – జర్మనీని అధిగమించి, మూడో స్థానం వైపు**

మన ప్రగతి ఇక్కడితో ఆగిపోదు! భారతదేశం రాబోయే 2.5 నుండి 3 సంవత్సరాలలో జర్మనీని అధిగమించి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఐఎంఎఫ్ అంచనాల ప్రకారం, భారతదేశం రాబోయే సంవత్సరాల్లో కూడా ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతుందని భావిస్తున్నారు. 2025లో 6.2%, 2026లో 6.3% వృద్ధి రేటును నమోదు చేయవచ్చని అంచనాలున్నాయి. జపాన్ ఆర్థిక వ్యవస్థ దశాబ్దాలుగా స్తబ్దుగా ఉండటం, వృద్ధాప్య జనాభా వంటి కారణాల వల్ల మనం దాన్ని అధిగమించగలిగాం. జర్మనీ ప్రధానంగా తయారీ, ఎగుమతులపై ఆధారపడిన ఆర్థిక వ్యవస్థ. మన దేశీయ మార్కెట్ బలం, సేవల రంగం వృద్ధి, తయారీ రంగాన్ని బలోపేతం చేసుకోవడం ద్వారా మనం ఈ లక్ష్యాన్ని సాధించగలం.

**మూడో ర్యాంకు సాధించడానికి తీసుకోవాల్సిన చర్యలు**

నిస్సందేహంగా, ఈ ప్రగతి ప్రస్థానంలో భారతదేశం కొన్ని సవాళ్లను కూడా ఎదుర్కోవాల్సి ఉంది. వీటిని అధిగమించడం ద్వారానే మూడో ర్యాంకును సుస్థిరం చేసుకోగలం. ఆదాయ అసమానతలు, పేదరికం ఇప్పటికీ ముఖ్యమైన సమస్యలుగా ఉన్నాయి. ఆర్థిక వృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు సమానంగా చేరడం ముఖ్యం. ముఖ్యంగా యువతలో నిరుద్యోగిత ఒక సవాలుగా మిగిలింది. పెరుగుతున్న శ్రామిక శక్తికి తగినన్ని నాణ్యమైన ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉంది. వ్యవసాయ రంగం ఇప్పటికీ తక్కువ ఉత్పాదకత, వాతావరణ మార్పుల ప్రభావం వంటి సమస్యలతో సతమతమవుతోంది. దీన్ని మరింత బలోపేతం చేయాలి. అభివృద్ధి జరుగుతున్నప్పటికీ, పెరుగుతున్న అవసరాలకు తగినట్లుగా మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరచాల్సి ఉంది. ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచుతూ, ద్రవ్యలోటును తగ్గించుకోవడం ఆర్థిక స్థిరత్వానికి కీలకం. అంతేకాకుండా, అధిక జీడీపీ వృద్ధి ఉన్నప్పటికీ, మానవ అభివృద్ధి సూచిక లో భారతదేశం ర్యాంకు మెరుగుపడాల్సిన అవసరం ఉంది. విద్య, ఆరోగ్యం, జీవన ప్రమాణాలలో అసమానతలు కొనసాగుతున్నాయి. సమ్మిళిత వృద్ధి సాధించాలంటే ఈ సూచికలను మెరుగుపరచడం అత్యవసరం. ఆర్థిక వృద్ధి పర్యావరణానికి హాని కలిగించకుండా చూసుకోవడం, పునరుత్పాదక ఇంధన వనరుల వైపు మళ్లడం, వాతావరణ మార్పుల ప్రభావాలను తగ్గించడం వంటి పర్యావరణ పరిరక్షణ అంశాలు కూడా చాలా ముఖ్యం.

**వికసిత భారత్ లక్ష్యం వైపు ప్రయాణం**

ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం అవతరించడం నిస్సందేహంగా ఒక చారిత్రాత్మక ఘట్టం. ఇది దేశం అపారమైన సామర్థ్యానికి, మన ప్రజల అకుంఠిత కృషికి, ప్రభుత్వ విధానాల సానుకూల ప్రభావానికి నిదర్శనం. ఆర్థికంగా బలపడటం ద్వారా, జి20, క్వాడ్, బ్రిక్స్ వంటి అంతర్జాతీయ వేదికలపై మన వాణి మరియు పలుకుబడి పెరుగుతోంది. "విశ్వగురు" పాత్ర పోషించే దిశగా మనం అడుగులు వేస్తున్నాం. స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తయ్యే 2047 నాటికి "వికసిత భారత్" (అభివృద్ధి చెందిన దేశం) గా మారాలనేది మన లక్ష్యం. ఈ ప్రగతిని సమ్మిళితంగా, సుస్థిరంగా మార్చడం, ఎదురవుతున్న సవాళ్లను సమర్థవంతంగా పరిష్కరించడం ద్వారా మాత్రమే భారతదేశం తన పూర్తి సామర్థ్యాన్ని ఆవిష్కరించి, ప్రపంచ యవనికపై ఒక అగ్రగామి శక్తిగా నిలదొక్కుకోగలదు. మనం ఈ సవాళ్లను అధిగమించి, మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించగలమని ఆశిద్దాం. ఇది మనందరి కల, మనందరి కృషి.



**– జనక మోహనరావు దుంగ**
**8247045230**

# తల్లిదండ్రుల సేవ జీవితానికి సార్థకత

భారతదేశం సువిశాలమైన ప్రకృతి అందాలకు, పర్వతాలకు,నదులకు జీవరాసులకు పుట్టినిల్లు. ఎన్నో వైవిధ్యమైన సంస్కృతులకు, సాంప్రదాయాలకు పెట్టింది పేరు భారతదేశం. ప్రపంచ దేశాలు సైతం మన రామాయణ, భాగవత భగవద్గీత గ్రంథాలను ఆదరించి అందులో నిర్లిప్తమైన విలక్షణమైన విషయాలను ఆశ్రయించి ఆచరించారు. వేదాల్లో సైతం ఎన్నో విషయాలు విలువలు ఉండటం మన భారతీయులు చేసుకున్న గొప్ప పుణ్యం.ఎన్నో విభిన్నమైన విశిష్టతలు ఉన్న అతి ప్రధానమైనది జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఆరాధించడం వారిపట్ల పూజ్యనీయ భావన కలిగి ఉండటం. కానీ మారుతున్న వైజ్ఞానికత, అభివృద్ధి చెందుతున్న ఆర్థికస్థితి గతులతో పాటు ప్రతి మనిషి విపరీతమైన ఆలోచనల, ఆశలమందు తల్లిదండ్రులను పూర్తిస్థాయిలో పట్టించుకునే వారు ఉన్నారా అనేది ప్రతి ఒక్కరూ ఆత్మ పరిశీలన చేసుకో వాల్సిన అంశం.ప్రతి మనిషికి ఈ ప్రపంచాన్ని పరిచయం చేసిన మొదటి బడి తల్లిఒడి. అయితే మనకంటూ ఒక గుర్తింపును తీసుకొచ్చి వ్యక్తిత్వ నిర్మాణాన్ని అందించిన చిరునామా నాన్న. ఎన్నో కష్టాలకు, నష్టాలకు ఓర్చి వారి ప్రతి రక్తబొట్టును చెమట చుక్కలుగా మార్చి కన్నవాళ్ళ ఎదుగుదలకు, ఉన్నతికి అనునిత్యం శ్రమించిన అమ్మానాన్నను పట్టించుకుని పట్టెడు అన్నం పెట్టివారి ప్రశాంతతకు బాటలు వేసే కొడుకులు కూతుళ్లు ఎంతమంది ఉన్నారు? మితిమీరిన పోకడాలతో గతితప్పిన ఆలోచనతో తమ తమ ఎదుగుదల మీద ఉన్న శ్రద్ధ తల్లిదండ్రులను ఆదరించే విషయాలపై లేదనేది చాలా వరకు వాస్తవం. తల్లిదండ్రులను అవసరా నికి వాడి పడేసే వస్తువులుగా చూసే రోజుల్లో మనం ఉన్నామనడానికి సిగ్గుపడాల్సిన అవసరం లేకపోలేదు. నేటి సమాజంలో నలుగురు కొడుకులు ఉన్న కుటుంబాలలో తల్లిదండ్రులను సాదుకపు జీవులుగా ఒక్కొక్కరికి నెలచొప్పున ఆలన పాలన చూసుకునే దౌర్భాగ్యం దాపరిం చింది. తల్లిదండ్రులకు వచ్చే పెన్షన్లకు ఆశపడే కొడుకులు ఉండే దుస్థితి కూడా నేడు కళ్ళ ముందు కదలాడుతుంది. బహుళ అంతస్తుల్లో బహుచక్కని ఆనందపు జీవితాన్ని అనుభవించే కొడుకులు అమ్మానాన్నలు మాత్రం వృద్ధాశ్రమాలకు పయనం కడుతున్నారు. నాడు చిన్నతనంలో పిల్లలు చేసే ప్రతి పనికి ఓపికతో ఓర్పుతో కొండంత సహనంతో భరించి అల్లారు ముద్దుగా పెంచి విద్యాబుద్ధులు నేర్పించి సమాజంలో మనకంటూ గౌరవాన్ని, విలువను అందించిన తల్లిదండ్రులను వృద్ధాప్యంలో కానరాకుండా ఉండడం దారుణం. పురాణాల్లో శ్రవణ కుమారుడు లాంటి కొడుకులు కరువై తల్లిదండ్రులు బతికుం డగానే ప్రతిక్షణం మానసికంగా, శారీరకంగా వేధించి బాధపెట్టే కుమారులు లెక్కలేనంత మంది ఉన్నారని చెప్పవచ్చు. జాల్సాలకు, జూదాలకు, మత్తు మదక ద్రవ్యాలకు బానిసలై మానవత్వం మరిచి అమ్మ నాన్నలను కడతెర్చిన నరరూప రాక్షసులు కూడా ఉన్నారంటే ఆశ్చర్యపోనవసరం లేదు.తల్లిదండ్రులు ఎన్నో అవరోధాలను ఎదుర్కొని రెక్కలు ముక్కలు చేసుకుని సంపాదించిన ఆస్తులు కోసం చివరి ఘడియల్లో చూడ కపోగా కనీసం అంత్యాక్రియాలకు దూరంగా ఉన్న దుస్థితి నేటి సమాజంలో ఉంది. తల్లిదండ్రులను ప్రాణం ఉన్నంతవరకు ప్రాణంగా చూసుకునే కొడుకులు కూతుర్లు ఉన్నారు. అలాంటి వాళ్ళను ఆదర్శంగా తీసుకొని తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకోవాలి.

**– వంశీకృష్ణగౌడ్ బండి, రంగయ్యపల్లి రేగొండ జయశంకర్ భూపాలపల్లి జిల్లా**
9550837962

# ఆధునిక భారత రూపశిల్పి పండిట్ నెహ్రూ..

**నేడు "జనహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి"**



ఆధునిక భారత రూపశల్పి, స్వతంత్ర భారత తొలి ప్రధాన మంత్రి, అత్యంత దీర్ఘకాలం పాటు ప్రధానిగా విశేష సేవలు అందించిన జవహర్‌లాల్ నెహ్రూ వ్యక్తిత్వం మహెూన్నతం, ఆయన చూపిన దారి నేటికీ అనుసరణీయం, అభినందనీయం. పిల్లల్ని అమితంగా ప్రేమిస్తూ, నేటి బాలలే రేపటి భావిభారతో పౌరులని నినదించిన నెహ్రూను బాలలు 'చాచా నెహ్రూ'గా ముద్దుగా పిలుచుకుంటారు. బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన నెహ్రూను ప్రజలు 'పండిట్' అంటూ నోరారా పిలుచుకోవడం నేటికీ అలవాటుగా మారింది, తన పేరుకు ముందు ఇంటి పేరు వలె నిలిచింది. అత్యంత మేధావి, రాజనీతిజ్ఞుడు, రచయిత, స్వాతంత్ర్య సమరయోధుడు, పరిపాలనాదక్షుడు, న్యాయవాది, దేశానికి మార్గనిర్దేశనం చేసిన నాయకుడు అయిన జవహర్‌లాల్ నెహ్రూ 14 నవంబర్ 1889 రోజున ప్రయాగ్‌రాజ్‌లోని సంపన్న కాశ్మీరీ కుటుంబంలో జన్మించారు.

**తొమ్మిదేళ్ల పాటు జైలు జీవితం:**

ప్రఖ్యాత న్యాయవాది అయిన తండ్రి మోతీలాల్ నెహ్రూ చొరవతో పాఠశాల విద్యను ఇంట్లోనే ట్యూటర్స్ సహాయంతో పూర్తి చేసి, హారో ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్య అనంతరం కేంబ్రిడ్జ్ ట్రినిటీ కళాశాలలో నేచురల్ సైన్స్‌లో పట్టాను, లండన్ ఇన్నర్ టెంపుల్ కళాశాల నుంచి బారిస్టర్ డిగ్రీని పొందారు. చదువుల తర్వాత ఏడు ఏండ్లు ఇంగ్లాండ్‌లో గడిపిన నెహ్రూ తిరిగి భారత్‌కు చేరారు. 1916లో కమలా కౌల్‌ను వివాహమాడి 1917లో ఏకైక కూతురు ఇందిరా ప్రియదర్శినికి జన్మనిచ్చారు. న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించిన నెహ్రూ ఆ వృత్తిలో ఏకాగ్రతను పెట్టలేక పోయారు. 1916లో తన కన్న 20 ఏండ్లు పెద్దవాడైన గాంధీని మొదటి సారి కలుసుకున్నారు. తొలి కలయికలో గాంధీ మనసును నెహ్రూలు ప్రభావితం చేయలేక పోయినా, తర్వాత స్వతంత్ర ఉద్యామాల్లో ఆయన ప్రియ శిష్యుడిగా, అప్రకటిత వారసుడిగా మారిపోయారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కార్యదర్శిగానే కాకుండా పలు మార్లు దానికి అధ్యక్షుడిగా సేవలు అందించారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా లాంటి పలు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని పలు మార్లు జైలు పాలైన నెహ్రూ జీవితకాలంలో దాదాపు తొమ్మిది ఏండ్ల పాటు, అనగా 3,259 రోజులు జైలులోనే గడిపారు. అల్మోరా జైలులో ఉన్నప్పుడే తన ఆత్మకథను రచించారు. అందరికీ తెలిసిన "డిస్కవరీ ఆఫ్ ఇండియా"తో పాటు "గ్లిమ్‌సెస్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ" అనబడే ప్రఖ్యాత పుస్తకాలను రచించారు.

**ఆధునిక భారత రూపశిల్పి:**

15 ఆగష్టు 1947లో స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత తొలి ప్రధానిగా ఎన్నికై భారతదేశ అభివృద్ధికి గట్టి పునాదులు వేశారు. ప్రపంచ స్థాయి ఐఐటీలు, ఐఐఎంలు, ఏఐఐఎంఎస్ లాంటి పలు ఉన్నత విద్యాసంస్థలను నెలకొల్పారు. శాస్త్రసాంకేతిక విద్య, మహిళా విద్య, ప్రాంతీయ భాషల్లో విద్యాబోధనలు, లౌకిక/సాంస్కృతిక/మానవీయ/నైపుణ్య/వృత్తిపరమైన విద్యలకు ప్రాధాన్యం ఇస్తూ దేశ యువతకు చక్కటి మార్గాన్ని చూపడంలో కృతకృత్యులు అయ్యారు. 15 ఆగష్టు నుంచి తుది శ్వాస విడిచే వరకు, అనగా 27 మే 1964 వరకు దేశ ప్రధానిగా 16 ఏండ్ల 286 రోజుల పాటు దీర్ఘకాలం సేవలు అందించారు. దేశ విభజన సమయంలో మత ప్రాతిపదికన విభజనలు వ్యతిరేకించిన నెహ్రూను లార్డ్ మౌంట్‌బాటెన్ ఒప్పించగలిగారు. 1962లో సరిహద్దు వివాదాల కారణంగా చైనాతో జరిగిన యుద్ధంలో భారత్ ఓటమి పాలుకావడాన్ని జీర్ణించుకోలేక మధనపడుతూ తన ఆరోగ్యాన్ని కూడా కోల్పోయారు మన పండిట్ నెహ్రూ. భారత ప్రజాస్వామ్య పటిష్టత, ముందు చూపు కలిగిన పాలన, సామాజిక న్యాయాలే లక్ష్యాలుగా స్వతంత్ర భారత సమగ్రాభివృద్ధికి గట్టి పునాదులు వేసిన జవహర్‌లాల్ నెహ్రూ జీవితం నేటి యువతకు కూడా దారి దీపంగా నిలుస్తున్నది, దేశం కోసం త్యాగాలు చేయమని నినదిస్తున్నది.

**'నెహ్రూ' పేరును 'గాంధీ'గా మార్చుకున్న వైనం:**

స్వాతంత్ర్యం పొందిన తర్వాత ప్రధానిగా సర్దార్ వల్లబాయ్ పటేల్‌ను నాటి కాంగ్రెస్ కోర్ కమిటీ ఎంపిక చేసినప్పటికీ గాంధీగారి చొరవతో జవహర్‌కు ఆ పదవి దక్కడం ఓ చరిత్రగా మిగిలి పోయింది. దేశ విభజన సమయంలో తన ప్రధాని పదవిని పదిల పరుచుకోవడంలో నిమగ్నమైన నెహ్రూ, దేశం పక్షాన పోరాటం చేయడంలో తగిన చొరవ చూపలేదనే విమర్శలను కూడా ఎదుర్కొన్నారు. దేశ చరిత్రను వక్రీకరించి, అసలైన భారతీయతను తెరమరుగు చేయడానికి కృషి చేశారని కూడా విమర్శలు ఎదుర్కొంటున్నారు. నెహ్రూ పేరును వదిలి గాంధీ పేరును తమ ఇంటి పేరుగా మార్చుకొని, అసలైన గాంధీ వారసులను తెరమరుగు చేయడంలో సఫలం అయ్యారనే విమర్శలను ఎదుర్కొంటున్నారు. మహాత్మా గాంధీని ముందు పెట్టి, ఆయన మన్ననలు పొంది అప్రకటిత గాంధీ వారసుడిగా పేరు తెచ్చుకొన్న నెహ్రూ కాశ్మీర్ వివాద పరిష్కారం, పిఓకె సమస్యలను ఆదిలోనే పరిష్కరించడంలో విఫలం అయ్యారనే అపప్రథను కూడా మూటగట్టుకున్నారు. ఏది ఏమైనా దేశ స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా 3,259 రోజుల పాటు జైలులో గడిపిన నెహ్రూ జీవితం మనకు ఆదర్శం. మేధావి, సంపన్న కుటుంబంలోంచి వచ్చిన నెహ్రూ చూపిన పట్టుదల, ప్రదర్శించిన నాయకత్వ లక్షణాలు అనన్య సామాన్యమే కాదు అనుసరణీయం కూడా. 27 మే 2025 రోజున జవహర్‌లాల్ నెహ్రూ 61వ వర్ధంతిని దరుపుకుంటున్న వేళ ఆయనకు మనస్ఫూర్తిగా నివాళులు అర్పిస్తూ, ఆయన ఆశయసాధనకు మనందరం కృషి చేద్దాం, భవ్యమైన దివ్య భారతాన్ని 2047 నాటికి వికసిత్ భారత్‌గా మార్చడానికి మన కూడా సమిధలు అవుదాం, భరతమాత ఒడిలో ప్రశాంతంగా గడుపుదాం.

**– డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# "శనీశ్వర పూజతో అంతా శుభమే"

**వైశాఖ బహుళ అమావాస్య.... శని జయంతి**

**"నీలాంజన సమాభాసం ! రవిపుత్రం యమాగ్రజం! ఛాయా మార్తాండ సంభూతం ! తం నమామి శనైశ్చరమ్" !**

భారతీయుల జ్యోతిష శాస్త్రం ప్రకారం 'శనీశ్వరుడు', నవగ్రహాలలో ఒక గ్రహం. సూర్యుడు, చంద్రుడు, ఛాయా గ్రహాలైన రాహువు మరియు కేతువులతో కలిపి గ్రహాలు తొమ్మిది. గగన మండలంలో ఉన్న గ్రహాలకు భూమితో సంబంధం ఉంది. కాబట్టి తొమ్మిది గ్రహాల ప్రభావం భూమి మీద, భూమిపై ఉన్న ప్రతి చరాచర జీవుల పైన, నిర్జీవ, ఝడ, నిర్లిప్త వస్తువుల మీద వుంటుంది. నవగ్రహాలలో ఒకటైన శని గ్రహం ఇందుకు బిన్నం కాదు. శని, శనిగ్రహం, శనేశ్వరుడు, శనీశ్వరుడు, అని పలు నామములతో పిలువబడి, గ్రహ రూపంలో పూజింపబడే 'శని' ఒక గ్రహదేవుడు. వారంలో ఏడవవారం శనివారం. శనికి మంద గమనుడు అని కూడా పేరు. శనై: క్రమతీతి అనగా అతినెమ్మదిగా కదిలేవాడు అని అర్థం. ఒకసారి సూర్యుని చుట్టి రావడానికి శనికి 30 సంవత్సరాలు పడుతుంది. శానైస్కర్య, అసిత, సప్తర్చి, క్రూరదృష్ట, క్రూర లోచనుడు, పంగు పాదుడు, గృధ్ర వాహనుడు మొదలైన పేర్లుకూడా ఉన్నాయి. సంఖ్యలలో 'ఎనిమిది' శనికి ప్రీతికరమయిన సంఖ్య. ఛాయదేవికి పుట్టిన సంతానం శనిదేవుడు. ఆయనకు ఛాయాపుత్రుడు అనే పేరు కూడా ఉంది. జీవుల జాతక చక్రాలపైన తన ప్రభావాన్ని ఎలా చూపబోతున్నాడో అని నిరూపించడానికి ఆయన జననం సూర్య గ్రహణములో జరిగింది. దేవతల్లో శని దేవుడికి విశిష్టమైన స్థానముంది. జీవులు చేసిన తప్పులకు ప్రాయశ్చిత్తం కల్పించి, శిక్షించి, ధర్మాన్ని నిలిపే శని భగవానుడు యమ ధర్మరాజుకు అన్న. యముడు మరణానంతరం దండనలు విధిస్తే, శనిదేవుడు వారి వారి కర్మ ఫలములను బట్టి జీవులు బ్రతికి ఉండగానే హింసించి, యాతనలకు గురిచేసి శిక్షిస్తాడు. శనీశ్వరుడు గోచారస్థితి ఫలితంగా ఏలినాటి శని, అష్టమ శని, అర్ధాష్టమ శని, ప్రభావం పడితే అనేక ఇబ్బందులను కలిగిస్తాడు. హిందూ క్యాలెండర్ ప్రకారం వైశాఖ చతుర్దశి అనంతరం వచ్చే అమావాస్య రోజు శని జయంతి జరుపు కుంటారు. సూర్యదేవుని కుమారుడైన శని.. జ్యోతిష శాస్త్రం ప్రకారం మానవుల జీవితంపై తీవ్ర ప్రభావం చూపిస్తాడు. శనీశ్వరుడిని భక్తి శ్రద్ధలతో కొలిచి ఆయన అనుగ్రహం పొందితే కష్టాలు దూరమై.. అదృష్టం కలిసి వస్తుంది. దుష్టశక్తుల నుంచి మనల్ని మనం కాపాడు కోవడానికి శని దేవున్ని ప్రసన్నం చేసుకోవాలి. అంటే తైలాభిషేకం చేసి శాంతి పూజలు నిర్వహించాలి. బ్రహ్మ వైవర్త పురాణం ప్రకారం, పార్వతీ దేవి, నలుగు పిండి బొమ్మకు ప్రాణం పోసినప్పుడు, వినాయకుడు జన్మించాడు. సకల దేవతలు, నవగ్రహాలు ఆ బాల వినాయకుడిని చూడటానికి వచ్చారు. ఆ ముగ్ధ మోహన బాలుడిని అక్కడకు విచ్చేసిన దేవతలు, మునులు




కనులార చూసి, దీవెనలు అందించి, పార్వతీ దేవికి మోదం కలిగించారు. శని భగవానుడు మాత్రం తల ఎత్తి ఆ బాలుని చూడలేదు. అందుకు పార్వతీదేవి కినుక వహించి, తన బిడ్డను చూడమని శనిని ఆదేశించింది. అయినా శని తన దృష్టి, ఆ బాల గణపతి పై సారించలేదు. తన దృష్టి పడితే ఎవరికైనా కష్టాలు తప్పవని ఎంత నచ్చచెప్పినా, మాతృ గర్వంతో శనీశ్వరుడి సదుద్దేశం తెలుసుకో లేక, పార్వతీ దేవి తన కుమారుని చూడమని పదే పదే శనిని ఆదేశించింది. శని తల ఎత్తి చూసిన కారణంగా బాల గణపతి మానవ రూపంలో ఉండే తలను కోల్పోయినాడని బ్రహ్మ వైవర్త తదితరాలు తెలుపు తున్నాయి. శని భగవానుని జన్మ వృత్తాంతం విన్న విక్రమాదిత్యుడు ఆయనను పరిహాసమాడాడట! ఆ పరిహాసాన్ని విన్న శని కోపగ్రస్తుడై విక్రమాదిత్యుని శపించాడట. శనిని కించపరిచే విధంగా మాటలాడి, అవమానించి నందుకు ఫలితంగా విక్రమాదిత్యుడు అనేక కష్టాలు అనుభవించాడు. రాజ్యాన్ని పోగొట్టు కున్నాడు, చేయని దొంగతనపు నింద మోపబడి, పొరుగు రాజుచే కాళ్ళు, చేతులు నరికివేయ బడ్డాడు. చివరికి, విసిగి వేసారి పోయి, బాధలు ఏమాత్రం భరించే ఓపికలేక, నిర్వీర్యుడై, భ్రష్టుడై, చేసేదిలేక, తనను కనికరింపమని శనిదేవుని అత్యంత శ్రద్ధతో, ఆర్తితో, భక్తితో ప్రార్థించగా, విక్రమాదిత్యుని భక్తికి సంతృప్తి చెందిన శనీశ్వరుడు తిరిగి అతని పూర్వ వైభవం ప్రాప్తింప చేసాడు. శని దశ దుష్ప్రభావాలతో బాధపడే వారు, భక్తితో శని దేవునికి నూనె సమర్పిస్తే చెడు ఫలితాలు పోతాయని విశ్వాసం. శని దేవతను ప్రతిబింబించే నల్ల వస్తువులను... నల్ల ధాన్యాలు, నల్ల మినపప్పు, నల్ల నూనెలు, నల్ల ఆవులు, నల్ల బట్టలు, మొదలైనవి దానం చేస్తే చెడు ప్రభావాలు తొలగి పోతాయి. చీమలకు బెల్లాన్ని ఆహారంగా ఇస్తే శని సంతుష్టుడై ఉంటాడు. శని స్తోత్రాన్ని నిత్యం పఠిస్తే భగవంతుడి ఆశీర్వాదాలు పొందుతారు. జీవితంలో క్లిష్టమైన పరిస్థితులు ఎదుర్కొంటోన్న సమయంలో సూర్య దేవుడి కుమారుడైన, శని దేవుడికి పూజ చేస్తే మంచి ఫలితాలుంటాయి. శనివారం ఉపవాసం ఉండి, శనీశ్వరుడి అనుగ్రహం పొందితే అదృష్టం కలిసి వస్తుంది. శని మనిషి చేసిన చెడు కర్మ ఫలితాన్ని తొలగిస్తాడు. జాతక రీత్యా శని పన్నెండవ ఇంట, ఒకటవ ఇంట, రెండవ ఇంట సంచరిస్తున్నప్పుడు, దానిని "ఏలినాటి శని" లేదా "సాడే సాతి" అంటారు. అయితే ఈ సమయంలో శని ఇచ్చే ఫలితం తాత్కాలికంగా చెడు అనిపించినా, అది ఆ వ్యక్తి భవిష్యత్తుకు ఎంతో సహాయ కారిగా ఉంటుంది. పూర్వ జన్మలో చేసిన పాపాల ప్రయత్నాన్ని కష్టాల రూపంలో శని ఈ సమయంలో తొలగిస్తాడు. తద్వారా ఆ వ్యక్తి కి మంచి భవిష్యత్తు కలుగుతుంది. మనం ఎంత కష్టం చేస్తే శని అంతా సంతృప్తి చెందుతాడు. కాబట్టి జాతకంలో కానీ, గోచారంలో కానీ, శని అనుకూలంగా లేని వ్యక్తులు శారీరకంగా కష్ట పడటం, అంటే ఇతరులకు సహాయం చేయడం మొదలైనవి చేస్తే ఆ చెడు ఫలితం తగ్గిపోయి శుభ ఫలితాలను శని ఇస్తాడు.

**– రామకిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# విజయసాయి అమ్ముడుపోయాడు..

- సంచలన వీడియో విడుదల చేసిన వైసీపీ
- టీడీపీ నేత జనార్ధన్‌తో రహస్యంగా సమావేశమైనట్లు ఆరోపణలు
- ఇది నమ్మక ద్రోహం కాదా.. అంటూ ప్రశ్నలు



**అమరావతి, (నినాదం న్యూస్):** విజయసాయిరెడ్డి.. చంద్రబాబుకు అమ్ముడుపోయాడంటూ అనడానికి ఆధారాలు ఇవిగో.. అంటూ ఓ సంచనల వీడియోను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విడుదల చేసింది. విజయసాయిరెడ్డి అమ్ముడు పోయాడ నడానికి ఇదే పక్కా ఆధారాలు అంటూ తన ట్విట్టర్ ఖాతాలో పేర్కొంది. మద్యం కుంభకోణంపై సీఐడీ విచారణకు కొన్ని గంటల ముందు రహస్య సమావేశం జరిగిందంటూ, తాడేపల్లి పార్క్ విల్లాలో విల్లా నెం 27కు సాయంత్రం 5:49కు విజయసాయిరెడ్డి, 13 నిమిషాల తర్వాత అదే విల్లాకు చంద్రబాబు నమ్మిన బంటు టీడీ జనార్ధన్ వచ్చారని తెలిపింది. అక్కడే 45 నిమిషాల పాటు రహస్య మంతనాలు సాగించినట్లు ఆ పార్టీ తెలిపింది. సీఐడీ విచారణ ముగిసిన వెంటనే మీడియా ముందు విజయసాయిపై వైయస్ జగన్‌పై విమర్శలు చేశారని పేర్కొంది. వైయస్ జగన్ నమ్మి, దగ్గర పెట్టుకుని, పార్టీలో క్రియాశీలక పదవులతో పాటు రాజ్యసభకు పంపించి గౌరవిస్తే ఇంకా మూడేళ్ల పదవీ కాలం ఉన్నా చంద్రబాబుకు మేలు చేసేందుకు విజయసాయిరెడ్డి రాజీనామా చేశారని మరోసారి ఆరోపణలు చేసింది. ఇది నమ్మక ద్రోహం కాదా అని పేర్కొంది. ఇప్పుడు ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. చీకటి మాటున దాగున్న నిజం.. రెండు గంటలకు బ్రేకింగ్ అంటూ ఆ పార్టీ ట్విట్టర్ అకౌంట్లో కొద్ది సేపటి కిందట ఓ పోస్టు చేశారు. ఆ తర్వాత పరిశోధనాత్మక కథనం అంటూ ఈ వీడియో ను విడుదల చేశారు. రెండు రోజుల కిందట మాజీ సీఎం జగన్.. విజయసాయిపై చేసిన ఆరోపణల వీడియోను కూడా దీనికి జత చేశారు. అందులో విజయసాయి చంద్రబాబుకు అమ్ముడుపోయాంటూ జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. టీడీపీ కీలక నేతలో భేటీ అవడం ఇందుకు నిదర్శనం అంటూ వైసీపీ ఇప్పుడు వీడియోను విడుదల చేసింది. ఏపీలో లిక్కర్ స్కాం.. వైసీపీ పనిచేసిన కీలక నేతల మధ్య నిప్పు రాజేస్తోంది. ఈ కేసుకు సంబంధించి విజయసాయిరెడ్డిని సాక్షిగా విచారణకు పిలిపించారు. ఆ తర్వాత ఆయన జగన్‌పై పలు ఆరోపణలు చేస్తూ వచ్చారు. రెండు రోజుల కిందట జగన్ చేసిన వ్యాఖ్యలకు విజయసాయి రిప్లై ఇవ్వలేదు. పైగా సోషల్ మీడియాలో ఇచ్చిన ప్రకటన కూడా తనది కాదంటూ ఆయన పేర్కొ న్నారు. ఈ క్రమంలో వైసీపీ ఓ వీడియో విడుదల చేయడం సంచలనం రేకెత్తింది. ఇప్పటికైనా జగన్ చేసిన ఆరోపణలకు ఆయన స్పందిస్తారో లేదో చూడాలి.

## ‘ఉగ్రవాదాన్ని సహించేది లేదు’..

- పురందేశ్వరి సంచలన వ్యాఖ్యలు



**అమరావతి, (నినాదం న్యూస్):** ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో భారత్ సహించబోదని రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేశారు. ఉగ్రవాదంతో అంటకాగుతూ భారత్ పై విషం చిమ్ముతున్న పాకిస్తాన్ దుర్నీతిని అంతర్జాతీయ వేదికపై ఎండగట్టేందుకు ఏడు అఖిల బృందాలలో కేంద్రం కమిటీ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎంపీ పురందేశ్వరి ప్రాతినిధ్యం వహిస్తున్న బృందం ఆదివారం పారిస్‌కి బయలుదేరి వెళ్ళింది. ఉదయం 11 గంటలకు ఢిల్లీ నుంచి బయలుదేరిన ఈ బృందం దుబాయ్ మీదుగా రాత్రికి పారిస్ కి చేరుకోనుంది. ఫ్రాన్స్, యుకె, ఈయూ,ఇటలీ ,డెన్మార్క్, జర్మనీ, దేశాలలో పర్యటించి జూన్ 8వ తేదీన భారత్ కి రానున్న ఈ బృందానికి బీజేపీ సీనియర్ నేత, ఎంపీ రవిశంకర్ ప్రసాద్ నాయకత్వం వహిస్తున్నారు. పహల్గాంలో పాకిస్తాన్ ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోవడం, అందుకు ప్రతిగా భారత్ చేపట్టిన ‘ఆపరేషన్ సిందూర్’, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉగ్రవాదం గురించి ఈ బృందం వివరిస్తుంది. ఈ బృందంలో పురందేశ్వరితో పాటు బీజేపీ ఎంపీ సామిక్ భట్టాచార్య, శివసేన ఎంపీ ప్రియాంక చతుర్వేది, కాంగ్రెస్ ఎంపీ డా. అమర్ సింగ్, నామినేటెడ్ ఎంపీ గులాం అలీ ఖటాన, ఎంజే అక్బర్, పంకజ్ శరన్ ఉన్నారు.

## తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ..



**తిరుమల, (నినాదం న్యూస్):** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. స్వామివారిని ఆదివారం ప్రముఖులు దర్శించుకున్నారు. ఏపీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ , గాయని స్మిత, టీమ్ ఇండియా ఫీల్డింగ్ మాజీ కోచ్ దిలీప్‌తో పాటు పలువురు శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయి శిలాతోరణం వరకు క్యూలైన్లో నిలబడ్డారు. నిన్న స్వామివారిని 90,211 మంది భక్తులు దర్శించుకోగా 43,346 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల హుండీకి రూ. 3.11 కోట్లు ఆదాయం వచ్చిందని టీటీడీ అధికారులు వెల్లడించారు.

## నేటినుండి వర్షాలే వర్షాలు..



**అమరావతి, (నినాదం న్యూస్):** బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనావేసింది.. దీంతోపాటు ద్రోణి అలాగే.. రుతు పవనాల ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది. వచ్చే మూడు రోజులు ఆంధ్రప్రదేశ్ లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది.. అమరావతి వాతావరణ కేంద్రం ప్రకటన ప్రకారం.. నైరుతి రుతుపవనాలు ఈరోజు, మే 25, 2025న పశ్చిమ మధ్య – తూర్పు మధ్య అరేబియా సముద్రంలోని మరికొన్ని ప్రాంతాలు, కర్ణాటకలోని మరికొన్ని ప్రాంతాలు, మొత్తం గోవా, మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలు, పశ్చిమ మధ్య, ఉత్తర బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాలు, మిజోరాంలోని మరికొన్ని ప్రాంతాలు, మణిపూర్ – నాగాలాండ్‌లోని కొన్ని ప్రాంతాలకు విస్తరించాయి. రాబోయే 3 రోజుల్లో మధ్య అరేబియా సముద్రంలోని మరికొన్ని ప్రాంతాలు, ముంబైతో సహా మహారాష్ట్రలోని మరికొన్ని ప్రాంతాలు, బెంగళూరుతో సహా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలు, తమిళనాడులోని మిగిలిన ప్రాంతాలు, పశ్చిమ మధ్య – ఉత్తర బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాలలోని మరికొన్ని ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలు మరింత ముందుకు సాగడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. ఒక ద్రోణి తూర్పు మధ్య అరేబియా సముద్రం నుండి ఉత్తర ఒడిశా వరకు, మధ్య మహారాష్ట్ర, ఉత్తర తెలంగాణ, దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా, సగటు సముద్ర మట్టానికి 1.5 మరియు 4.6 కి.మీ మధ్య దక్షిణ దిశగా ఎత్తులో విస్తరించి ఉంది. మే 27వ తేదీ నాటికి పశ్చిమ మధ్య –దానికి ఆనుకుని ఉన్న ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడన ప్రాంతం ఏర్పడే అవకాశం ఉంది. ఆంధ్ర ప్రదేశ్ – యానంలో దిగువ ట్రోపో ఆవరణములో నైరుతి, పశ్చిమ గాలులు వీస్తున్నాయి.

**వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు :**

**ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ యానాం ..**

ఆదివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 40 –50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. సోమవారం, మంగళవారం భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 40 –50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

**దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ :–**

ఆదివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 40 –50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. సోమవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు –బలమైన ఈదురు గాలులు గంటకు 40 –50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.మంగళవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 50 –60 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

**రాయలసీమ:–**

ఆదివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 40 –50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. సోమవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 40 –50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. మంగళవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 50 –60 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

## మహానాడుకు.. ముస్తాబు

- చివరి దశకు చేరుకున్న మహానాడు ఏర్పాట్లు
- 13 కమిటీల ఆధ్వర్యంలో శరవేగంగా పనులు
- 29న ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ



**అమరావతి, (నినాదం న్యూస్):** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు పనులు చివరి దశకు చేరుకున్నాయి. వైఎస్ఆర్ కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం చింతకొమ్మదిన్నె మండల పరిధిలోని పబ్బాపురం సమీపంలో 27, 28, 29న ఈ పసుపు పండుగ నిర్మించనున్నారు. ఇందుకోసం ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి. వందలాదమంది కార్మికులు 145 ఎకరాల సువిశాల ప్రాగంణంలో రేయిపగళ్లు శ్రమించి ఏర్పాట్లు చేస్తున్నారు. మహా నాడు ఏర్పాట్లకు సంబంధించిన డ్రోన్ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 27, 28వ తేదీల్లో నిర్వహించనున్న ప్రతినిధుల సభకు 23 వేల మందిని ఆహ్వానించారు. మొదటి రెండ్రోజులు రాయలసీమ అభివృద్ధి, రాష్ట్ర సమస్యలపై చర్చించి తీర్మానాలను ఆమోదించనున్నారు. 29వ తేదీన జరిగే భారీ బహిరంగ సభకు ఐదు లక్షలమంది హాజరు అవుతారని అంచనా వేస్తున్నారు. రేపు సాయంత్రానికి పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు,జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కడపకు చేరుకోనున్నారు. కడప విమానాశ్రయం నుంచి మహానాడు ప్రాంగణానికి చేరుకునే మార్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్‌కు కటౌట్లు భారీగా ఏర్పాటు చేశారు. పార్టీ శ్రేణులకు ఘనంగా ఆతిథ్యం ఇవ్వడానికి వివిధ వంటకాల తయారీకి సన్నాహాలు జరుగుతున్నాయి.

**అన్ని జిల్లాల్లో మినీ మహానాడు**

ఇప్పటికే ఏపీలోని అన్ని జిల్లాలలో మినీ మహానాడులు నిర్వహించి కార్యకర్తలను సమాయత్తం చేస్తున్నారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు, నేతలు పాల్గొని మహానాడు విజయవంతానికి కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. విదేశాల్లో సైతం మినీ మహానాడు నిర్వహిచడం విశేషం. జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌లో టీడీపీ ఎన్నారై విభాగం ఆధ్వర్యంలో మినీ మహానాడు ఘనంగా నిర్వహించారు.

## త్వరలో జైలుకు జగన్, అవినాష్‌రెడ్డి

- టీడీపీ నేత సంచలన జోస్యం



**కడప, (నినాదం న్యూస్):** వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి, కడప ఎంపీ అవినాశ్‌రెడ్డి జైలుకు వెళ్తారని టీడీపీ నేత బీటెక్ రవి అన్నారు. కడపలో జరుగుతున్న టీడీపీ మహానాడు ఏర్పాట్లను ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ వచ్చే మహానాడు నాటికి వైసీపీ నేతలు జైలుకు వెళ్లడం ఖాయమని జోస్యం చెప్పారు. అటు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ జగన్ హయాంలో అవినీతి, ఫ్యాక్షన్, హత్యా రాజకీయాలు జరిగాయని, తప్పు చేసిన ఎవరిని వదిలిపెట్టేది లేదన్నారు. పిన్నెల్లి హత్యా రాజకీయాలు ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. మాచర్ల టీడీపీ నేతల హత్య హంతకులను వదిలిపెట్టబోమని పల్లా శ్రీనివాసరావుహెచ్చరించారు.

## ఇకనుంచి శ్రీవారి సేవలు విశ్వవ్యాప్తం..






- సీఎం చంద్రబాబు ఆదేశాలతో టీటీడీ కీలక నిర్ణయం..

**తిరుమల, (నినాదం న్యూస్):** కలియుగ వైకుంఠం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సేవను విశ్వవ్యాప్తం చేసేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కార్యాచరణ సిద్ధం చేస్తోంది. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు చర్యలు చేపట్టింది. టిటిడిలో శ్రీవారి సేవను విశ్వవ్యాప్తం చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేసేందుకు టిటిడి ఈవో జె శ్యామల రావు అధ్యక్షతన కీలక సమావేశం జరిగింది. టిటిడి పరిపాలనా భవనంలోని ఈవో ఛాంబర్ లో అదనపు ఈవో వెంకయ్య చౌదరి పాల్గొన్న సమావేశంలో 14 దేశాలకు చెందిన వివిధ రంగాల ఎన్ఆర్ఐలు వర్చువల్ గా హాజరయ్యారు.. ఈ సందర్భంగా కీలక చర్చ జరిగింది. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామికి సేవ చేసేందుకు భక్తులు పలు రాష్ట్రాల నుంచి స్వచ్ఛందంగా వస్తున్నారన్న ఈఓ తెలిపారు. దేశంలోని కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పలు రాష్ట్రాల నుంచి శ్రీవారి సేవకులు తిరుమలకు వచ్చి సేవలు అందిస్తున్నారని వివరించారు. ఇప్పుడు ఈ సేవల్లో పాల్గొనేందుకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులకు అవకాశం ఇవ్వాలని టీటీడీ నిర్ణయించిందని.. ఈవో తెలిపారు. వివిధ రంగాలలో నిపుణులైన ఎన్ఆర్ఐ లు స్వచ్ఛందంగా సేవలు అందించేందుకు ముందుకు వస్తున్నారని పేర్కొంది. టిటిడిలోని వివిధ విభాగాలలో దేశవ్యాప్తంగా శ్రీవారి సేవకులు అందిస్తున్నారని, వారి సేవలను విస్తరించేందుకు ప్రణాళికలు చేస్తున్నామన్నా ఈఓ.. ఇప్పటికే అమెరికా తదితర దేశాలలో శ్రీనివాస కల్యాణాలు పెద్ద ఎత్తున నిర్వహించేందుకు సహకరిస్తున్నారని తెలిపారు.తాజాగా శ్రీవారి సేవలో తీసుకొస్తున్న సంస్కరణలలో భాగంగా టిటిడి ఈ నిర్ణయాన్ని తీసుకుంది. వైద్యం, ఐటీ, ఇంజనీరింగ్, ప్లానింగ్, వాటర్ మేనేజ్మెంట్, ఫుడ్ టెక్నాలజీ, ఆర్కిటెక్చర్, టౌన్ ప్లానింగ్ తదితర విభాగాలలో సేవలు అందించేందుకు ఎన్.ఆర్.ఐలు ముందుకు వస్తున్నారన్నారని టీటీడీ పేర్కొంది. ఎన్.ఆర్.ఐల నైపుణ్యం ఆధారంగా వారి సేవలను టిటిడిలో అమలు చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించింది. వైద్య రంగానికి చెందిన వివిధ విభాగాల వైద్యులతో పాటు వివిధ రంగాల నిపుణులు సేవలు అందించేందుకు ముందుకు వచ్చారని ఈవో శ్యామల రావు తెలిపారు. ఇక NRI లు కూడా శ్రీవారి సేవకుల సేవలను విశ్వవ్యాప్తం చేసేందుకు టిటిడి ముందుకు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

ఇలాంటి అవకాశం స్వామి వారు కల్పించిన మహద్భాగ్యమని హర్షం వ్యక్తం చేశారు ఎన్ఆర్ఐ ప్రతినిధులు. వర్చువల్ గా జరిగిన ఈ సమావేశంలో జర్మనీ నుంచి సూర్యప్రకాశ్, డా. శివశంకర్, ఐర్లాండ్ నుంచి సంతోష్ పల్లె, రమేశ్ గుమ్మడవల్లి, యూకె నుంచి లోకనాథం, విజయ్ కుమార్, అరుణ్ ముమ్మలనేని, శివరామ్ రెడ్డి, విజయ్ కుమార్, డా. అనిల్ కుమార్, డా. అనిల్ కుమార్, రీతు, నెదర్లాండ్ నుంచి శివరామ్, ఫ్రాన్స్ నుంచి కన్నెవిరనె, పోలెండ్ ఐర్లాండ్ నుండి సంతోష్, చంద్ర అక్కల, స్వీడన్ నుంచి రమణకుమార్ రంగా, స్విట్జర్లాండ్ నుంచి అమర్ కవి, అమెరికా నుంచి రఘువీర్ బందార్, హర్షిత, USA నుంచి అమరనాథ్, డెన్మార్క్ నుంచి రామ్ దాస్, మారిషష్ శ్రీలంక నుండి విక్కీ తురాయ్యా, దుబాయ్ నుంచి విక్రమ్ యూకే నుండి డాక్టర్ స్కాటర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## రాజమండ్రి టీడీపీలో పెను సంచలనం..


- ఒక్కసారిగా బద్దలైన అంతర్యుద్ధం



**రాజమండ్రి, (నినాదం న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి టీడీపీలో ఓ సంచలన ఘటన జరిగింది. చాలా రోజులుగా జరుగుతున్న అంతర్యుద్ధం ఈరోజు బహిరంగంగా బయటపడింది. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుపై సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మధ్య ఉన్న విభేదాలు బహిర్గతం అయ్యాయి. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చేసిన వ్యాఖ్యలతో బుచ్చయ్య చౌదరి ఫైర్ అయ్యారు.. తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు తన ఘనతేనని ఆదిరెడ్డి చెప్పుకోవడంతో ఆయన మండిపడ్డారు. తెలుగు విశ్వవిద్యాలయంకు భూముల కేటాయింపులో తాను కూడా భాగస్వామిని అని గుర్తు చేశారు. 1985లోనే నందమూరి తారక రామారావు స్వయంగా ఆ విశ్వవిద్యాలయాన్ని స్థాపించారని చెప్పారు. అయితే యూనివర్సిటీ ఏర్పాటుకు కావాల్సిన ప్రణాళికలు సైతం ఎన్టీఆరే రచించారని, కానీ భూముల కేటాయింపులో తానూ కీలక పాత్ర పోషించానని చెప్పారు. అంతేకాదు రాష్ట్ర విభజన తర్వాత 2014–2019 మధ్య కాలంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబుతో చాలా సార్లు చర్చించి తెలుగు విశ్వవిద్యాలయం రాష్ట్రానికి రావడానికి తాను చాలా కృషి చేశానని చెప్పారు. తన చరిత్ర తెలియకుండానే కొందరు మాట్లాడుతున్న తీరు చూస్తుంటే.. ఎవరో కన్న బిడ్డకు తండ్రిని తానే చెప్పుకున్న సామెత గుర్తొస్తోందని విమర్శించారు. రాజమండ్రి అభివృద్ధిలోనూ తన పాత్ర చాలా ఎక్కువగా ఉందని, ఎవరూ ఖండించలేరన్నారు. గత ఏడాది కాలంలో రాజమండ్రిలో ఏం అభివృద్ధి జరిగిందని, ఫ్లెక్సీలు కట్టుకుని, డబ్బాలు కొట్టుకుంటున్నారని బుచ్చయ్య చౌదరి ఎద్దేవా చేశారు.

## మన్‌కీ బాత్‌లో.. యోగాంధ్ర..


- కృతజ్ఞతలు తెలిపిన చంద్రబాబు



**అమరావతి, (నినాదం న్యూస్):** ఆదివారం జరిగిన మన్‌కీ బాత్‌లో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రత్యేకంగా ఏపీలో జరగనున్న యోగా డే గురించి ప్రస్తావించారు. జూన్ 21న విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం మహాసంభరానికి ఎదురు చూస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మనం కలిసికలసి ఈ ఉత్సవాన్ని జరుపుకుందాం అని పిలుపునిచ్చారు. నాకు ఈసారి విశాఖపట్నంలో యోగా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనే అవకాశం లభిస్తోందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ఇప్పుడు నెల కన్నా తక్కువ సమయం ఉందని, మీరు ఇప్పటికీ యోగా చెయ్యకుండా ఉండి ఉంటే, ఇప్పటికైనా మొదలు పెట్టాలని ఆయన సూచించారు. 2015,జూన్ 21 వ తేదీన యోగా దినోత్సవం మొదలైనప్పటి నుంచీ యోగా కి ఆకర్షణ పెరిగిందన్నారు. ఈసారి కూడా యోగా దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ప్రజలలో ఉత్సాహం, ఉల్లాసము కనిపిస్తున్నాయని అన్నారు. ప్రధాని మన్‌కీబాత్‌లో యోగా అంశాన్ని ప్రస్తావించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్స్‌ఖాతాలో స్పందించారు. యోంగాధ్రను ప్రస్తావించినందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఈ సంక ల్పం కోసం ఐక్యంగా ముందుకు సాగుతున్నారని ఆయన పేర్కొన్నారు. జూన్ 21 వరకు నెల రోజుల పాటు, రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా 100 పర్యాటక ప్రదేశాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నామని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా అనేక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశామన్నారు. యోగాను మన దైనందిన జీవనశైలిలో భాగంగా మార్చే దిశగా ముందడుగు వేస్తున్నామని సీఎం తెలిపారు.

## తిరుమలలో నమాజ్ కలకలం..

- టీటీడీ ఈవో కీలక విషయాలు వెల్లడి



**తిరుమల, (నినాదం న్యూస్):** ఇటీవల తిరుమలలో ఓ వ్యక్తి నమాజ్ చేయడం తీవ్ర కలకలం రేపింది. తిరుమల కళ్యాణ్ వేదిక వద్ద మధ్యాహ్నం ఓ వ్యక్తి నమాజ్ చేసి.. అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే టీటీడీ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఈ క్రమంలో టీటీడీ సిబ్బంది సీసీటీవీ ఫుటేజ్ చూడటంతో దృశ్యాలు బయటపడ్డాయి. అయితే.. తిరుమలలో అన్యమత ప్రచారం చేయకూడదనే నిబంధనలు ఉన్న అతిక్రమించడం పై పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన పై తాజాగా టీటీడీ ఈవో స్థానిక అన్నమయ్య భవన్‌లో మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. తిరుమలలోని కళ్యాణ వేదికలో ఓ ముస్లిం వ్యక్తి నమాజు చేసిన ఘటనకు సంబంధించిన పోలీసుల దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడైనట్లు టీటీడీ ఈవో జె.శ్యామలరావు తెలిపారు. కొందరి ప్రోద్బలంతోనే సదరు వ్యక్తి కళ్యాణ వేదికలో నమాజు చేసినట్లు తేలిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సదరు నిందితుడిపై దేవాదాయ శాఖ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

## పవన్‌కళ్యాణ్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన రాజేంద్రప్రసాద్..

- నా అనుమానం ఇదేనంటూ..

### అసలు విషయం బయటపెట్టిన నటుడు

**విశాఖపట్నం, (నినాదం న్యూస్):** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సినిమా ఇండస్ట్రీపై అలకబూనాడు. ఏడాది అయిపోయినా సరే మర్యాదపూర్వకంగా సీఎం చంద్రబాబు నాయుడును కలవలేదని నోట్ రిలీజ్ చేశాడు. తామేమో సినిమా పరిశ్రమను అభివృద్ధి చేయాలని చూస్తుంటే.. కనీస గౌరవం ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశాడు. టికెట్ రేట్ల గురించి మాత్రమే కలుస్తరని రాసుకొచ్చాడు. అయితే ఈ విషయంలో చాలా మంది చాలా రకాలుగా స్పందిస్తున్నారు. కొందరు పవన్‌కు సపోర్ట్ చేస్తుంటే ఇంకొందరు మాత్రం ఆయన అధికారంలోకి రాకముందు ఇచ్చిన స్పీచ్‌ను వైరల్ చేస్తున్నారు. అసలు సీఎం ఎవ్వరు? ఎందుకు కలవాలి? అని ప్రశ్నించిన వీడియోను చూపిస్తూ దీని గురించి ఏమంటారని అడుగుతున్నారు. ఇక ఈ విషయంపై సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ‘సినిమా ఇండస్ట్రీ అంటే కళాకారులు అని.. నా అనుమానం ఏంటంటే అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే సీఎంను ఎందుకు కలవాలి? అసలు ఆ అవసరం ఏంటి?’ అని ప్రశ్నించారు. అది అలా అడగు.. స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చావని కొందరు అంటుంటే… ఇది ఓల్డ్ వీడియో అని ఇంకొందరు కామెంట్ చేస్తున్నారు. గతంలో పవన్ స్టేట్మెంట్స్.. ఇప్పటి స్టాండ్ గురించి కంపెయిర్ చేస్తున్నారు.

# మళ్లీ ట్రాఫిక్ జామ్

- ప్రధాన రహదారిపై నిలుపుతున్న ఇసుక లారీలు
- పోలీస్ ఆదేశాలను తుంగలో తొక్కిన ఇసుక లారీ యజమానులు





**మణుగూరు, మే 25 (నినాదం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం నుంచి వరంగల్ వెళ్ళు ప్రధాన రహదారిపై లారీలు నిలిపివేతో, నాలుగు గంటల ట్రాఫిక్ జామ్ అని వార్తతో స్పందించిన పోలీసులు లారీ ఓనర్లతో బొగ్గు టిప్పర్లు ఓనర్లతో సమావేశం నిర్వహించి ఎన్ని హెచ్చరికలు చేసినా కుక్క తోకవంకరగానే ఉండిపోయింది. ఆదివారం మణుగూరు నుంచి వరంగల్ వెళ్లే ప్రధాన రహదారిపై విజయనగరం వద్ద సుమారు ఒక 200 లారీలు రోడ్డుపై నిలిపివేయడంతో మరల నాలుగు కిలోమీటర్ల వరకు ట్రాఫిక్ జామ్ అయింది. ఇసుక కోరి నుంచి తరలించే ఇసుక లారీలు డ్రైవర్లుఇష్టానుసారంగా వ్యవహరించడంతో ట్రాఫిక్ సమస్య రోజురోజుకీ పెద్ద సమస్యగా పరిమిస్తుంది. పోలీసులు సైతం ఈ లారీలను నివారించేందుకు తలలు పట్టుకుంటున్నారు. ఇసుక కోరి గుత్తేదారులంతారాజకీయ పార్టీలలో ఉంటూ ప్రభుత్వ నిబంధనలను, పోలీసు నిబంధనలను లెక్కచేయడం లేదని వాదన ప్రజల్లో బలంగా వినిపిస్తుంది. నిన్నటి రోజు మణుగూరు పోలీస్ స్టేషన్లో డీఎస్పి రవీంద్రారెడ్డిసమావేశంలో ఇసుక లారీలు రోడ్డు మీద నిలుపువేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఇసుకని గోదావరి నుంచి తరలించే రహదారిలో దుమ్మి ధూళి లేకుండా ఎప్పటికప్పుడు నీళ్లను స్ప్రే చేస్తూ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా సంబంధిత శాఖ టీఎంఎండిసి అధికారులు వాలంటరీని నియమించుకోవాలని పోలీసులు హెచ్చరించిన పోలీసుల ఆదేశాలను పెడచెవిన పెట్టేసారు. తెల్లవారి అనగా ఆదివారం రోజు కూడా భారీ ఎత్తులో ట్రాఫిక్ జామ్ అవ్వడంతో మణుగూరు నుంచి ఎటునాగారం మంగపేట వరంగల్ వెళ్లి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎవరిని అనుకున్నా తమ పని తామే అని వ్యవహరిస్తున్న ఇసుక కోరి యజమానులు మొండి వైఖరి వహించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోలీసులు చూపించిన ఒక్క నిబంధనను కూడా పాటించకుండా ఇసుకను యధాతధంగా హైదరాబాద్ వరంగల్ ప్రాంతాలకు తరలిస్తున్నారు. గోదావరి నదిలోకి యంత్రాలు వెళ్లకూడదని నిబంధనలు ఉన్న పెద్దపెద్ద యంత్రాలతో నది మధ్యలో నుంచి డైరెక్ట్ గా లారీలకు యంత్రాల ద్వారా ఇసుకను లోడ్ చేస్తూ బహిరంగనే తరలిస్తున్నారు. వీళ్ళకి ప్రభుత్వ నిబంధనలు గాని పోలీసులు హెచ్చరికలు గాని ఇసుక కోరి యజమానులు లెక్కచేయడం లేదని వాదన ప్రజల్లో బలంగా వినిపిస్తుంది. ఇసుక లారీలు తిరిగే రహదారులన్ని ధ్వంసం అయిపోతున్నాయి, కోట్ల రూపాయల ఇసుకను అక్రమంగా సుదీర్ఘ ప్రాంతాలకు తరలిస్తున్నారు. దీంతో ప్రభుత్వం వందల కోట్ల రూపాయలు నష్టపోతున్న రాజకీయ నాయకులు మాత్రం కలకలలాడిపోతున్నారు. మరొకపక్క ఇసుక కోరీలు యజమానులు విజృంభిస్తున్నారు దీంతో ప్రభుత్వము నష్టపోగా స్థానికంగా ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇదే కాక ప్రధాన రహదారులు లింక్ రోడ్లు అన్నిధ్వంసం అయిపోతున్నాయి. రాబో వర్షాకాలంలో ఈ రోడ్లపై వాహనాలు తిరిగే పరిస్థితి కూడా కనబడటం లేదు ఎక్కడ చూసినా రోడ్లు ధ్వంసం అయిపోతున్నాయి. కానీ జిల్లా యంత్రాంగం వీళ్ళని నిరోధించడంలో పూర్తిగా వైఫల్యం చెందినట్లు ప్రజల ఆరోపిస్తున్నారు. పోలీసుల ఆదేశాలను సైతం లెక్కచేయటం లేదంటే ఇసుక కోరీల యజమానులు వెనక రాజకీయ బడా నేతలు ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు రాజకీయ నాయకులు ఇసుక కోరి యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుని స్థానిక ప్రజలకు ఇబ్బంది కలగకుండా మెరుగైన సేవలు చేపట్టాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## జర్నలిస్ట్ మహమ్మద్ మునీర్ అకాల మృతి బాధాకరం

- రాజ్యసభ సభ్యుడు రవిచంద్ర



**ఖమ్మం,మే 25(నినాదం):** ప్రముఖ జర్నలిస్ట్ మహ్మద్ మునీర్ అకాల మృతి పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం ప్రకటించారు.మునీర్ సింగరేణి కార్మికుల న్యాయమైన హక్కుల పరిష్కారానికి, పేద ప్రజల పక్షాన ఎన్నో వార్తలు, కథనాలు రాశారని,తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మహెూద్యమంలో చురుకైన పాత్ర పోషించారని ఎంపీ రవిచంద్ర తన సంతాప సందేశంలో పేర్కొన్నారు.ఆయన అకాల మృతి తెలంగాణ సమాజానికి,పత్రికా రంగానికి తీరని లోటని ఎంపీ రవిచంద్ర చెప్పారు.మునీర్ కుటుంబసభ్యులు, బంధుమిత్రులకు ఎంపీ వద్దిరాజు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఓల్డ్ పోలీస్ లైన్ ఫ్రెండ్స్ ఆత్మీయ సమ్మేళనం సన్మానం



**ఖమ్మం మే25(నినాదం):** ఓల్డ్ పోలీస్ లైన్ ఖమ్మం ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఆత్మీయ సమ్మేళనం సన్మాన కార్యక్రమం శ్రీనివాసనగర్ బృందావన్ గార్డెన్ ఫంక్షన్ హాలు నందు నిర్వహించడం జరిగింది. ముందుగా పెద్దలు మన నుంచి భౌతికంగా దూరం ఇన వారి ఆత్మ శాంతికి మౌనం పాటించి తరువాత రిటైర్ ఐన వారికి సన్మానం జరపడం అయింది. అదే విధంగా ప్రమోషన్ వచ్చిన వారికి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం జరుపుటకు కృషి చేసిన ఫ్రెండ్స్ అందరికీ ధన్యవాదములు. ప్రత్యేక అభినందనలు తెలుపుతూ ఓల్డ్ పోలీస్ లైన్ ఫ్రెండ్స్ 200 కోటర్స్ లో ఉన్న వాళ్ళ తల్లిదండ్రుల పిల్లలతో గ్రూప్ క్రియేట్ చేయడం ఈరోజు ఆత్మీయ మిత్రుల సమ్మేళనం మరియు సన్మానం సీఐలు మరియు ఎస్సైలకు సన్మానం నిర్వహించడం జరిగింది. అందులో పాత పోలీసుల మిత్రుల అందరూ కలిసి ఆనందంగా వారి వారి తీపి జ్ఞాపకాలను పంచుకోవడం జరిగింది. ఈ గ్రూపు అందరిని కలపటానికి ముఖ్యులు బోలె పాషా కాజా అలీ, నల్ల శ్రీనివాస్, సుజావుద్దీన్ గౌరవ అధ్యక్షులు రవికుమార్ రిటైర్డ్ అడిషనల్ డిసిపి మరియు ఉమా శంకర్ వీరి సారధ్యంలో ఈరోజు గెట్ సుమారు 300 మందితో టుగెదర్ ప్రోగ్రాం జరిగింది. ఈ గెట్ టుగెదర్ విచ్చేసిన గ్రూప్ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసినారు.


## జీవాల రైతులకు న్యాయం చేయండి

- సీపీఐ నేత బాగం



**ఖమ్మం, మే 25(నినాదం):** ఆరెకోడు తండాలో విషహారం తిని పదుల సంఖ్యలో జీవాలు మృతిచెందాయని, ఆ రైతులకు న్యాయం చేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఖమ్మం రూరల్ మండలం ఆరెకోడు తండాలో విషహారం తిని వందల సంఖ్యలో జీవాలు అనారోగ్యానికి గురి కాగా అందులో 70 జీవాలు మృతిచెందాయి. రైతులు విషహారం తిని అనారోగ్యానికి గురైన జీవాలను ఖమ్మం రాపర్తి నగర్ లోని పశువుల ఆసుపత్రికి తరలించారు. కడుపు ఉబ్బి వెంటనే ప్రాణాలను కోల్పోయి. ఆసుపత్రికి బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రైతు సంఘం బాధ్యులు యడ్లపల్లి శంకరయ్య తదితరులు చేరుకుని రైతులను ఓదార్చారు. వైద్యులతో మాట్లాడారు. జీవాల మృతికి పోస్టుమార్టం చేస్తే తప్ప కారణం చెప్పలేమన్నారు. ఆరెకోడు తండాలో 20 కుటుంబాలకు చెందిన రైతులు సుమారు 300 జీవాలను కలిపి మేతకు తోలుకుని వెళ్లారు. జీవాలు ఏమి తిన్నాయో కానీ కడుపుఉబ్బి 70 వరకు చనిపోగా మిగిలినవి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయి. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ జీవాల రైతులందరూ -నిరుపేదలని జీవాలపై ఆధారపడి జీవిస్తున్నారని ప్రభుత్వం తక్షణం పరిహారం అందించి తిరిగి జీవాలు కొనుగోలు చేసుకునేందుకు ఆర్థిక సాయం అందించాలని హేమంతరావు కోరారు. బాధిత రైతులను సిపిఐ నాయకులు ఓదార్చారు.


## ఖమ్మంలో ఒయాసిస్ జననీ యాత్రను ప్రారంభించిన ఒయాసిస్ ఫెర్టిలిటీ




**ఖమ్మం,మే 25(నినాదం):** ఆదివారం స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా వారు తెలిపారు. భారతదేశంలో విశ్వసనీయ ఫర్టిలిటి కేర్ చెయిన్ గా పేరు పొందిన ఒయాసిస్ ఫెర్టిలిటీ మే నెలను మదర్స్ మంత్ గా వేడుక చేసుకుంటోంది.అందులో భాగంగా మదర్స్ డేని పురస్కరించుకొని, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా 30 రోజుల పాటు 30 పట్టణాల్లో 'ఒయాసిస్ జనని యాత్ర' పేరిట ఉచిత మొబైల్ ఫర్టిలిటి క్యాంప్ నిర్వహించనుంది. ఈ కార్యక్రమాన్ని ఖమ్మంలో ఒయాసిస్ ఫెర్టిలిటీ యొక్క సైంటిఫిక్ హెడ్ మరియు క్లినికల్ ఎంబ్రియాలజిస్ట్ డాక్టర్ కృష్ణ చైతన్య.ఎం మరియు ఒయాసిస్ ఫెర్టిలిటీ యొక్క రీజినల్ మెడికల్ హెడ్ మరియు ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ జలగం కావ్యరావు మరియు ఇతర ప్రముఖులు ప్రారంభించారు. డాక్టర్ జలగం కావ్య రావు మాట్లాడుతూ,సంతానలేమి అనేది ఇకపై ఒక వైద్యపరమైన అంశం మాత్రమే కాదు.పెరిగిపోతున్న జీవనశైలి సంబంధిత ఆందోళన కూడా,పీ.సీ.ఓ.డీ,తల్లిదండ్రులు కావడంలో జాప్యం,ఒత్తిళ్లు వంటి వాటితో ముడిపడి ఉన్న కేసులు పెరిగిపోతున్నసందర్భంలో సత్వరడయాగ్నసిస్ ఎంతో ముఖ్యం.ఒయాసిస్ జనని యాత్ర ద్వారా మేం నిపుణుల సంరక్షణను, అధునాతన సంతాన సాఫల్య పరిష్కారాలను ప్రతీ గుమ్మం వద్దకు తీసుకెళ్లగలుగుతున్నాం,మరీ ముఖ్యంగా ఈ తరహా సదుపాయాలు అంతగా అందుబాటులో లేని ప్రాంతాల్లో. తద్వారా సకాలం లో వారికి అండగా నిలుస్తూ,తల్లిదండ్రులం కావాలనే కోరిక ఫలించేలా చేస్తున్నాం.అవగాహనను అందుబాటుతో మిళితం చేయడం ద్వారా,ఆయా వ్యక్తులు తమ పునరుత్పత్తి ఆరోగ్యంపై అవగాహనతో కూడిన నిర్ణయాలు తీసుకోగలిగేలా సాధికారికతను అందిస్తున్నాం అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.వి.పి బొడ్డు రాజేష్,ఒయాసిస్ ఫెర్టిలిటీ బృందం పాల్గొన్నారు.

## డివిజన్‌లోని ప్రతి కాలనీ అభివృద్ధి చేస్తా

- కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్



**అల్వాల్, మే 25 (నినాదం న్యూస్) :** డివిజన్ లోని ప్రతి కాలనీ అభివృద్ధి చేయడమే తమ ధ్యేయమని కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ అన్నారు. ఈస్ట్ ఆనంద్ డివిజన్ పరిధిలోని తిరుమల నగర్ కాలనీలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ కాలని వాసులతో పర్యటించడం జరిగింది. కాలనీ లో రోడ్డు సమస్య పరిష్కరించాలని కాలనీవాసులు కార్పొరేటర్ కోరారు. సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కాలనీ వాసులు ప్రెసిడెంట్ నర్సింగరావు బాబు రావు, రంగయ్య, మాధవన్, పండారి, రాము, లక్ష్మి, మనోహర్, రత్నం, భాను, హాఫిజ్, నరేష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## నేటినుండి రోహిణి కార్తె ప్రారంభం



**వైరా, మే 25 (నినాదం న్యూస్):** రోహిణి కార్తె వచ్చింది అంటే వామ్మో రోహిణి కార్తెలో ఎండలకు రోళ్ళు పగిలే ఎండలు ఉంటాయి అనే నానుడి మనలో మెదలాడుతూ ఉంటుంది. నిజమే మరి ఈ నాలుగు నెలల ఎండాకాలంలో ఎండలు తోలి రోజులలో కొద్ది కొద్దికగా ఉగాది నుండి తాపం పెరుగుతుంది.దిన దిన ప్రవర్ధనమానంగా సూర్య భగవానుడు తన ప్రతాపాన్ని మనకు చూపిస్తాడు.మాములుగా ఉండే ఎండల వేడినే తట్టుకోలేమంటే ఎండాకాలంలో చివరి కార్తె అయిన రోహిణిలో ఎండలు దద్దరిల్లుతాయి. మరి ఈ సంవత్సరం రోహిణి కార్తె ఎలా ఉంటుందో గమనిద్దాం...ఈ సంవత్సరం రోహిణి కార్తె మే 25 న ప్రారంభమై జూన్ 8 వరకు రోహిణి కార్తె ఉంటుంది. రోహిణి కార్తె ఫలితంగా ఈ పక్షం రోజులు అధిక వేడి గాలులు , ఎండ తీవ్రతలు , అగ్ని ప్రమాదాలు , ఉక్కపోతలు ఉంటాయి. ఎండ తీవ్రతకు శరీరం అలసిపోతుంది. కావునా ఆరోగ్య రీత్య తగు శ్రద్దలు తీసుకోవాలి. ఎక్కువ మట్టికుండ నీళ్ళు త్రాగడం ,మజ్జిగా , పండ్ల రసాలు , కొబ్బరినీళ్ళు , నిమ్మరసం , రాగి జావ , ఫలుదా లాంటివిఎక్కువగా త్రాగడం వలన ఆరోగ్యానికి అనుకూలంగా ఉంటుంది కొంత ఉపశమనం లభిస్తుంది.-మసాలాకు సంబంధించిన ఆహార పదార్థాలు , వేపుళ్ళు , పచ్చళ్ళు , ఎక్కువ ఆయిల్ ఫుడ్ కలిగిన ఆహార పదార్థాలు తినకూడదు. నీళ్ళ సౌకర్యం ఉన్నవారు తప్పకుండా రెండు పూటల స్నానం చేయండి. అన్నిరకాల వయస్సు వారు ఎక్కువ కాటన్ దుస్తులు వాడండి , తెల్లని రంగు కల్గినవి, తేలిక రంగులు గల కాటన్ బట్టలు ధరిస్తే ఉష్ణ తాపం నుండి ఉపశమనం లభిస్తుంది. శారీరక తాపం తగ్గుతుంది. చిన్నపిల్లలకు మీరు ఉండే ఇంటి ఉష్ణోగ్రత తీవ్రతను బట్టి తడి గుడ్డతో తుడిచి బట్టలు మార్చండి. ఎవరైనా సరే ముదురు రంగు దుస్తులు వేయకపోవడం ఉత్తమం. ముఖ్యంగా సాటి జీవులైన పశు , పక్ష్యాదులకు త్రాగడానికి మీరు నివసించే చోట వాటికి నీళ్ళను ఏర్పాటు చేయండి. బాటసారులు ఎవరైనా సరే వాళ్ళు అడగక పోయిన వాళ్ళ దాహాన్ని తీర్చేందుకు వారికి త్రాగడానికి చల్లటి నీళ్ళను అందివ్వండి. మీకున్న గ్రహభాదలు నివారణకు మార్గమై కొంత ఉపశమనం లభిస్తుంది. వర్షాకాలం, శీతాకాలం ఎలాగైనా గడిపేయొచ్చు కానీ ఎండాకాలంలో వేడిని, ఉక్కబోతను తట్టుకోవడం చాలా కష్టం. గత కొన్నేళ్లుగా వేసవి దెబ్బ మామూలుగా ఉండటం లేదు. ఉపరితల ఆవర్తనాల పుణ్యమా ...! అని ఈ ఏడాది మాత్రం వేసవి నుంచి జాగ్రత్తగా గట్టెక్కశాం. మేలో ఎండలు ఉంటాయి కానీ ఈ నెలలో సగభాగం వర్షాలతో గడిచిపోయింది. అందరికీ వరుణుడు రిలీఫ్ ఇచ్చినా రైతన్నలకు మాత్రం గోస మిగిల్చాడు. అదే బాధాకరం

## హోరాహోరీగా సాగుతున్న పద్మశాలి సంఘం ఎన్నికలు

- రెండు ప్యానళ్ల అభ్యర్థుల పోటాపోటీ ప్రచారాలు



**నిజామాబాద్ ప్రతినిధి, మే 25 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ నగర పద్మ శాలి సంఘం ఎన్నికలు ఉత్కంఠ భరతంగా సాగుతున్నాయి. నగరంలోని సూర్య నగర్ పద్మశాలి ఎన్నికలు పాఠశాలలో జరుగుతున్నాయి. 9 గంటల నుంచి ప్రారంభమైన ఎన్నికలు సాయంత్రం వరకు కొనసాగనుంది. రెండు ప్యానళ్ళ మధ్య పోటీ ఉత్కకంఠ భరింతంగా సాగుతుంది. ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తూ గత నెల రోజులుగా ప్రచార పర్వాన్ని ఊపందించారు. నిజామాబాద్ నగరంలో 65 తర్పలకు గాను 5230 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఎన్నికల కేంద్రం వద్ద అభ్యర్థుల తరపున ప్రచారం జోరందుకుంది. ఆదివారం జరిగిన ఎన్నికల్లో వారి భవితవ్యం తేలనుంది.

## ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు





- చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్

**చేవెళ్ల మే 25 (నినాదం న్యూస్):** ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ అన్నారు. ఆదివారం చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లీ మండలం మహారాజపేట్, ఇరుకుంట తండా, అంతప్ప గూడెం గ్రామాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని లబ్ధి దారులకు చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లు లేని ప్రతి పేద వాడికి సొంతింటి కల సహకారం చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.అర్హులైన పేదలందరికీ సొంత ఇల్లు కట్టుకునేందుకు రూ. 5 లక్షలు ఆర్థిక సాయం అందిస్తామన్నారు దశల వారీగా ఈ సాయాన్ని విడుదల చేస్తాం వచ్చే ఆర్థిక సంవత్సరానికి గానూ ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇండ్లను కేటాయించింది. కాగా మొదటి విడతలో సొంత జాగా ఉన్నవారికే ఇండ్లను కేటాయిస్తోంది ప్రభుత్వం. వచ్చే విడత నుంచి ఇంటి స్థలం లేని వారికి ప్లాట్ మంజూరు చేసి రూ. 5 లక్షలతో ఇల్లు నిర్మించనుంది అని తెలియజేశారు ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారికి అదనంగా రూ. లక్ష సాయం అందించనున్నట్లు తెలిపారు. అంటే బీసీ, మైనార్టీ వర్గాలకు ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షలు సాయంగా అందిస్తుంటే, ఎస్సీ, ఎస్టీలకు మాత్రం రూ. 6 లక్షలు సాయం అందించనున్నట్లు తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల హామీల్లోనూ ఈ వాగ్దానం చేసింది. ఇందిరమ్మ ఇండ్లు స్కీమ్ ద్వారా ఇల్లు కట్టుకునేందుకు ఎస్సీ, ఎస్టీలకు రూ. 6 లక్షలు, ఇతరులకు రూ. 5 లక్షలు సాయంగా అందిస్తామన్నారు ఇప్పుడు అందుకు అనుగుణంగానే హామీని అమలు చేస్తోంది అని కొనియాడారు.ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను మహిళల పేరు మీదే అందించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. మహిళలు సంతోషంగా ఉంటే రాష్ట్రం బాగున్నట్లే అని పేర్కొంది. అందుకే ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను మహిళ పేరు మీద మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్యనారాయణ రెడ్డి ,చేవెళ్ళ నియోజక వర్గం అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మున్సిపల్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా ప్రెసిడెంట్స్, ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనారిటీ అధ్యక్షులు , మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, ఎన్ ఎస్ యు ఐ ఇతర అనుబంధ అధ్యక్షులు, మైనారిటీ విభాగాల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు డైరెక్టర్లు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు జడ్పిటిసిలు మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నేటినుంచి జన సేవాదళ్ శిక్షణ శిబిరం ప్రారంభం

- సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ రాక



**చేవెళ్ల, మే 25 (నినాదం న్యూస్):** సిపిఐ రాష్ట్రస్థాయి జన సేవాదళ్ శిక్షణ శిబిరం కార్యక్రమం నేటి నుంచి చేవెళ్ల పట్టణంలో ప్రారంభం కానున్నాయి. ఈ కార్యక్రమానికి కార్యక్రమానికి సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ హాజరవుతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు గారు ప్రారంభించిన జన సేవాదళ్ కార్యకర్తలు సమాజంలో భారీ విపత్తులు జరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఉన్నప్పుడు వారికి అండగా కమ్యూనిస్టు కార్యకర్తలు అయిన జనసేవ దళ్ కార్యకర్తలు వారికి అండగా నిలబడి అనేక సేవా కార్యక్రమాలు చేస్తారని ఆయన తెలిపారుక్రమశిక్షణ కలిగిన జన సేవాదళ్ కార్యకర్తలు మతోన్మాదముకలు ప్రజల మధ్య చీలికలు తెచ్చి విచ్చిందానికి పాల్పడినప్పుడు మతోన్మాదులకు వ్యతిరేకంగా జనసేవ కార్యకర్తలు నిలబడతారని ఆయన తెలిపారు. ప్రభుత్వాల ధమనకాండలో గాయపడిన ఉద్యమకారులకు ఉద్యమాలలో నిరంతరం పాల్గొనే నాయకులకు జనసేన కార్యకర్తలు భద్రత వలయంగా నిలబడి సేవచేసే నిబద్ధత కలిగిన కార్యకర్తలే జన సేవాదళ్ కార్యకర్తలని ఆయన హితోపలికారు చేవెళ్ల పట్టణంలో ఆరు రోజుల పాటు జరిగే జనసేన శిక్షణ క్యాంపు కు సిపిఐ రాష్ట్ర అగ్ర నాయకులతో పాటు జిల్లా నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు. విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు కే రామస్వామి పాల్గొన్నారు.

## యాదవుల సమస్యల పరిష్కారానికి అందరూ కృషి చేయాలి

- ఇల్లందు అఖిల భారత యాదవ మహాసభ అడహాక్ కమిటీ సమావేశంలో మేకల



**ఖమ్మం, మే 25(నినాదం):** యాదవుల కుటుంబ సభ్యుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిస్థితి విధంగా మండల యాదవ్ సంఘ సభ్యులు కృషి చేయాలని సంఘ జిల్లా గౌరవ అధ్యక్షుడు మేకల మల్లి బాబు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో జిల్లా గౌరవాధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య సమక్షంలో మున్సిపల్ పరిధిలోని యాదవులు ఆదివారం నాడు సమావేశమై అఖిల భారత యాదవ మహాసభ తాత్కాలిక కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. గౌరవ సలహాదారులుగా ప్రభు నాథ్ యాదవ్, కన్వీనర్ గా మారి రామ లింగం యాదవ్,ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలోఅఖిల భారత యాదవ మహాసభ చేపట్టబోయే కార్యక్రమాల గురించి తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పడిన తాత్కాలిక కమిటీని అభినందించిన సమావేశంలో మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ 100 సంవత్సరాలు నిండిన అఖిల భారత యాదవ మహాసభ ఈనాడు దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తుందని, ఆ జెండా అండతో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు మన యాదవులు ఐక్యంగా పనిచేస్తున్నారని, వ్యక్తిగత సమస్యలతో ఏర్పడిన కొన్ని సంఘాలు అన్ని నదులు సముద్రంలో కలిసినట్లు ఏనాటికైనా ఈ సంఘాలు మళ్లీ అఖిల భారత యాదవ మహాసభ జండా క్రిందకు రావాల్సిందేనని, మన యాదవుల సమస్యలు అనేకం ఉన్నాయని, వాటిని సాధించుకోవాలంటే ఏ రాజకీయ పార్టీలో ఉన్నప్పటికీ, వర్గ విభేదాలు ఉన్నప్పటికీ మనమంతా ఐక్యంగా ఉంటేనే, మన వారిని చైతన్యం చేస్తేనే తప్ప మనం సాధించుకోలేమని వివరించారు. బీసీ ఎస్సీ ఎస్టీలు అధికంగా ఉన్నప్పటికీ అగ్రకులాల వాళ్ళు ఐక్యంగా ఉండబట్టే వాళ్లు రాజ్యాధికారాన్ని సాధించుకుం టున్నారని తెలిపారు. మనలో మనకు చిచ్చుపెట్టి ఇతర కులాల వారి సహాయంతో మన అభివృద్ధిని మనమే నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. రాబోయే ఇల్లందు మున్సిపల్ ఎన్నికలలో 24 వార్డులలో మన యాదవుల సత్తా ఏమిటో చూపించి మెజారిటీ స్థానాలు కైవసం చేసుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో యాదవులమంతా చైతన్యం కావాల్సిన అవసరం ఉందని చిలకల వెంకట నరసయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం నాయకులు చేతుల నాగేశ్వరరావు, పుట్ట ఉపేందర్,మొరి మేకల కోటయ్య , బండారి ప్రభాకర్, దుంపటిరవి, వంగపండ్ల నాగరాజు, కావేటి రమేష్, కోడి రాజేందర్, మేకల నాగేశ్వరరావు కొడారి రాజేందర్, ఎల్లబోయిన ప్రేమ్ కుమార్ పగడాల పవన్, దగ్గుల లింగయ్య కాసాని రాజేష్, కోడి లక్ష్మయ్య, చందా సైదులు రాసాల లింగయ్య, పోటు వెంకన్న, బొల్లినేని నాగరాజు, జోన బోయిన సాంబయ్య మండల వీరన్న కోడి లక్ష్మీనారాయణ, సంఘ బిక్షపతి, ఈర్ల శ్రీకాంత్, మందా వెంకన్న, చందా ఐలయ్య వాకదాని వలరాజు, జట్టు కిషోర్ కుమార్, శీలం నగేష్, వినోద్, తదితర యాదవ బంధుమిత్రులు పాల్గొన్నారు.

## మునీర్ మరణం సింగరేణికీ తీరనిలోటు



**నిజామాబాద్ ప్రతినిధి, మే 25 (నినాదం న్యూస్):** మునీర్ ఆకస్మిక మరణం సింగరేణి కార్మిక వర్గానికి తీరనిలోటని ఇంటరనేషనల్ దళిత జర్నలిస్ట్ నెటవర్క్ (ఐడి జెఎన్ ) ఛైర్మెన్ మల్లేపల్లి లక్ష్మయ్య, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మంద జనార్ధన్, కో కన్వీనర్ ఎడ్ల సంజీవ్‌లు అన్నారు. అనారోగ్యంతో శనివారం రాత్రి మునీర్ ఆకస్మిక మరణం చెందారు. మునీర్ మరణించాడంటే నమ్మలేక పోతున్నామన్నారు. తండ్రి కార్మికునిగా పని చేయడంతో మొదట అటువైపు అడుగులు వేశారు. ఆలా కార్మికుని కొడుకుగా, కార్మికుడిగా పని చేస్తూనే కార్మిక సమస్యలపై విప్లవ కార్యకర్తగా పని చేశారు. మరోవైపు ప్రజా సమస్యలను వెలికి తీస్తూ, కార్మిక సమస్యపై స్పందిస్తూ జర్నలిస్టుగా కొనసాగారు. తెలంగాణ ఉద్యమకారుడిగా అన్ని భాధ్యతలను ప్రేమతో, సమర్థవంతంగా నిర్వహించిన గొప్ప నాయకుడు అన్నారు. సింగరేణి జెఎసి కన్వీనర్ గా సైతం పని చేశారన్నారు. అటువంటి నాయకుడు, మా మిత్రుణ్ణి కోల్పోవడం భవిష్యత్ సమాజానికి ఎనలేని నష్టమని, ముఖ్యనంగా సింగరేణి కార్మిక వర్గానికి తీరనిలోటు అన్నారు. హైదరాబాద్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మరణించిన మునీర్ కు ఐడిజెఎన్ రాష్ట్ర కమిటీ తరుపున మునీర్ కుటుంబానికి సంతాపం తెలియజేశారు.

# దయ్యాల కుటుంబమనే కేసీఆర్‌ను తెలంగాణ ప్రజలు తరిమికొట్టారు

- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆరోపణ





**వనపర్తి ప్రతినిధి, మే 26 (నినాదం న్యూస్) :** కేసీఆర్ కుటుంబం దయ్యాల కుటుంబమే నని, అలాంటి కుటుంబం తెలంగాణ రాష్ట్ర ప్రజలను పాలించేందుకు అర్హత లేదని తరిమికొట్టారని, ఈ విషయాన్ని కవిత ఆలస్యంగా తెలుసుకున్నారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సోమవారం అచ్చంపేట, కల్వకుర్తి, తలకొండపల్లి మండలం ఖానాపురం గ్రామంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటనలో భాగంగా నిర్వహించిన నూతన విద్యుత్ ఉపకేంద్రాల ప్రారంభం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవన ప్రారంభం కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని మాట్లాడారు. నేడు రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీలో కుటుంబ పాలన కొనసాగించిన కేసీఆర్ కుటుంబం మరో హైడ్రామాలకు తెరలేపిందనీ కేసీఆర్ చుట్టూ దయ్యాలు ఉన్నాయంటూ కేసీఆర్ పార్టీ శ్రేణులను పట్టించుకోవడంలేదంటూ డైవర్ట్ పాలిటిక్స్ కు తెర లేపారని ఆయన విమర్శించారు. తెలంగాణ ప్రజలు మీది దయ్యాల పాలన అని తెలుసుకొనే...ఓడించి ఇంటికి పంపించారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రతి మండలానికి నూతన విద్యుత్ ఉప కేంద్రాలు మంజూరు అవుతున్నాయని, కుటుంబాలలో తగాదాలు పెట్టిన ధరణి పోర్టల్ ను బంగాళాఖాతంలో కలిపి నేడు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చారని దాంతో భూ సమస్యలున్న ప్రతి ఒక్కరికి సమస్యలు పరిష్కారం అవుతాయని ఎమ్మెల్యే చెప్పారు. నిరుపేదలైన విద్యార్థులకు సైతం ఉన్నత విద్యను అందించేందుకు ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్ల నిర్మాణాలు చేపడుతున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, వంశీ చందర్ రెడ్డి, వెన్నెల, డీసీసీబీ అధ్యక్షులు మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ అధ్యక్షుడు ఓబేదుల్ల కోత్వాల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళాభివృద్ధికి పెద్దపీట




**నర్సంపేట, మే26 (నినాదం):** మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని నర్సంపేట శాసనసభ్యులు సభ్యులు దొంతి మాదవరెడ్డి అన్నారు.నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండల మహిళా సమాఖ్య సమావేశం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధ్యమతగా భావించి అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.వివిధ మహిళా సంఘాలకు 12 కోట్ల రూపాయల బ్యాంకు రుణాల చెక్ ను బాధ్యులకు అందించడం జరిగిందన్నారు.గత కాంగ్రెస్ ప్రభుత్వంతో పావలా వడ్డీతో రుణాలు అందించడం ప్రారంభించి మహిళల ఆర్థికాభివృద్ధికి నాంది పలికిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదేన్నారు.త్వరలో మహిళా సంఘాలచే పెట్రోల్ బంక్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.మహిళలు తీసుకున్న రుణాలతో స్వయం ఉపాధికి ఉపయోగించుకొని ఆర్థికంగా మరింత ఎదగాలని ఎమ్మెల్యే మాదవరెడ్డి ఆకాంక్షించారు. నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, దుగ్గొండి ఎంపిఈఓ మోడెం శ్రీధర్ గౌడ్, మహిళా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

## వీహెచ్‌పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాజుగౌడ్



**మహాముత్తారం, మే 26(నినాదం న్యూస్):** భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జయశంకర్ భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా జిల్లాలోని మహాముత్తారం మండలం సింగారం గ్రామానికి చెందిన బొబ్బిలి రాజు గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె భాగ్యమ్మ ఫౌండేషన్ చైర్మన్ గిద్దె రాజేష్ ఆదివారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంగా బొబ్బిలి రాజు గౌడ్ మాట్లాడుతూ మారుమూల గ్రామంలో ఉండే తనని గుర్తించి తనపై నమ్మకంతో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించిన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను నిర్వర్తిస్తానని, సంఘం బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తాని, త్వరలో రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాల్లో నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేస్తానని ఆయన ఈసందర్భంగా తెలిపారు.

## ఆర్డీవో వినతితో రిజర్వాయర్ కట్ట పనులు ప్రారంభం

- భూములకు పరిహారం చెల్లిస్తామని రైతులకు హామీ
- బుద్ధారం పెద్ద చెరువు కట్టను పరిశీలించిన అధికారులు



**వనపర్తి ప్రతినిధి, మే 26 (నినాదం న్యూస్) :** వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం బుద్ధారం పెద్ద చెరువు రిజర్వాయర్ కట్ట పనులు ఆగిపోయాయి. నష్టపరిహారం ఇచ్చి పనులు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. దీంతో స్పందించిన ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, ఇరిగేషన్ ఈఈ మధుసూదన్ రావు, డిప్యూటీ ఈఈ అబ్దుల్ గఫార్ లు రిజర్వాయర్ ను సందర్శించారు. గత ప్రభుత్వం బుద్ధారం పెద్ద చెరువును రిజర్వాయర్ గా మార్చింది. కట్టను 6 మీటర్లు వెడల్పు చేయడంతో పాటు కిలోమీటర్ పొడవు వరకు కట్ట మరమ్మతులు చేయాల్సి ఉంది. చెరువు వెనక 11 ఎకరాల 57 సెంట్లు భూమి సేకరణ జరిగిందని అధికారులు తెలిపారు. నష్టపరిహారం కోసం భూసేకరణ జిల్లా కార్యాలయానికి పంపించినట్లు వారు వివరించారు. కట్ట మరమ్మతు పనులు చేస్తుండడంతో రైతులు మాకు పరిహారం ఇచ్చేవరకు పనులు చేయవద్దని అడ్డగించినట్లు వారు పేర్కొన్నారు. దీంతో రైతులను రిజర్వాయర్ దగ్గరికి పిలుపించుకొని మాట్లాడడం జరిగిందని ఆర్డిఓ సుబ్రహ్మణ్యం తెలిపారు. భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని, పనులు జరగనివ్వాలని కోరినట్లు చెప్పారు. ఇందుకు స్పందించిన రైతులు పనులకు అనుమతి ఇచ్చినట్లు ఆయన వివరించారు. దీంతో బుద్ధారం పెద్ద చెరువు రిజర్వాయర్ కట్ట పనులకు మార్గం సుగమం అయింది. ఈ సందర్భంగా ఈఈ మధుసూదన్ రావు, డిఈఈ అబ్దుల్ గఫార్ లు మాట్లాడుతూ బుద్ధారం పెద్ద చెరువు కింద 334 ఎకరాలు వరి సాగు అవుతుందని, కుడి కాలువ కింద 10వేల 650 ఎకరాలు సాగవుతుందని చెప్పారు. ఎడమ కాలువ కింద 6,354 ఎకరాల వరి సాగుతుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెరువు కట్టను వారు పరిశీలించారు. పనులు వేగవంతంగా అయ్యేవిధంగా చూస్తామని పేర్కొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి, మే 26 (నినాదం న్యూస్) :** హైదరాబాద్ లోని పరివార్ బంకేట్ హాల్లో గత రెండు రోజుల క్రితం గూరారం లింగయ్య, రాజమ్మ ల కుమారుడు డాక్టర్ జి.అశోక్, డాక్టర్ వి.శ్రీతేజ ల వివాహం జరిగింది. సోమవారం హైదరాబాదులో వారి స్వగృహానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వెళ్ళారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించి పూల బోకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై చర్య తీసుకోవాలి



**చింతపల్లి, మే 26(నినాదం న్యూస్) :** మండలం లోని తీదేడు గ్రామంలోని ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి తహసిల్దార్ రమాకాంత్ శర్మకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామంలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 3 లో ఉన్న ప్రభుత్వ భూమిని గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఆక్రయించుకున్నారన్నారు. గతంలో ఇదే భూమిలో గ్రామ పంచాయతీ బోరును ఏర్పాటు చేశారని, ఇట్టి భూమిలో పూర్వికుల నుండి రైతుల రాకపోకలకు నక్ష బాట వుందని తెలిపారు.అట్టి భూమిని, బోరు పైప్లైన్, నక్ష బాటను ఆక్ర మించుకొని కడీలను ఏర్పాటు చేస్తున్నారని అధి కారుల దృష్టికి తీసుకువచ్చారు. అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో వీరమళ్ళ బిక్షపతి, సొనగంటి గోవర్ధనచారి,వెంకటయ్య, సత్తయ్య, విరమళ్ళ శ్రీనివాస్, బుచ్చి రెడ్డి, మెండే రాములు, రాము, పరమేష్,. తదితరులు వున్నారు.

## ముదిరాజ్‌లను బీసీ ఏలోకి చేర్చే ఆలోచనలో సర్కార్

- ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్
- ముదిరాజ్‌ల సమస్యలు పరిష్కరించాలి
- ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేశ్
- రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలి
- మెపా వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్







**ములుగు ప్రతినిధి (నినాదం న్యూస్):** ముదిరాజ్ లకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, ఏండ్ల నుంచి ఫలించని ప్రత్యేక కార్పొరేషన్ ను రేవంత్ సర్కార్ ఏర్పాటు చేసిందని రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. మెపా ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ములుగు జిల్లాలో ముదిరాజ్ సింహగర్జన, చైతన్య రాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం మెపా వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముదిరాజ్ సింహగర్జన, చైతన్య రాలీకి ముఖ్యఅతిథులుగా ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్, ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు చొప్పరి శంకర్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జగన్మోహన్, మెపా రాష్ట్ర అధ్యక్షుడు రేగుల మొగిలి ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీస రమేష్ హాజరయ్యారు. ముందుగా హన్మకొండలోని కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ నివాసం నుంచి 100 కార్లతో ములుగుకు ర్యాలీగా బయలుదేరారు. గట్టమ్మ వద్ద ప్రత్యేక పూజలు చేసి.. బైక్ ర్యాలీతో వెంకటాపూర్ లోని సభ స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిందన్నారు. గత ప్రభుత్వాలు ముదిరాజ్ లను రాజకీయంగా వాడుకున్నాయని, కాంగ్రెస్ సర్కార్ మాత్రం ఇచ్చిన మాటకు కట్టుబడి కార్పొరేషన్ ఏర్పాటు చేసిందన్నారు. అలాగే ముదిరాజ్ ల ప్రధాన డిమాండ్ అయిన బీసీ డీ నుంచి బీసీ ఏ మార్చే అంశాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తోందని చెప్పారు. హైదరాబాద్ లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి.. బీసీ ఏ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సాధించుకుంటామని పేర్కొన్నారు. ముదిరాజ్ లంతా ఒక్కతాటికి పైకి రావాలని, అప్పుడు మన డిమాండ్లు నెరవేరుతాయని చెప్పారు. అనంతరం ముదిరాజ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ మాట్లాడుతూ.. ముదిరాజ్ లు రాష్ట్రంలోనే అత్యధికంగా ఉన్నారని, వారి సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. ఏండ్ల నాటి కల అయిన బీసీ ఏలోకి మార్చేందుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. మెపా వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ఏండ్లు ముదిరాజ్ లు రాజకీయ పార్టీల మోస పూరిత హామీలకు బలవుతున్నారని, రాష్ట్రంలోనే అత్యధిక జనాభా ఉన్న ప్రజలకు చట్టసభల్లో తగిన ప్రాధాన్యత లేకుండా పోయిందన్నారు. కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర రాజకీయ పదవుల్లోనూ తీరని అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. ఇప్పటికైనా రేవంత్ సర్కార్ స్పందించి ముదిరాజ్ లను బీసీ డీ నుంచి బీసీ ఏలోకి చేర్చాలని కోరారు.

## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనతో మెరుగైన సమాజం సాధ్యం



**నూతనకల్, మే26 (నినాదం న్యూస్) :** బాల కార్మికులను బడిలో చేర్పించి విద్యా బుద్ధులు నేర్పించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర విద్య కమిషన్ సభ్యుడు, ఎంవి ఫౌండేషన్ జాతీయ కోఆర్డినేటర్ ఆర్ వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం నూతనకల్ మండల కేంద్రంలో ఉమాదేవి ఫంక్షన్ హాల్ లో జరిగిన ఎంవి ఫౌండేషన్ సామాజిక కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ ప్రాంతంలో బాల కార్మిక నిర్మూలన కోసం అనేక చైతన్య కార్యక్రమాలు నిర్వహించారని పిల్లలు బడిలో ఉండాలని రాజీలేని సిద్ధాంతంతో అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు. చిన్నారులు బాల్య దశలో వెట్టి చాకిరిలో మగ్గకూడదన్న లక్ష్యంతో రాజ్యాంగం పొందుపరిచిన చట్టాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈనాటి కార్యక్రమంలో వెంకటేష్, రామచంద్రయ్య, రవి, విజయ్ కుమార్, సురేందర్ రెడ్డి, వెంకన్న, దామోదర్ నాయక్, అంజయ్య, చైతన్య, రుజీనా, భారతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ బీపీఎంగా కొర్వి రజిత



**చింతపల్లి, మే 26 (నినాదం న్యూస్)** మండలంలోని తీదేడు గ్రామ బిపిఎం గా ఉత్తమ సేవలను అందించిన కె. రజిత సోమవారం అవార్డు అందుకున్నారు. గ్రామంలో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా ఉత్తమ సేవ అందించినవి గాను ఎస్పీ రఘునాథ స్వామి ఐపిఓ హరికృష్ణ చేతుల మీదుగా ఆమె అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన అవార్డుకు గ్రామ ప్రజల సహకారం ప్రధానమైనదని అన్నారు. గ్రామ మాజీ సర్పంచ్ కాయితీ జితేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ ధరణిపతి రమణ రావు లు అవార్డు గ్రహీత రజిత ను అభినందించారు.

## భక్తులకు మెరుగైన వైద్య సేవలందించాం

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. మధుసూధన్





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/మహాదేవపూర్ (నినాదం):** కాళేశ్వర క్షేత్రంలో 12రోజుల పాటు జరిగిన సరస్వతీ పుష్కరాల్లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో భక్తులకు అవసరమైన వైద్య సేవలు అందించామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికార డా.మధుసూదన్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కాళేశ్వరంలో మే 15నుండి 26 వరకు12 రోజుల పాటు నిర్వహించిన సరస్వతి పుష్కరాలలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో వైద్య ఆరోగ్య కార్యక్రమాలు నిర్వాహించినట్లు ఆయన తెలిపారు.పి హెచ్ సి లో మెయిన్ మెడికల్ క్యాంపు లోఇరవై మంది వుండే విదంగా ఇరవై బెడ్స్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. యాత్రికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని వివిధ ప్రదేశాలలో పది పెరఫరల్ మెడికల్ క్యాంప్స్, ప్రతి క్యాంపులో డాక్టర్తో కలిపి ఆరుగురు సిబ్బంది వుండే విదంగా ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రతి క్యాంపుకు మూడు షిఫ్ట్ లలో సిబ్బంది విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకున్నామని, మొత్తం సిబ్బందిని రెండు బ్యాచ్ లుచేసి ఆరు రోజులకు ఒక బ్యాచ్ విధులు నిర్వహించేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిదంగా ఎమర్జెన్సీ మెడిసిన్, అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచి నాలుగు పీహెచ్ సి ల సిబ్బంది కాకుండా అవసరమైన సిబ్బందిని , డాక్టర్స్, ను భూపాల్ పల్లి, ములుగు, వరంగల్ జిల్లా నుండి డిప్యూట్ చేసుకొని అత్యవసర సేవల కొరకు ప్రతిమ హాస్పిటల్ కరీంనగర్, యం జి యం వరంగల్ డాక్టర్స్ సేవలను వినియోగించుకొని యాత్రికుల అత్యవసర సంఘటనలో వెంటనే తీసుకొని రావడానికి ఎనిమిది 108 వెహికిల్స్ అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పన్నెండు రోజుల మెడికల్ క్యాంపులలో 134048 మందిని పరీక్షించి అందరికి ట్రీట్ మెంట్ ఇవ్వటం జరిగిందని, ఇందులో ఇన్ పెషెంట్స్ 507, రిఫరెల్ కేసెస్ 24, ఫీవర్ కేసెస్ 839, అనిమల్ బైట్స్ 12 మంది ఉన్నారని తెలిపారు. అదేవిదంగా దోమల నిర్మూలనలో భాగంగా మాలతియాన్ ఫాగింగ్ చేయించటం, ఎల్ ఇ డి ద్వారా మాస్ మీడియా ప్రోగ్రాం నిర్వహించి తద్వారా అంటువ్యాధులపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.

## సమీకృత మార్కెట్‌ను ఉపయోగంలోకి తేవాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం



**వనపర్తి ప్రతినిధి, మే 26 (నినాదం న్యూస్) :** వనపర్తి పట్టణంలో అధునాతన పద్ధతుల్లో నూతనంగా నిర్మించిన సమీకృత మార్కెట్ ను ఉపయోగంలో తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టర్ తన ఛాంబర్ లో మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, మున్సిపల్ కమిషనర్ తో సమావేశం ఏర్పాటు చేశారు. పట్టణంలో అన్ని సదుపాయాలతో అధునాతనంగా సమీకృత మార్కెట్ నిర్మించడం జరిగిందని, ఇందులో గ్రౌండ్ ఫ్లోర్ లో 32 కమర్షియల్ షాపులు, ఒక బ్యాంక్, ఒక సూపర్ మార్కెట్ పెట్టుకోడానికి అవకాశం కలదని అన్నారు. మొదటి అంతస్తులో 49 కమర్షియల్ షాపులు, ఒక బ్యాంకెట్ హాల్ పెట్టుకోడానికి నిర్మాణం జరిగిందని, వీటితో పాటు విద్యుత్, తాగు నీరు, మరుగుదొడ్లు వంటి అన్ని సదుపాయాలతో దాదాపు 80 మంది కూరగాయల వ్యాపారులు కురుగాయలు అమ్ముకోవడానికి 6 ప్లాట్ ఫారం లు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. చికెన్, మటన్ అమ్ముకునే వారికి13 షాపులు ఏర్పాటు చేయడం జరిగిందని, వీటన్నింటికి టెండర్ ద్వారా షాపులు, బ్యాంక్, సూపర్ మార్కెట్ తదితర వ్యాపారస్తులకు కేటాయించి సమీకృత మార్కెట్ ను ఉపయోగంలోకి తీసుకురావాలని మార్కెటింగ్ అధికారి, మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. కూరగాయలు అమ్ముకునే వ్యాపారస్తులకు ప్లాట్ ఫారం లు ఉచితంగా ఇవ్వడంతో పాటు విద్యుత్, తాగు నీటి సౌకర్యం కల్పించడం జరుగుతుందని, అందువల్ల ఇప్పుడు బయట రోడ్డు పై అమ్ముకుంటున్న కూరగాయల రైతులు సమీకృత మార్కెట్ లో కూర్చుని అమ్ముకునే విధంగా వారిని ఇక్కడికి తరలించాలని ఆదేశించారు. వ్యాపారస్తులు కమర్షియల్ షాపులు, బ్యాంకెట్ హాల్, సూపర్ మార్కెట్ పెట్టుకునే విధంగా ప్రకటన ద్వారా ప్రచారం కల్పించాలని మార్కెటింగ్ అధికారికి సూచించారు.జిల్లా మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, లీడ్ బ్యాంకు మేనేజర్ శివకుమార్, డిప్యూటీ ఎల్డియం సాయి, ఉమామహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు


## అక్రమ కట్టడాలను నిలిపివేసిన అధికారులు



**చింతపల్లి, మే 26 (నినాదం న్యూస్) :** డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ పథకం కింద ఇండ్ల నిర్మాణం చేపట్టడానికి మండల కేంద్రంలోని 154 సర్వే నెంబర్లు ఉన్న భూమిని ప్రభుత్వం స్వాధీనపరుచుకుంది. ప్రభుత్వ%శీ% స్వాధీనపరచుకున్న భూమిలో ఒక వ్యక్తి అక్రమ నిర్మాణం చేపట్టాడు. విషయం తెలుసుకున్న తాసిల్దార్ రమాకాంత్ శర్మ నిర్మాణ ప్రాంతాన్ని సోమవారం పరిశీలించారు. వెంటనే నిర్మాణం నిలిపివేయాలని ఆదేశించారు. ఆయన వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ జి. సునీత, హెడ్ కానిస్టేబుల్ బి టి నాయక్, చెట్టు మల్ల ప్రశాంత్, నరసింహా, తదితరులు ఉన్నారు.

## ఇచ్చిన భూమిని లాగేసుకుంటున్నారు..!

- న్యాయం చేయాలని ఎమ్మార్వో వాజిద్ అలీకి విజ్ఞప్తి



**కోదాడ,మే 26(నినాదం న్యూస్):** నాటి ప్రభుత్వం ఎస్సీలకు ఇచ్చిన భూమిని తిరిగి హక్కుదారులు లాగేసుకుంటున్నారని కోదాడ పట్టణం తమరబండపాలెం ఎస్సీ కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.ఈ మేరకు సోమవారం వాజిద్ అలీ కి సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తమర బండ పాలెం ఎస్సీ కాలనీ అనుకొని సర్వేనెంబర్ 446 గల భూమిని గత 35 సంవత్సరాల క్రితం గ్రామానికి చెందిన కనగాల కొండయ్య నుండి అప్పటి గవర్నమెంట్ కొని ఇండ్లు ,ఇండ్ల స్థలాలకు కేటాయించినట్లుగా తెలిపారు.దాని కొంత భూమిని పెంటదిబ్బలు బహిర్భూమికి కేటాయించినట్లుగా తెలిపారు. మిగిలిన సుమారు1.24 భూమిని ,భూమి యొక్క హక్కుదారులు మిగిలిన భూమి మాది అని వచ్చి మమ్మల్ని బెదిరించి చెట్లు పెంటదిబ్బలను తీసివేస్తున్నారని ఏమిటని ప్రశ్నిస్తే మమ్మల్ని బెదిరిస్తున్నారని వారు ఆరోపించారు. స్పందించి న్యాయం చేయవలసిందిగా ఎమ్మార్వో ను వినతి పత్రంలో కోరినట్లుగా తెలిపారు.. వినతి పత్రం ఇచ్చిన వారిలో. రాజేషు, జానీ, బాబు, రవి, గోపి ,చిట్టెమ్మ, సునీత, మారతమ్మ మరియమ్మ పాల్గొన్నారు

## నిరుపేద మహిళ వివాహానికి ఆర్థికసాయం అందజేత



**పటాన్‌చెరు, మే 25 (నినాదం న్యూస్):** అన్నా అంటే నేనున్నా అంటూ నిరుపేద మహిళ వివాహానికి అండగా నిలిచారు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని ప్రజల కష్టసుఖాల్లో వెన్నంటి నిలుస్తూ..ఎప్పటికప్పుడు తన దాతృత్వాన్ని చాటుకుంటూ మనసున్న మహారాజుగా ప్రజల గుండెల్లో నిలుస్తున్నారు ఎమ్మెల్యే జీఎంఆర్. రాజాగా.. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు గ్రామానికి చెందిన వాటర్ వర్క్స్ ఉద్యోగి మాణిక్యం ఇటీవల మృతి చెందారు. ఆయన కుమార్తె వివాహం నిశ్చయం కావడంతో. ఆదివారం వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే జీఎంఆర్ కు పెళ్లి పత్రికను అందించారు. మాణిక్యంతో తనకున్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసుకున్న ఎమ్మెల్యే జీఎంఆర్ వివాహానికి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించి గొప్ప మనసు చాటుకున్నారు. భవిష్యత్తులోనూ వారి కుటుంబానికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు మాజీ ఎంపీటీసీ నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

# 109 సర్వే నంబర్ రైతులకు న్యాయం చేయండి

- వారికి న్యాయం జరిగేంతవరకు అండగా ఉంటాం
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



**పటాన్‌చెరు, మే 25 (నినాదం న్యూస్):** సర్వే నెంబర్ 109లోనీ భూముల రైతులకు మార్కెట్ వేల్యూ ప్రకారం సరైన మద్దతు ధర అందించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని సీజీఆర్ క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, పార్టీ నాయకులు రైతులతో కలిసి మీడియా సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... ఇండస్ట్రియల్ ఐటీ పార్క్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సర్వే నెం.109లోని 157 ఎకరాల భూములను రైతుల నుండి స్వీకరిస్తోంది. కానీ వారికి కనీస మద్దతు ధర కూడా ఇవ్వకుండా అన్యాయం చేస్తోంది అని ఆరోపించారు. ఎంజాయ్ మెంట్ సర్వే ప్రకారం రైతులకు పరిహారం అందించాలి. అటువంటి రైతులను ప్రభుత్వం గుర్తించి వారికి పూర్తి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అంతేగాక, మండల అవసరాల నిమిత్తం పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల కోసం 50 ఎకరాల స్థలాన్ని ప్రత్యేకంగా కేటాయించాలని సూచించారు. రైతులందరికీ మార్కెట్ వాల్యూ ప్రకారం సరైన మద్దతు ధరను అందించాలని డిమాండ్ చేశారు. అలాగే మండల అవసరాల కోసం స్థలాన్ని కూడా కేటాయించాలని అన్నారు. వారికి న్యాయం జరిగేంత వరకు పార్టీలకు అతీతంగా రైతుల తో కలిసి పోరాటానికి సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల రైతు సంఘం అధ్యక్షులు అమ్మగారి సదానంద రెడ్డి, బాలకృష్ణారెడ్డి, దేవేందర్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ, వాసుదేవ రెడ్డి,బండాల భాస్కర్, సూర్యనారాయణ,చంద్రారెడ్డి, ఆంజనేయులు యాదవ్, కుంటి మల్లేష్, పూర్రోళ్ల మల్లేష్, రవీందర్, కుంటి పెంటయ్య, బొల్లవోయిన శేఖర్,ఉషన్న రాజు రైతులు పాల్గొన్నారు.

## బొల్లారంలో ఘనంగా తిరంగాయాత్ర



**పటాన్‌చెరు, మే 25 (నినాదం న్యూస్):** బొల్లారం మున్సిపల్ పరిధిలో ఘనంగా తిరంగాయాత్ర నిర్వహించారు. ఆపరేషన్ సింధూర్లో భారత త్రివిధ దళాల విజయానికి యావత్ దేశం జేజేలు పలుకుతున్న వేళ, బొల్లారం ప్రజలు కూడా తమ సంఘీభావాన్ని తెలిపారు. కులమతాలకు, పార్టీలకు అతీతంగా మన వీర సైనికులకు సంపూర్ణ మద్దతు, అభినందనలు తెలియజేస్తూ ఈ యాత్రను చేపట్టారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని హనుమాన్ మందిరం నుండి కొత్త బస్టాండ్ వరకు ఈ తిరంగాయాత్ర కొనసాగింది. పెద్ద సంఖ్యలో ప్రజలు జాతీయ జెండాలను చేతబూని, దేశభక్తి నినాదాలు చేస్తూ యాత్రలో పాల్గొన్నారు. భారత సైనికుల త్యాగాలను, ధైర్యాన్ని స్మరించుకుంటూ, వారి విజయానికి సంతోషం వ్యక్తం చేశారు. ఈ యాత్ర బొల్లారం ప్రజల దేశభక్తిని, సైనికుల పట్ల వారి గౌరవాన్ని చాటింది. ఈ కార్యక్రమంలో సీఐ రవీందర్ రెడ్డి, పార్టీలకు అతీతంగా నాయకులు వి. చంద్రారెడ్డి, వి. హనుమంత్ రెడ్డి,కే. రాజిరెడ్డి,కెజెఆర్ ఆనంద్ కృష్ణ రెడ్డి, పి. జైపాల్ రెడ్డి,గుండ్ల మహేందర్ రెడ్డి, టీ. రవీందర్ రెడ్డి, పి. లక్ష్మా రెడ్డి,వి. వరప్రసాద్ రెడ్డి,బి. జైపాల్ రెడ్డి, పి. లక్ష్మణ్ రెడ్డి,పి.సీతారాం రెడ్డి,కె. హరికృష్ణ రెడ్డి,టీ. సాయి కిరణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్,బి. రాజగోపాల్,శ్రీధర్ రెడ్డి, వి. గోపాలమ్మ,టీ. మేఘన రెడ్డి,డి. స్రవంతి రెడ్డి, వి. వెంకటయ్య, పి.చంద్రయ్య,ఎస్ఐ దశరథ,తాహిర్, ఇమ్రాన్, పోలీస్ సిబ్బంది, బొల్లారం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణీ



**కుత్బుల్లాపూర్, మే 25 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ముప్పిడి సంమయ్య కు రూ.60,000/-, బొట్టు లత కు రూ.60,000/-, గౌరబోయిన రాజమ్మ కు రూ.28,500/-ల సిఎంఆర్ఆఫ్ చెక్కులు అందజేశారు. అనంతరం పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలను కలిసి ఆహ్వానాలు,వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిఎంఆర్ఆఫ్ ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థికంగా చాలా మేలు జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రతి సామాన్యునిడికి సంక్షేమ ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృఢ సంకల్పం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి దామోదర్ రాజానర్సింహా ప్రత్యేక చొరువతో ప్రభుత్వ ఆసుపత్రుల వైద్య సదుపాయాలు, సేవలు చాలా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళ సంఘాలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో రోడ్డు మరమ్మతులు

- త్వరలోనే పూర్తిస్థాయి రహదారి నిర్మాణం
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**పటాన్‌చెరు, మే 25 (నినాదం న్యూస్):** ఇంద్రేశం - దౌల్తాబాద్ రహదారి పూర్తిస్థాయి మరమ్మతుల కోసం త్వరలోనే నిధులు మంజూరు కానున్నాయని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఇంద్రేశం చౌరస్తా వద్ద పూర్తిస్థాయిలో ధ్వంసమైన రహదారిని ఎమ్మెల్యే జీఎంఆర్ పరిశీలించారు. వర్షాకాలంలో వాహనాలు వెళ్లేందుకు.. ప్రజలు నడిచేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు, ప్రజాప్రతినిధులు ఇటీవల తన దృష్టికి తీసుకొని రావడం జరిగిందని ఆయన తెలిపారు. వెంటనే సొంత నిధులతో ఇంద్రేశం చౌరస్తా వద్ద రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభించామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గ కేంద్రమైన పటాన్ చెరు పట్టణానికి ఇంద్రేశంతో పాటు. రామేశ్వరం బండ, పెద్దకంజర్ల, చిన్న కంజర్ల, ఐనోలు, బచ్చు గూడెం, పోచారం తో పాటు నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు ఈ రహదారినే వినియోగిస్తారని తెలిపారు. గతంలో ఇంద్రేశం నుండి పెద్దకంచెర్ల వరకు 22 కోట్ల రూపాయలతో రహదారి విస్తరణ పనుల కోసం నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. అనివార్య కారణాల వలన విధుల కేటాయింపు రద్దు కావడం మూలంగా.. తిరిగి రహదారి వరమ్మత్తులు చేపట్టారని. ప్రస్తుత ప్రభుత్వంలోని మంత్రులకు విజ్ఞప్తి చేయడం జరిగిందని తెలిపారు. తాత్కాలిక మరమ్మత్తుల కోసం ప్రభుత్వం 50 లక్షల రూపాయల నిధులు కేటాయించగా.. కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో పనులు ప్రారంభం కాలేవని తెలిపారు. తక్షణ మరమ్మతుల కోసం సొంత నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే మరో మారు ప్రభుత్వంతో చర్చించి పూర్తిస్థాయిలో రహదారి విస్తరణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు. బీరంగూడ కిష్టారెడ్డిపేట రహదారి విస్తరణ చేపట్టిన విధంగా ఇంద్రేశం నుండి పెద్దకంజర్ల వరకు రహదారి విస్తరణ పనులు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించడం జరిగిందని తెలిపారు.

భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ లాలు నాయక్, మాజీ ప్రజాప్రతినిధులు నర్సింలు, అంతిరెడ్డి, బండి శంకర్, శివారెడ్డి, రామచందర్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చిన మహానేత కేసీఆర్





- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, మే 25 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం 125 డివిజన్ కైసర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద 2బి.హెచ్.కె డిగ్నిటీ హౌసింగ్ ఫ్లాట్ ఓనర్స్ మెయింటెనెన్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాణా సంచా కాలుస్తూ, గజమాలలతో ఎమ్మెల్యే కు ఘనస్వాగతం పలుకుతూ పండుగ వాతావరణంలో కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే కెపి. మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చిన మనసున్న మహానేత, పేదల పక్షపాతి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ అని తెలిపారు . సుమారు 50 - 60 లక్షల విలువ గల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిరుపేదలకు అందించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు బేధాభిప్రాయాలు వీడి ఒక్కతాటిపై ఉండి సమస్యలు లేని సముదాయంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలను ఆదర్శవంతమైన సముదాయంగా నిలుపాలన్నారు. 2 బి.హెచ్.కే ఇళ్ల సముదాయాలలో నెలకొని ఉన్న సమస్యలను ఇప్పటికే పరిష్కరించామని, రానున్న రోజుల్లో కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, సమ్మయ్య యాదవ్, చెట్ల వెంకటేష్, దూలప్ప, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, సాయిబాబా, మహేష్, శివ నాయక్, నవీన్, ఆసిఫ్, ప్రసాద్, మహిళా నాయకురాలు మామి, 2బి.హెచ్.కె డిగ్నిటీ హౌసింగ్ ఫ్లాట్ ఓనర్స్ మెయింటెనెన్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు సాదుల వేణు, సలహాదారులు ఎస్.కె.సాజిద్, ఉపాధ్యక్షులు ఎం.డి. అతిక్ రెహమాన్, ప్రధాన కార్యదర్శి ఎస్.కె.వలీ, కోశాధికారి బింగి యాదగిరి, ఖాసీం, పి.వి.రావు, మనోహర్, శంకర్ గౌడ్, ఎండి. షాబాద్, హర్ష, కృష్ణ, హిరణ్య కుమార్, ప్రసాద్, నర్సింగ్ రావు, రజాక్, బాబు రెడ్డి, ఎండి. అంజాద్ ఖాన్, వంశీ, సత్యా రావు, ప్రమీల, లక్ష్మీ, శ్రీనివాస్, బ్రహ్మ నాయుడు, లోకేష్, కృష్ణ రాజ్, అంజి పాల్గొన్నారు.

## మత్స్య సహకార సంఘం అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, మే 25 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 132 జీడిమెట్ల డివిజన్ వెన్నెల గడ్డలోని ఎఫ్.సి.ఎస్ కన్వెన్షన్ నందు నిర్వహించిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం, జీడిమెట్ల శాఖ 5వ సర్వసభ్య సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చెరువులకు జీవం పోస్తూ మత్స్యకార వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు ఆర్థికాభివృద్ధిని అందించి, మత్స్య పారిశ్రామిక అభివృద్ధికి కృషిచేసిన గొప్ప నాయకుడు బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అని పేర్కొన్నారు. జీడిమెట్ల డివిజన్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అభివృద్ధికి సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఫిషరీస్ కో- అపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డిస్టిక్ ఫిషరీస్ ఆఫీసర్ సుకీర్తి, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జీడిమెట్ల శాఖ అధ్యక్షులు చిలుకూరి కృష్ణ, ఉపాధ్యక్షురాలు చిలుకూరి యాదమ్మ, ప్రధాన కార్యదర్శి మద్దూరి వీరేష్, డైరెక్టర్లు తాళ్ల వెంకటేష్, మన్నె శంకర్, అరికల లక్ష్మణ్, మద్దూరి సత్తెమ్మ, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లో పయనించాలి

- కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం కన్వీనర్ గడ్డం శ్రీనివాస్



**జవహర్‌నగర్ మే 25 (నినాదం న్యూస్):** మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రతి ఒక్కరు అంబేద్కర్ అడుగుజాడల్లో పయనించాలని ఆయన చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం రాష్ట్ర కన్వీనర్ గడ్డం శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 42వ జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం రాష్ట్ర కన్వీనర్ గడ్డం శ్రీనివాస్ హాజరై మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి వందనం సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ భారతదేశంలోని ప్రతి పౌరులకు విద్యా వైద్య ఉద్యోగ రంగాల్లో ముఖ్యంగా ప్రైవేట్ రంగాల్లో దళితులతో పాటు ఇతర వెనుకబడిన తరగతుల వారికి ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని వీటి కొరకై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం భారతదేశానికే కాక ప్రపంచానికి ఒక దిక్సూచి లాంటిదని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ కొందరు వాడు కాదని అంబేద్కర్ అందరివాడే అని తెలిపారు. సమ సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పేదరికం లేని భారత సమాజాన్ని సృష్టించాలని తద్వారా అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ఇదే మనము అంబేద్కర్ కు ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమానికి జవహర్ నగర్ మాదిగ సంక్షేమ కమిటీ అధ్యక్షుడు బైరపాక జేసు దాస్ చక్రవర్తి, మాల కుల సంక్షేమ అధ్యక్షులు దామాల ప్రభాకర్, బీఎస్పీ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు ఇలాకాంత్, బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామగిరి విజయశంకర్, నాగరాజు ,సారంగపాణి, భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి అధ్యక్షులు మహంకాళి భిక్షు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గ్రామ అధికారుల పరీక్ష

- కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజిగిరి, మే25,(నినాదం న్యూస్):** మేడ్చల్ మల్కాజగిరి జిల్లా కూకట్ పల్లి లో నిర్వహించిన గ్రామ పాలన అధికారి పరీక్షను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి డిఆర్ఓ హరిప్రియ తో కలిసి పరీక్ష నిర్వహణను పరిశీలించారు. ఆదివారం కూకట్ పల్లి లోని మహిళా డిగ్రీ కాలేజీలో జరుగుతున్న గ్రామ పాలన అధికారి పరీక్షను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రం పరిధిలో 144 సెక్షన్ అమలు జరుగుతున్నదని పరీక్ష ప్రశాంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

## దోమల నివారణకు ఫాగింగ్ చేయాలి

- ఫాగింగ్ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్



**నాచారం, మే 25 ( నినాదం న్యూస్) :** నాచారం డివిజన్ లో జరుగుతున్న ఫాగింగ్ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్. నాచారం డివిజన్ లో ప్రతిరోజు దోమల నివారణ కొరకై ఫాకింగ్ చేస్తూ ఉన్నాము. హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువులో ఉన్న గుర్రపు డెక్క పూర్తిగా తొలగించడంతో హెచ్ఎంటి చుట్టుపక్కల ప్రాంతాలలో దోమల సమస్య కొద్దిగా తక్కువ ఉన్నది. పటేల్ కుంట చెరువులో గుర్రపు డెక్క విపరీతంగా పెరగడంతో బాబా నగర్, ఎర్రగుంట, రామ్ రెడ్డి నగర్, నాచారం విలేజ్, అంబేద్కర్ నగర్ చుట్టుపక్కల ప్రాంతాల వారు విపరీతమైన దోమల సమస్యతో ఇబ్బంది పడుతున్నారని చెరువు చుట్టూ విధిగా ఫాగింగ్ చేయాలని ఎంటమాలజీ సూపర్వైజర్ పరమేష్ కు సూచించడమైనది.

## ప్రణాళిక బద్దంగా కాలనీల అభివృద్ధి

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్, మే 25 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 - గాజుల రామారం డివిజన్ "వీనస్ రాక్స్ హైట్స్" నందు సుమారు 36.80 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని అన్నీ ప్రాంతాలలో మౌలిక వసతులను కల్పించామన్నారు. రానున్న రోజుల్లో కూడా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్నీ ప్రాంతాలను ప్రణాళిక బద్దంగా, ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, చెట్ల వెంకటేష్, తెలంగాణ సాయి, చిన్నా చౌదరి, సమ్మయ్య యాదవ్, బాబీ చౌదరి, దూలప్ప, శివా నాయక్, జునైద్, ఆసిఫ్, ప్రసాద్, వీనస్ రాక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వీసీ. వేమా రెడ్డి, ప్రధాన కార్యదర్శి మురళీధర్ రెడ్డి, సలహాదారులు శివరాం ప్రసాద్, శంకర్ రెడ్డి, మధు, సంయుక్త కార్యదర్శి బాల నాగ దుర్గా, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

- ఎమెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్, మే 25 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లిలోని 15వ వార్డు ప్రణీత్ ఫ్లోరా కాలనీ సభ్యుల ఆహ్వాన మేరకు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు పర్యటించారు. ఇటీవల వారి కాలనీలో మంచినీటి కనెక్షన్లు ఏర్పాటు చేయించిన సందర్భంగా కాలనీ వాసుల ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా కాలనీలో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రతి కాలనీలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ భరత్ కుమార్, కాలనీ ప్రెసిడెంట్ నాగమణి, వైస్ ప్రెసిడెంట్ హరీష్, సభ్యులు పెద్దినేని, నాగరాజు, ఫ్లోరా అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



**నాచారం, మే 25 (నినాదం న్యూస్) :** సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆకునూరి రాణి 55 వేలు, రాములు 47 వేలు, కోకొండ స్వప్న 55 వేలు, సాయి రెడ్డి మౌనిక రెడ్డి 60 వేలు, తయార బేగం 37 వేలు, జెర్రీపోతుల బాలరాజు ? 60 వేలు, రావుల అశోక్ కుమార్ 47 వేలు చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్, ఈగ ఆంజనేయులుముదిరాజ్ ,ఉప్పల్ ,మల్లాపూర్,చిలకనగర్ డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్, కాప్రా సాయి గౌడ్, రాజేష్ ముదిరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుల తుమ్మల దేవి రెడ్డి, ఆకిటి అగం రెడ్డి, విట్టల్ నాయక్, శ్రీకాంత్ రెడ్డి, కుసంగుల సతీష్ ముదిరాజ్, అల్వాల్ భాస్కర్, అలుగురా అనిల్, జనగాం రామకృష్ణ, విజయ్, సతీష్ సత్యనారాయణ, పూజారి హనుమంతు, అమర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఔదార్యం చాటుకున్న సామిల్ వ్యాపారి ప్రభాకర్

### -మునిసిపల్ సిబ్బందికి విందు భోజనం.. కొత్త బట్టల పంపిణీ



**.జమ్మికుంట, మే 25 (నినాదం న్యూస్):** హుజురాబాద్ పట్టణంలోని ప్రతాపవా డకు చెందిన నవజీవన్ సామిల్ వ్యాపారి రావుల ప్రభాకర్ మున్సిపల్ సిబ్బంది సుమారు 150 మందికి పైగా విందు భోజనం పెట్టడంతో పాటు కొత్త బట్టలను అందజేసి తన ఔధార్యాన్ని చాటుకున్నాడు. వివరాలలోకి వెళితే ఇలా ఉన్నాయి. పట్టణానికి చెందిన సామిల్ వ్యాపారి రావుల ప్రభాకర్ – శ్రీమతి దంపతుల కుమారుడు రావుల నాగేంద్ర– తారల వివాహ రిసెప్షన్ ఆదివారం స్థానిక వెంకటసాయి గార్డెన్ లో రంగ రంగ వైభవంగా నిర్వహించారు. ప్రభాకర్ శ్రీమతి దంపతులు కుమారుని వివాహాన్ని పురస్కరించుకొని హుజురాబాద్ మునిసిపల్ కార్మికులు 150 మందికి పైగా కుటుంబాలతో సహా ఆహ్వానించి పెళ్లి విందు భోజనం పెట్టడంతో పాటు మహిళలకు చీరలు, జాకెట్ పీసులు అందజేయగా పురుషులకు ప్యాంటు, షర్టు పీస్ లను అందజేశారు. వివాహానికి హాజరైన బంధుమిత్రులతో పాటు హుజురాబాద్ పట్టణానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు అందరూ అతిథుల చేతుల మీదుగా మున్సిపల్ సిబ్బందికి బట్టలను అందజేశారు. పెళ్లి విందుకు ఆహ్వానించడమే ఎంతో భారంగా భావించే నేటి తరుణంలో ప్రభాకర్ తన కుమారుని వివాహాన్ని పురస్కరించుకొని కుమ్మరివాడ, ప్రతాపవాడ, ఫకీర్వాడ, శివాజీ నగర్, హనుమాన్ టెంపుల్ ఏరియా, వరంగల్ రోడ్ ఏరియా, విద్యానగర్ తదితర ప్రాంతాలకు చెందిన సుమారు రెండు వెయ్యిల మందికి పైగా ప్రజలను ఆహ్వానించి (పెళ్లి)విందు భోజనం ఏర్పాటు చేశారు. ప్రభాకర్ శ్రీమతి దంపతులు మున్సిపల్ సిబ్బందికి సుమారు 75 వేలకు పైగా విలువ చేసే బట్టలను పంపిణీ చేసి తమ ఔదార్యంను చాటుకున్నందుకు మున్సిపల్ సిబ్బంది కృతజ్ఞతలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు అభినందనలు తెలిపారు.

## అందుబాటులో లేని జీలుగా విత్తనాలు

- అధికారులు స్పందించి రైతులకు విత్తనాలు సరఫరా చేయాలి
- తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము



**.జమ్మికుంట, మే 25 (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా ఖరీఫ్ సీసన్ లో రైతులకు పచ్చి రొట్టె విత్తనాలను సబ్సిడీ పై వెంటనే అందజేయాలనీ తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము డిమాండ్ చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే రైతులు అత్యధికంగా వరి సాగు చేస్తున్నారని అన్నారు. పచ్చి రొట్టె ఎరువుగా వాడే జీలుగ, పెసరు, విత్తనాలు సబ్సిడీపై కొనుగోలు చేసి ప్రతి యేటా మే నెల రైతులకు సరైన సమయం అన్నారు. ఈ సంవత్సరం రుతుపవనాలు ముందుగా వస్తున్నాయని వాతావరణ శాఖ పలుమార్లు సూచించినప్పటికీ. జూన్ నెల వస్తున్నా ఇప్పటివరకు పచ్చి రొట్టె విత్తనాలను రైతులకు సరఫరా చేయడంలో వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి కరీంనగర్ జిల్లాలో పచ్చి రొట్టె ఎరువుగా వాడే జీలుగ విత్తనాలను సత్వరమే సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం తరపున డిమాండ్ చేస్తున్నామని రైతులకు సరైన సమయంలో విత్తనాలను అందించలేని అధికారుల నిర్లక్ష్యంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

### యువకుడికి జాతీయస్థాయి

## గ్రేట్ పీపుల్ మేనేజర్స్ అవార్డు ప్రదానం



**.జమ్మికుంట, మే 25 (నినాదం న్యూస్):** హుజురాబాద్ పట్టణానికి చెందిన శ్రీ లక్ష్మీ ఫిల్లింగ్ స్టేషన్ యజమాని ఆడెపు సూర్యం సంధ్యారాణి దంపతుల కుమారుడు ఆడెపు ధీరజ్ జాతీయస్థాయి గ్రేట్ పీపుల్ మేనేజర్స్ అవార్డు ముంబైలో అందుకున్నారు. భారతదేశవ్యాప్తంగా టాప్ 100 గ్రేట్ పీపుల్ మేనేజర్స్ ఆఫ్ ఇండియా సెలెక్ట్ చేయగా అందులో నుండి హుజురాబాద్ కు చెందిన ఆడెపు ధీరజ్ ఎంపిక కాగా రెండు రోజుల క్రితం ముంబాయిలో నిర్వహించిన జిఎంఐ సమ్మిట్ లో గ్రేట్ మేనేజర్ ఇన్స్టిట్యూట్ ఇన్ గ్రేట్ మేనేజర్స్ లీగ్ సమ్మేటివ్ 2025 ఇన్ టాటా థియేటర్ ఎన్సిపిఏ లో ఆయనకు అవార్డును, సర్టిఫికెట్ ను అందజేశారు. దేశంలోనే వందమంది వ్యాపారవేత్తలలో హుజురాబాద్ కు చెందిన ధీరజ్ ఎంపిక కావడం జిల్లాకే కాదు తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం అని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా ఆయనకు మిత్రులు, శ్రేయోభిలాషులు, వ్యాపారులు అభినందనలు తెలిపారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

### -ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**.మల్యాల, మే 25 (నినాదం న్యూస్):** ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశలను కొనసాగిద్దామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు .ఆదివారం మండలంలోని సర్వపూర్ పరిధి లోగల కొత్త పెల్లి లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రజల హక్కులను రక్షించే గొప్ప ఆయుధమన్నారు. ఆయన చూపిన మార్గంలో నడిచినప్పుడే ప్రగతి పథంలోకి చేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లీశ్వరి శ్రీనివాస్ గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనంద్ రెడ్డి ,దారం ఆది రెడ్డి ,మల్యాల సిఐ నీలం రవి మేక లక్ష్మణ్ ముత్యం శంకర్ ,శనిగరపు తిరుపతి, జంగిలి హనుమంతు, సదాశివరెడ్డి, నలవాల సంజీవ్, మిలిటరీ శీను, బండి రవి గౌడ్, సంత ప్రకాష్ రెడ్డి, రమణ, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు

- బ్లడ్ క్యాన్సర్‌తో పోరాడుతున్న చిన్నారి..చికిత్సకు 40 లక్షలు
- దాతల చేయూత కోసం తండ్రి ఆరాటం



**.జమ్మికుంట, మే 25 (నినాదం న్యూస్):** రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబం.. మెకానిక్ గా పని చేస్తూ కుటుంబ భారాన్ని మోస్తున్న ఆ ఇంటిలో ఓ చిన్నారి క్యాన్సర్ బారిన పడడంతో దిక్కుతోచని స్థితిలో దాతల చేయూత కోసం ఎదురు చూస్తున్నాడు. జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామానికి చెందిన బండారి శ్యాంసుందర్ స్రవంతి దంపతులకు ఇద్దరు పిల్లలు కొడుకు,కూతురు. బండారి శ్రీహాన్ ఎనిమిది సంవత్సరాల బాలుడు గత కొద్ది రోజుల క్రితం తీవ్రంగా అస్వస్థతకు గురికాగా స్థానిక ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించగా ప్లేట్లెట్స్ తక్కువ కావడంతో హైదరాబాద్ రెయిన్బో ఆసుపత్రికి తరలించారు. చికిత్స చేయిస్తున్న తరుణంలో బాలుడికి బ్లడ్ క్యాన్సర్ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయింది. చికిత్స కోసం 40 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలుపగా ఇప్పటికే ఆ తండ్రి దాదాపు 7 లక్షల రూపాయలను వైద్యానికి ఖర్చు చేశాడు. చిన్నారికి వైద్యం చేయించే డబ్బులు లేక నానా అవస్థలు పడుతున్నాడు. బాలుడు చికిత్స కోసం మానవత్వం ఉన్న దాతలు సహకరించి చేయూతని అందించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాలుడి పరిస్థితిని అర్థం చేసుకొని ప్రభుత్వం ఆర్థికంగా చేయితనాన్నించాలని పలువురు స్థానికులు కోరారు.

# బిఆర్ఎస్ ప్రజాస్వామ్య పార్టీ.. ప్రతి ఒక్కరి అభిప్రాయాలను తెలుపవచ్చు


- కెసిఆర్ మా నాయకుడు వారి బాటలో ప్రతి ఒక్క కార్యకర్త నడుచుకుంటారు
- మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**.కరీంనగర్, మే 25(నినాదం న్యూస్):** కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని 20 డివిజన్లో గల ఆరేపల్లిలో ఆదివారం రోజున స్మశాన వాటికలో అభివృద్ధి పనులు మరియు కల్వర్టు నిర్మాణానికి నగర బి ఆర్ ఎస్ అధ్యక్షులు చల్ల హరి శంకర్ స్థానిక డివిజన్ మాజీ కార్పొరేటర్ తుల రాజేశ్వరి బాలయ్యలతో కలిసి ఎమ్మెల్యే గంగుల భూమి పూజ చేశారు.పనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే గంగులకు డివిజన్ వాసులు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్చాలను అందించి శాలువాతో సత్కరించారు. ప్రారం భోత్సవం అనం తరం ఎమ్మెల్యే గంగుల మాట్లా డుతూ.. డివిజన్ గతంలో గ్రామ పంచాయ తీగా ఉండేదని, డివిజన్ వాసులకు స్మశాన వాటిక లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నార ని..స్మశాన వాటిక నిర్మాణానికి 15వ ఫైనాన్స్ నిధుల నుండి సుమారు 49. 50 లక్షల రూపాయలను వెచ్చించి అభివృద్ధి చేయనున్నట్టు తెలిపారు. అదేవిధంగా ఆరేపల్లి నుండి రాణిపూర్ నగునూరు దుర్గామాత ఆలయానికి వెళ్లే దారిలో సాధారణ నిధుల ద్వార సుమారు 12 లక్షల రూపాయలను వెచ్చించి కల్వర్టును నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఎన్నారైల ఆధ్వర్యంలో జూన్ రెండవ తేదీన అమెరి కాలో డలాస్ లో తెలంగాణ ఆవిర్భావ వేడుకలను నిర్వహిస్తున్నారని.. ఆ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు తాను, కరీంనగర్ జిల్లాకు చెందిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ లు హాజరవుతున్నట్టు తెలిపారు.టీఆర్ఎస్ పార్టీ ఏర్పడి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఇటీవల సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నామని గుర్తు చేశారు. ప్రతియ డాన్స్ రెండవ తేదీన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని ఈఏడు మాత్రం ప్రత్యేకంగా అమెరికాలో ఎన్నారైల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినటువంటి ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు దాదాపు ఎమ్మెల్యేలందరం హాజరవుతు న్నట్టు తెలిపారు.ఈ నెల 31న న్యూయార్క్ లో బిఆర్ఎస్ ప్రిలిమినరీ సమావేశం ఉంటుందని తెలిపారు. సుమారు 12 రోజులపాటు ఈ పర్యటన ఉంటుందన్నారు.ఎమ్మెల్సీ కవిత కెసిఆర్ కు రాసిన లేక పై ఎమ్మెల్యే గంగుల మాట్లాడారు.బిఆర్ఎస్ పార్టీ ప్రజాస్వామ్య బద్ధంగా ఉన్న పార్టీ అని ప్రతి ఒక్కరి అభిప్రాయాలను వారు తెలియజేయ వచ్చునని కానీ బహిరంగ లేక రాయడం కాకుండా కెసిఆర్ కు వ్యక్తిగతంగా విషయాలను చెప్పి ఉంటే బాగుండు అని కేటీఆర్ చేసిన వాఖ్యలను తాను కూడ ఏకీభవిస్తున్నట్టు తెలిపారు. కెసిఆర్ మాకు నాయకుడని వారి బాటలో ప్రతి ఒక్క కార్యకర్త నడుచుకుంటారు అన్నారు. కెసిఆర్ ఆదేశాలను పాటిస్తామన్నారు. కవిత పార్టీ పెట్టడంఅనేది ఊహాగానాలే అని కొట్టిపడేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట నగర బి ఆర్ ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ కార్పొరేటర్లు తుల బాలయ్య, జంగిలి సాగర్, జంగిలి ఐలేందర్ యాదవ్, దిండిగాల మహేష్, నాయకులు పిల్లి మహేష్ గౌడ్,మాజీ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, మాజీ సూడా డైరెక్టర్ నేతి రవివర్మా ఆరెపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డు గ్రహీత పాండును సన్మానించిన నాయకులు

- అణగారిన వర్గాలకు పాండు చేసిన సేవలు అభినందనీయం
- బీసీ నేత జక్కే వీరస్వామి గౌడ్



**.జమ్మికుంట, మే 25 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామంలో దళితరత్న అవార్డు గ్రహిత బత్తుల పాండును బీసీ ఐక్య సంఘర్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొల్లూరి శంకర్ సర్వాయిపాపన్న మోకుదెబ్బ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భముగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కొల్లూరి శంకర్ మాట్లాడుతు అణగారిన వర్గాల గొంతుక బత్తుల పాండు అని కొనియాడారు.అనంతరం జక్కే వీరస్వామిగౌడ్ మాట్లాడుతు నా మిత్రుడు నాలో చైతన్యం నింపి నాకు సామాజిక ఉద్యమ ఓనమాలు నేర్పి నిఖార్సయిన ఉద్యమ కారునిగా తీర్చిదిద్ది నాకు ఉద్యమ నేపద్యాన్ని అందించిన గురు సామానులు బత్తుల పాండు కు దళిత రత్న అవార్డు రావటం గర్వ కారణం అని వీరస్వామిగౌడ్ అన్నారు.ఈ రోజు గౌడ జాతిని బీసీ ఉద్యమాన్ని ముందుకు తీసుకు పోయి సేవ చేసే అవకాశం కల్పించి ఈ ప్రాంత బహుజన ఉద్యమానికి కారకుడు బత్తుల పాండు అని వీరస్వామిగౌడ్ అన్నారు.తన ఆశయ సాధన సర్వాయిపాపన్న అంబేత్కర్ కాన్సిరాం కొరకు పాటు పడుతు ముందుకు పోతన్నానని వీరస్వామిగౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వాయిపాపన్న మోకుదెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు గండి రంజిత్ కుమార్ గౌడ్ జమ్మికుంట మండల కార్యదర్శి జక్కే రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**.జమ్మికుంట, మే 25 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలంలోని కోరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2004–05 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులంతా కలిసి అపూర్వ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారికి విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం స్నేహితులంతా ఒకచోట కలిసి వారి పాత జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకోవడం తోపాటు ప్రస్తుతం వారు చేస్తున్న వివిధ రకాల వృత్తుల తో పాటు అనేకమైన విషయాలను ఒకరికొకరు ఆప్యాయంగా పంచుకొని ఆనందంగా గడిపారు. 20 సంవత్సరాల తర్వాత ఒకే చోట కలుసుకోవడం సంతోషంగా ఉందని ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కష్టసుఖాలను పంచుకున్నారు. ఉపాధ్యాయుల మార్గదర్శకం వల్లనే తాము ఈ స్థాయిలో ఉన్నామని పలువురు విద్యార్థులు తెలిపారు.

## ఇసుక అక్రమ రవాణాను అడ్డుకుంటాం

- రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్



**.కరీంనగర్, మే 25(నినాదం న్యూస్):** కరీంనగర్ జిల్లాలో ఊటూరు, చల్లూరు, పోతిరెడ్డిపల్లి. కొండపాక ఇతర గ్రామాల్లో ఇసుక తవ్వకాలు.క్వారీలు ఏర్పాటును రద్దు చేయాలి. అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణాను వెంటనే ఆపేయాలి.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. అక్రమంగా ఇసుక తవ్వకాలు. క్వారీలను రద్దు చేయాలి. అక్రమ ఇసుకను తరిల్లిస్తున్న వారిని ప్రభుత్వం జైలులో వేయాలని .రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియారాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్.డిమాండ్ చేశారు.సహజ సంపదను ఇష్టా నుసారంగా దోచుకెళ్తున్న కోట్లు అక్రమ ఇసుక రవాణా మాఫియాను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలిని, అనుమతులు లేకుండా తవ్వకాలు చేసి ఇసుక క్వారీలు ఏర్పాటు చేసి ఇసుక రవాణా చేస్తున్నారని ఆరోపించారు. కొన్ని పర్మిషన్ ఉన్న వరకు కాకుండా అనుమతులకు మించి ఇసుకను తరిల్లిస్తున్నారని ఇసుక లారీల వలన గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,రాత్రి. పగలు తేడా లేకుండా నిరంతరం ఇసుక మాఫియా ఇసుక తవ్వకాలు చేసి లారీలతో తార్లీస్తు. ఇష్టారాజ్యంగా ఇసుక లారీలు రోడ్లు ఇరువైపులా అపుతూ అగి ఉన్న ఇసుక లారీలతో గ్రామ ప్రజలు భయాందోళనతో ప్రాణాలను అర చేతిలో పెట్టుకుని జీవిస్తున్న ప్రజలు బయటకు రాకుండా ప్రాణాలతో వణుకుతున్నా రు. ఇసుక రవాణా చేస్తున్న లారీలు కావాలని లారీలా హారన్లతో గ్రామ ప్రజలుకు ఇబ్బందులు తెస్తున్నారు.ఇసుక అక్రమ రవాణా వల్ల గ్రామ ప్రజలు ఇంత ఇబ్బందులు పడుతుం టే. సంబంధిత అధికారులు అవినీతి మత్తులో ఉన్నారని ఇసుక రవాణా మాఫియాకు వత్తాసు పలుకుతూచూసి, చూడనట్లు వ్యవరిస్తున్నారని మండిపడ్డారు. కోట్లు రూపాలతో గ్రామాల్లో ప్రభుత్వం రోడ్డు నిర్మాణం చేసి ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చింది ఇసుక అక్రమ రవాణా మాఫియా మాత్రం ఇసుక లారీలతో రోడ్లను ఇసుక లారీలతో ప్రజలను. రోడ్లను ధ్వంసం చేస్తున్నారని కుతాడి శివరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక అక్రమ రవాణా లారిల వల్ల గ్రామ ప్రజలు భయంతో బంతుకుతున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఇసుక అక్రమ రవాణాను రద్దు చేసి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న వారిపై క్రిమినల్ కేసు పెట్టి జైలుకు పంపాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఇటు ప్రజాధనాన్ని, ప్రభుత్వం ప్రజల కోసం గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన రోడ్లను ధ్వంసం చేస్తున్న వారిని. లారీలతో ఇసుకను తరిల్లిస్తున్న ఇసుక రవాణా మాఫీయా చేస్తున్న వారిని వెంటనే అరెస్టు చేసి క్రిమినల్ కేసు పెట్టి జైలుకు పంపించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ద్వారా ప్రజలతో. పార్టీ కార్యకర్తలతో ర్యాలీతో ఇసుక అక్రమ రవాణాను.ఇసుక క్వారీలను ప్రజలతో ఆపుతామని హెచ్చరించారు.

### అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి

## వెంకట్ ఫౌండేషన్ ఎక్సలెన్స్ అవార్డు



**.కరీంనగర్, మే 25(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర విద్యారంగంలో అత్యుత్తమ ఫలితాలను సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నందుకు తనకు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, వివిఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.వి. నరేందర్ రెడ్డి కి నేడు స్థానిక కరీంనగర్ శివారులోని ఒక ప్రైవేటు వేడుక మందిరంలో వెంకట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక వేడుకలో వివి లక్ష్మీనారాయణ రిటైర్డ్ ఐపిఎస్ పూర్వ జాయింట్ డైరెక్టర్ సిబిఐ, గంప వెంకట్ ఫౌండర్ చైర్మన్ వెంకట్ ఫౌండేషన్, ఇతర అతిధుల చేతుల మీదుగా వెంకట్ ఫౌండేషన్ వై రఘునాథం ఎక్సెలెంట్ అవార్డు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి మార్గదర్శకంగా నిలుస్తున్నందుకుగాను, ఎంతో మంది విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందిస్తు, అల్ఫోర్స్ విద్యాసంస్థల ద్వారా అత్యుత్తమ విద్యను అందిస్తూ, తెలంగాణ రాష్ట్ర విద్యారంగాలలో సమూలమైన మార్పులు తెస్తున్నందుకుగాను నేడు వై.రఘునాథం ఎక్సెలెంట్ అవార్డు ప్రదానం చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత 35 సంవత్సరాలుగా విద్యారంగానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల ద్వారా అత్యుత్తమ సేవలను అందిస్తున్నామని, ఎంతోమంది విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దడమే కాకుండా వారిని ప్రతిష్టాత్మక స్థానాలలో స్థిరపడేందుకు ప్రోత్సాహం అందిస్తున్నా మని చెప్పారు. అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఈ అవార్డు బాధ్యత మరింత రెట్టింపు చేసిందని ఈ అవార్డు రావడానికి కృషి చేస్తున్న సిబ్బందికి, ప్రోత్సాహాన్ని అందిస్తున్న తల్లిదండ్రులకు అంకితమిస్తున్నానని తెలుపుతూ సహకారం అందిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

### మద్యం సేవించి వాహనాలు

## నడిపితే కఠిన చర్యలు తప్పవు

### -జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్



**.జమ్మికుంట, మే 25 (నినాదం న్యూస్) :** మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు. జమ్మికుంట పట్టణ పరిధిలో గత వారం రోజుల నుండి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టగా 25 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారని ఆయన తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారందరినీ శనివారం హుజురాబాద్ కోర్టులో హాజరుపరచగా వారికి 31,000 వేలు జరిమానా విధించారని వారు పేర్కొన్నారు. ఇకపై తరచుగా మద్యం సేవించి డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే లైసెన్స్ రద్దుచేసి జైలుకు పంపిస్తామని మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదాలు జరుగుతాయని దీని ద్వారా మీ కుటుంబ సభ్యులతో పాటు ఎదుటి వారి కుటుంబ సభ్యులు కూడా రోడ్డున పడతారని సిఐ తెలిపారు. సురక్షితమైన ప్రయాణంతో అందరికీ లాభంగా ఉంటుందని మద్యం సేవించి వాహనాలు నడపకూడదని తల్లిదండ్రులు మీ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## కాలనీల అభివృద్ధికి అన్ని విధాల కృషి



**.అల్వాల్, మే 25 (నినాదం న్యూస్):** డైనమిక్ గౌరవ శాసన సభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశానుసారం కేశవ్ నగర్ వాసుల పిలుపు మేరకు వాళ్ళు ఎదురుకుంటున్న సమస్యల పై పాదయాత్ర చేసి సమస్యలు అడిగి తెలుసుకోవడం మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ నీరుకొండ జగదీష్ గౌడ్ అన్నారు..గత పదిహేను రోజుల కిందట పవర్ బోర్ రిపేర్ కొరకు నాకు ఫోన్ చేయడం తో వాటర్ వర్క్స్ డిపార్టుమెంటు తో చర్చించి రిపేర్ చేయించానన్నారు కాలనీ వాసుల కోరిక మేరకు అక్కడ ఉన్న ప్రభుత్వ భూమి లో మహిళా సంఘాల ప్రతి నెల జరగబోయే సమైక్య మీటింగ్ కొరకు ఒక కమ్యూనిటీ హాల్ నిర్మించాలని అడిగారని అన్నారు. కాలనీ లో ఫాగింగ్,స్ట్రీట్ లైట్స్,డ్రైనేజీ లాంటి సమస్యలు తెలిపారని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానన్నారు.ఈ సమస్యల పై ఎం ఎల్ ఏ గారితో చర్చించి అతి త్వరలో ఈ సమస్య లు అన్ని పూర్తి చేస్తానని కాలనీ వాళ్ళతో అన్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ గౌడ్,ప్రవీణ్ గౌడ్,జనార్ధన్,బాలకృష్ణ,ప్రదీప్ గౌడ్,అమర్,యశోద,లత,విజయ లక్ష్మి, జయమ్మ పద్మమ్మ,ఈశ్వరమ్మ,సుగుణ తదితరులు పాలుగొన్నారు.

## వైరా టిడిపి టౌన్ అధ్యక్షుడిగా బొల్లెపల్లి శ్రీనివాసరావు



**.వైరా మే 25 (నినాదం న్యూస్) :** ఆదివారం వైరా తెలుగుదేశం పార్టీ ఆఫీసులో వైరా టౌన్ అధ్యక్షుడిని ఎన్నుకొనుటకు సమావేశము నిర్వహించటం జరిగినది. వైరా నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి రామనాథం హాజరై వారి సమక్షంలో వైరా టౌన్ అధ్యక్షుడిగా బొల్లెపల్లి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడుగా పమ్మి అర్జున్ రావు, ప్రధాన కార్యదర్శి గుడ్ల నాగేశ్వరరావుకార్యనిర్వాహక కార్యదర్శులు, చావా రవి, తూనాటి సత్యం,గుడ్ల శేషు, కందిమల్ల శ్రీనివాసరావు ,హరి, రమేష్, దావులూరి దినేష్, పాసుంగులపాటి శ్యాంసుందర్ వీళ్లను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ చెరుకూరి చలపతి రావు హాజరు కావడం జరిగింది మండల నాయకులు మోతుకూరి వెంకటేశ్వరరావు, మందవడపు మసూధన రావు, అమరనేని వేణు, సూర్యదేవర వెంకటకృష్ణ, మద్దినేని రామారావు, చావా కాంతారావు,చావా రవి, కొమ్మిడిచెట్టి శ్రీధర్, నారాయణ కోటదాసు, వడ్డెబోయిన అయ్యప్ప పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు హాజరయ్యారు.

## ఈ గింజలు తింటే..
# ఈజీగా బరువు పెరుగుతారు..!



**హెంప్ సీడ్స్ ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులకు మంచి వనరు. 100 గ్రాముల హెంప్ సీడ్స్ లో సుమారు 30 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఇవి ఒమేగా 3, ఒమేగా 6 వంటి ముఖ్యమైన కొవ్వు ఆమ్లాలను కూడా అందిస్తాయి.**

**ఇవి కండరాల పెరుగుదలకు, గుండె ఆరోగ్యానికి తోడ్పడతాయి. ఈ గింజలను సలాడ్లు, స్మూతీలలో లేదా కూరగాయలతో కలిపి తినడం మంచిది.**

**పొద్దుతిరుగుడు గింజలు ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్ %జు%తో నిండి ఉంటాయి. 100 గ్రాముల పొద్దుతిరుగుడు విత్తనాల్లో సుమారు 20.8 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. విటమిన్ %జు% మీ చర్మానికి, రోగనిరోధక శక్తికి మేలు చేస్తుంది. వీటిని స్నాక్స్ లా నేరుగా తినవచ్చు లేదా వివిధ వంటకాల్లో చేర్చుకోవచ్చు.**

అవిసె గింజల్లో ప్రోటీన్, ఫైబర్, ఒమేగా 3 ఎక్కువగా ఉండి శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. 100 గ్రాముల అవిసె గింజల్లో సుమారు 18.3 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఇవి జీర్ణక్రియకు సహాయపడుతూ శరీరంలో శక్తిని పెంచుతాయి. ఈ గింజలను పొడి చేసి స్మూతీలు లేదా ఓట్స్ పై చల్లి తినడం మంచిది.

గుమ్మడికాయ విత్తనాలు శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలతో నిండి ఉంటాయి. 100 గ్రాముల గుమ్మడికాయ విత్తనాల్లో సుమారు 18.6 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. మెగ్నీషియం, జింక్ వంటి ఖనిజాలు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఈ విత్తనాల్లో పుష్కలంగా ఉంటాయి. వీటిని నేరుగా లేదా వంటకాల్లో కలిపి తినవచ్చు.

చియా విత్తనాలు చిన్నవైనా చాలా శక్తివంతమైనవి. 100 గ్రాముల చియా విత్తనాల్లో సుమారు 16.5 గ్రాముల ప్రోటీన్ తో పాటు అధిక ఫైబర్, ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇవి శరీరంలో శక్తిని పెంచి జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి. రాత్రిపూట నీటిలో నానబెట్టి, స్మూతీలు లేదా ఓట్స్ లో కలిపి తినడం వల్ల బరువు పెరగడానికి బాగా సహాయపడతాయి.

బరువు పెరగాలనుకునే వారు ఈ విత్తనాలను రోజూవారీ ఆహారంలో చేర్చుకుంటే మంచి ఫలితాలు చూస్తారు. వీటి వల్ల కేవలం బరువు మాత్రమే కాదు.. శరీరానికి శక్తి, ఆరోగ్యం కూడా మెరుగుపడతాయి.

## డైట్ ప్లాన్ అక్కర్లేదు.. ఈ డ్రింక్ ఒక్కటుంటే చాలు..!
# బరువు ఇట్టే తగ్గుతారు..!



**నిద్రలేవగానే ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీటిని తాగితే అది జీర్ణవ్యవస్థను ఉత్తేజపరుస్తుంది. ఈ నీటిలో దాల్చిన చెక్కను వేసి రాత్రంతా నానబెట్టి ఉదయం తాగితే అది శరీరంలో పేరుకుపోయిన అనవసరమైన కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది కేవలం నీరు కాదు.. ప్రకృతి ఇచ్చిన ఒక మెటబాలిజం బూస్టర్ అని చెప్పవచ్చు. దాల్చిన చెక్కలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని కొవ్వు కణాలపై పని చేసి కొవ్వును తగ్గించడంలో సహాయపడతాయి. ఇది మెటబాలిజం వేగాన్ని పెంచుతుంది. ఫలితంగా శరీరం వేగంగా శక్తిని ఉత్పత్తి చేస్తుంది. దీని వల్ల జిమ్ కి వెళ్లకుండానే కొంత వరకు బరువు తగ్గడం సాధ్యపడుతుంది.**

దాల్చిన చెక్క నీరు రక్తంలో గ్లూకోజ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది ఆకలిని తగ్గిస్తుంది. తక్కువగా తినడం వల్ల అదనపు క్యాలరీలు పెరగకుండా ఉంటాయి. ఇది బరువు నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది జీర్ణక్రియకు సహాయపడి ఆహారం సులభంగా జీర్ణమయ్యేలా చేస్తుంది. తిన్న ఆహారం బాగా అరిగిపోవడంతో పాటు శరీరానికి అవసరమైన పోషకాలు బాగా అందుతాయి. అజీర్తి వంటి సమస్యలు దూరమవుతాయి. జీర్ణవ్యవస్థ బాగా ఉండటం వల్ల శరీరం తేలికగా అనిపిస్తుంది. ఈ నీటిని తాగడం వల్ల శరీరంలోని హానికరమైన రసాయనాలను బయటకు పంపే ప్రక్రియ వేగవంతమవు తుంది. దీన్ని డీటాక్స్ డ్రింక్ గా కూడా పరిగణించవచ్చు. విష పదార్థాలు బయటకు వెళ్లడం వల్ల చర్మం తాజాగా మెరుస్తుంది. శరీరం లోపల శుభ్రంగా ఉంటుంది. ఈ డ్రింక్‌ను తయారు చేయడం చాలా సులభం. రాత్రి పూట ఒక గ్లాసు తాగే నీటిలో చిన్న ముక్క దాల్చిన చెక్క వేసి మూతపెట్టి ఉంచాలి. అది నానిన తర్వాత ఉదయం గోరువెచ్చగా చేసి తాగాలి. ఖాళీ కడుపుతో తాగడం వల్ల దీని ప్రభావం ఎక్కువగా ఉంటుంది.



## అధిక యూరిక్ యాసిడ్‌తో
# అవస్థ పడుతున్నారా..?
## ఈ పండు పచ్చిగా తింటే సమస్యకు చెక్..!

**అధిక యూరిక్ యాసిడ్ ఇటీవలి కాలంలో ఒక సాధారణ సమస్యగా మారింది. ఇటీవలి ఆహారపు అలవాట్లు, జీవనశైలి అలవాట్ల కారణంగా అధిక యూరిక్ యాసిడ్ సమస్య చాలా మందిని వేధిస్తోంది.**

యూరిక్ యాసిడ్ అనేది మన శరీరంలోని ప్యూరిన్ అనే రసాయనం విచ్ఛిన్నం కావడం వల్ల ఏర్పడే వ్యర్థ పదార్థం. కీళ్ల నొప్పులు, వాపులు, నడవడానికి ఇబ్బంది వంటి సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. కొన్నిసార్లు అది తీవ్రంగా పెరిగితే ఇంటి నివారణలు కాకుండా చికిత్స అవసరంగా మారుతుంది. అయితే, శరీరంలో యూరిక్ యాసిడ్ పెరిగినప్పుడు పాటించాల్సిన కొన్ని చిట్కాలు అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..





శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో పచ్చి బొప్పాయి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ సి, ఫైబర్, మెగ్నీషియం, కాల్షియం వంటి పోషకాలు ఉంటాయి. ఇవి యూరిక్ యాసిడ్‌ను నియంత్రించడంలో సహాయపడతాయి. శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడానికి పచ్చి బొప్పాయి కషాయాన్ని తయారు చేసి ఉదయం ఖాళీ కడుపుతో తాగవచ్చు. పచ్చి బొప్పాయిని చిన్న ముక్కలుగా కోయండి. ఇప్పుడు ఒక గిన్నెలో ఒక గ్లాసు నీరు పోయాలి. బొప్పాయి ముక్కలు వేసి దాదాపు 5 నిమిషాలు ఉడికించాలి. తరువాత మిక్సీలో వేసి రుబ్బుకోవాలి. ఇప్పుడు ఈ కషాయాన్ని ఒక కప్పులోకి వడకట్టండి. దానికి కొంచెం రాతి ఉప్పు వేసి తాగాలి.



మాంసం తినే చాలా మంది చేపలు శరీరానికి చాలా ప్రయోజనకరం, ఆరోగ్యకరంగా భావిస్తారు. పోషకాహార నిపుణులు కూడా ఇదే చెబుతున్నారు. కాబట్టి వాటిని ఎక్కువగా తినడానికి ఇష్టపడతారు.అదనంగా, ఇది కళ్ళకు కూడా మంచిదని వైద్యులు చెబుతున్నారు. చేపలలో 35-45 శాతం ప్రోటీన్ ఉంటుంది. ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు కూడా అధికంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడతాయి. ఇతర మాంసాలతో పోలిస్తే చేపలలో కొవ్వు శాతం తక్కువగా ఉంటుంది. అందువల్ల, ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది.చేపలు తినేవారి జుట్టు నల్లగా, మందంగా, వేగంగా పెరుగుతుంది. ఎందుకంటే ఇందులోని ఒమేగా-3 జుట్టులో తేమ నష్టాన్ని నివారిస్తుంది. అయితే, ఇక్కడ అసలు విషయం ఏంటంటే.. చేపలు శాఖాహారమా లేక మాంసాహారమా అనే సందేహం చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. ఆ వివరాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..

## చేప నిజంగా మాంసాహారమా..
# శాఖాహారమా?
## నిపుణులు చెప్పేది వింటే షాక్ అవ్వాల్సిందే..!

చేపలు శాఖాహారమా లేక మాంసాహారమా అనే ప్రశ్న చాలా మందిలో తలెత్తుతుంది. చేపలు సముద్ర ఆహార వర్గంలోకి వస్తాయి. అయితే, సముద్ర ఆహారం అని పిలువబడే కొన్ని మొక్కలు, గడ్డి కూడా ఉన్నాయి. చేపలకు కళ్ళు, మెదడు, గుండె ఉంటాయని అందరికీ తెలుసు. ఇది ఒక జీవి కాబట్టి, వాటిని మాంసాహారులుగా పరిగణిస్తారు. అయితే, బెంగాల్‌లో చేపలను శాఖాహార ఆహారంగా పరిగణిస్తారు.

మీరు శాఖాహారులు అయితే, చేపల నుండి తీసిన ఒమేగా-3 నూనె శాఖాహారమా లేదా మాంసాహారమా అని ఆలోచిస్తున్నారా..? అయితే, చేప నూనె కూడా మాంసాహారమే అంటున్నారు నిపుణులు. చేప నూనెను చేపల కణజాలాల నుండి తీస్తారు. కాబట్టి ఇది శాఖాహారులకు తగినది కాదు. మీరు శాఖాహారులు అయి ఒమేగా-3 కోసం చూస్తున్నట్లయితే, ప్రత్యామ్నాయాలను ఎంచుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.

# వెల్లుల్లి గురించి మీకు తెలియని హెల్త్ సీక్రెట్స్ ఇవి..!



ప్రకృతిలో అత్యంత సహజ సిద్ధమైన యాంటి బయాటిక్ వెల్లుల్లి గురించి ఈ విషయాలు చాలా మందికి తెలియకపోవచ్చు అంటున్నారు నిపుణులు. అవేం టంటే.. వెల్లుల్లికి ప్రాచీన కాలం నుంచి అన్ని దేశాల చికిత్సలు, వైద్య విధానాల్లో, ఆధునిక ప్రపంచపు వైద్యంలో కూడా ఘనమైన స్థానం ఉంది.వెల్లుల్లిలో అద్భుతమైన ఔషధ గుణాలు ఉన్నాయనే విషయంలో ప్రపంచ దేశాల్లోని వైద్య విధానాల్లో ఏకాభిప్రాయం ఉంది. వెల్లుల్లి మధ్యధరా సముద్ర ప్రాంతంలో పుట్టినట్టు భావి స్తారు. వీటి అవశేషాలు ఈజిప్షియన్ పిరమిడ్లలో సైతం గుర్తించారు పరిశోధకులు. క్రీస్తు పూర్వం మూడు వేల సంవత్సరాల క్రితమే వైద్యంలో వెల్లుల్లిని వాడినట్టు సుమేరియాలో దొరికిన మట్టి బిళ్లలపై గుర్తించారు శాస్త్రవేత్తలు.

ఈజిప్షియన్ల కాలంలో వెల్లుల్లిని అధికంగా వినియోగించే వారు. ఈ కారణంగానే గ్రీకు రచనల్లో ఈజిప్షియన్లను కంపు మనుషులుగా వర్ణించే వారని పరిశోధకులు చెబుతున్నారు. భారతీయ వేదాలలో వెల్లుల్లి ప్రస్తావన పెద్దగా కనిపించదు. మూలికల ప్రస్తావన ఉండే వేదాలలో దీని ప్రస్తావన లేకపోవడంతో ఇతర ప్రాంతాల నుంచి భారత్‌లోకి ప్రవేశించి ఉంటుందని అంచనా వేస్తున్నారు పరిశోధకులు. చరక సంహితలో చర్మ రోగాలకు, వాతాలకు, అంటు వ్యాధులకు, లైంగిక సామర్థ్యాన్ని పెంచే గుణం వెల్లుల్లిలో ఉన్నట్టు పేర్కొన్నారు. చంద్ర గుప్త మౌర్యుడి కాలంలో గ్రీకు దేశంతో ఏర్పడిన వ్యాపార సంబంధాలతో దేశంలోకి వెల్లుల్లి ప్రవేశించి ఉంటుందనే అంచనాలు ఉన్నాయి.

క్రీస్తు పూర్వం రెండవ శతాబ్దంలో రచించిన సుశ్రుత సంహితలో వెల్లుల్లి అజీర్తికి, హృదయ సంబంధిత వ్యాధులకు, జీర్ణ వాహిక వ్యాధులకు, మలబద్ధకానికి ఔషధంగా సిఫార్సు చేశారు.క్రీస్తు శకం ఏడో శతాబ్దంలోనూ వెల్లుల్లి ఆకలిని పెంచుతున్నట్టు, విరిగిన ఎముకల్ని అతికిస్తుందని, రక్తాన్ని శుభ్రం చేస్తుందని, జలుబును నయం చేస్తుం దని, దేహంలో వ్యాధి నిరోధకత పెంచుతుందని పేర్కొన్నారు. సారంగధర సంహిత, ధన్వంతరి నిఘంటువు, బసవరాజీయం వంటి గ్రంథాలలో కూడా వెల్లుల్లి చికిత్స విధానాల ప్రస్తావన ఉంటుందని పరిశోధకులు వెల్లడించారు. భారతీయ వైద్య విధానాల్లో వస్తుగుణ దీపిక, వస్తుగుణ ప్రకాశిక గ్రంథాల్లో వెల్లుల్లి ఔషధ గుణాలను ప్రస్తావిం చారు. తల నొప్పి, క్రిమికీటకాల కాట్లు, నెలసరి నొప్పులు, పేగులలో పురుగులు, గడ్డలు, కణుతులు, హృదయ సంబంధిత వ్యాధులకు వెల్లుల్లి ఉత్తమ ఔషధంగా పనిచేస్తుంది. వెల్లుల్లి ధమనులు పూడుకుపోవడం, గట్టి పడటం వంటి వ్యాధులను నిరోధించడంతోపాటు కొన్ని రకాల క్యాన్సర్లను నిరోధించగల దని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులతో పాటు వైద్యులు సైతం వెల్లడించారు.

## ప్రపంచంలోనే అతి పిన్న వయస్కుడైన
# బిలియనీర్ యూట్యూబర్ ఎవరో తెలుసా?

**27 ఏళ్ల యూట్యూబర్ మిస్టర్ బీస్ట్ అసలు పేరు జిమ్మీ డోనాల్డ్‌సన్. ఇప్పుడు అధికారికంగా ప్రపంచంలోనే అతి పిన్న వయస్కుడైన బిలియనీర్ అయ్యాడు. ఆయన ఇప్పుడు దాదాపు 1 బిలియన్ డాలర్ల (సుమారు రూ.8,350 కోట్లు) విలువైన సంపదను కలిగి ఉన్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే అతను ఈ సంపదను వారసత్వంగా పొందలేదు. కానీ దానిని తన సొంతంగా నిర్మించుకున్నాడు.**

**మిస్టర్ బీస్ట్ ఎవరు?**

జిమ్మీ మే 7, 1998న నార్త్ కరోలినాలోని గ్రీన్‌విల్లేలో జన్మించాడు. అతను కేవలం 12 సంవత్సరాల వయసులో "MrBeast%6000" అనే పేరుతో YouTube ను ప్రారంభించాడు. అతను కళాశాల నుండి తప్పుకుని పూర్తిగా కంటెంట్ సృష్టిని తన కెరీర్‌గా చేసుకున్నాడు. నేడు ఆయనకు MrBeast, Beast Reacts, MrBeast Gaming, MrBeast Philantropy వంటి YouTubeఛానెల్‌లు ఉన్నాయి. మొత్తం సబ్‌స్క్రైబర్‌లు 415 మిలియన్లకు పైగా ఉన్నారు. అతని ప్రధాన ఛానల్ 270 మిలియన్ల సబ్‌స్క్రైబర్‌లతో ప్రపంచంలోనే అత్యధిక సబ్‌స్క్రైబ్ చేయబడిన యూట్యూబ్ ఛానల్‌గా మారింది.

**మిస్టర్ బీస్ట్ విజయ గాథ:**

మిస్టర్ బీస్ట్ వీడియో గేమ్ వీడియోలు, ఇతర వీడియోలు చేయడం ప్రారంభించాడు. 2017లో అతని "కౌంటింగ్‌టు 100,000" వీడియో వైరల్ అయింది. అందులో అతను 44 గంటలు నిరంతరం లెక్కించాడు. దీని తరువాత అతను "200,000కి లెక్కించడం", "మొత్తం నిఘంటువు చదవడం" వంటి వింతైన, ఆకర్షణీయమైన వీడియోలను రూపొందించడం ద్వారా ప్రజాదరణ పొంది ఉన్నత శిఖరాలకు చేరుకున్నాడు.



**స్టంట్, దాతృత్వానికి ఒక ప్రత్యేక ఉదాహరణ:**


2018 నుండి అతను "స్టంట్ ఫిలాంత్రోపీ" అనే కొత్త ట్రెండ్‌ను ప్రారంభించాడు. అంటే పెద్ద సవాళ్లతోపాటు భారీ మొత్తంలో డబ్బును విరాళంగా ఇవ్వడం. మొదట్లో కొందరికి $1,000 ఇవ్వడం ప్రారంభించాడు. అది క్రమంగా లక్షల డాలర్ల బహుమతిగా పెరిగింది. 2019లో అతను ఒక సవాలును నిర్వహించాడు. దీనిలో ఒక మిలియన్ డాలర్ల నగదు బహుమతిని అందుకోవలసి ఉంటుంది. చివరి వరకు వదులుకోని వ్యక్తివిజేత అయ్యాడు. మిస్టర్ బీస్ట్ తన సంపాదనలో ఎక్కువ భాగాన్ని కంటెంట్‌లోనే పెట్టుబడి పెడతాడు. 2022లో అతను తన బ్రాండ్‌ను $1.5 బిలియన్ల వాల్యుయేషన్‌తో పెట్టుబడిదారులకు పరిచయం చేశాడు.

**రికార్డు స్థాయి ఆదాయాలు, గుర్తింపు:**

2023లో టైమ్ మ్యాగజైన్ అతన్ని ప్రపంచంలోని అత్యంత ప్రభావవం తమైన 100 మంది వ్యక్తులలో చేర్చింది. 2024లో అతను ఫోర్బ్స్ జాబితాలో అత్యధికంగా సంపాదిస్తున్న యూట్యూబర్ల జాబితాలో స్థానం పొందాడు. ఆయన కంపెనీ MrBeast బర్గర్స్ 2023లో $223 మిలియన్లు సంపాదిస్తుంది. 2024 లో $700 మిలియన్లకు చేరుకుంటుందని అంచనా.జూన్ 2024లో, కేవలం 26 వయసులో MrBeast అధికారికంగా బిలియనీర్ అవుతాడు. 30 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న ప్రపంచంలోని 16 మంది బిలియ నీర్లలో చేరతాడు. కానీ స్వయంగా ప్రతిదీ సంపాదించిన ఏకైక వ్యక్తి.

## 7000mAh బ్యాటరీతో ఐకూ నియో 10 గేమింగ్ ఫోన్

iQOO Neo 10 ప్రముఖ మొబైల్ తయారీ కంపెనీ ఐకూ మరో కొత్త మోడల్‌ను దేశీయ మార్కెట్‌లో లాంచ్ చేసింది. నియో సిరీస్‌లో 10ను iQOO Neo 10 తాజాగా తీసుకొచ్చింది. గేమింగ్ ప్రియులను దృష్టిలో పెట్టుకుని ఈఫోన్ విడుదల చేసింది. 144 ఎఫ్‌పీఎస్ గేమింగ్‌తో ఈ సెగ్మెంట్‌లో వస్తున్న తొలి ఫోన్ తమదేనని కంపెనీ పేర్కొంది. దీంతో పాటు 7000 ఎంఏహెచ్ బ్యాటరీ, 120W ఫాస్ట్ ఛార్జింగ్ వంటి సదుపాయాలు ఉన్నాయి.నియో 10 స్మార్ట్‌ఫోన్ 6.78 అంగుళాల 1.5K అమోలెడ్ స్క్రీన్‌తో వస్తోంది. 144Hz రిఫ్రెష్ రేటు ఉంది. 5,500 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌తో వస్తోంది. స్నాప్‌డ్రాగన్ 8 జనరేషన్ 4 ప్రాసెసర్ ఉంది. గేమింగ్ కోసం క్యూ1 చిప్‌సెట్‌ను అమర్చారు. ఆండ్రాయిడ్ 15 ఆధారిత ఫన్‌టచ్ ఓఎస్ 15తో వస్తోంది. ఇందులో 50 ఎంపీ సోనీ ఐఎంఎక్స్ 882 ప్రధాన కెమెరా ఇచ్చారు. ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ లభిస్తోంది. 8 ఎంపీ అల్ట్రా వైడ్ యాంగిల్ కెమెరా ఉంది. ముందు వైపు 32 ఎంపీ సెల్ఫీ కెమెరా ఇచ్చారు. ముందూ, వెనుక కెమెరాలో 4kవీడియోలు రికార్డ్ చేయొచ్చు. గేమింగ్ సమయంలో ఫోన్ ఓవర్ హీట్ కాకుండా 7000mm sq వ్యాపర్ ఛాంబర్ థర్మల్ మేనేజ్‌మెంట్ ఉంది. ఐకూ నియో 10లో 7000 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంది. 120W ఫాస్ట్ ఛార్జింగ్‌తో వస్తోంది. ఇన్‌డిస్‌ప్లే ఫింగర్ ప్రింట్ సెన్సర్, ఐపీ 65 రేటింగ్ ఉన్నాయి. బరువు 206 గ్రాములు. ఇక ధర విషయానికొస్తే ఈ ఫోన్ మొత్తం నాలుగు వేరియంట్లలో లభిస్తుంది. 8జీబీ౦128జీబీ వేరియంట్ రూ.31,999కు లబిస్తుంది. 8జీబీ౦256జీబీ వేరియంట్ రూ.33,999, 12జీబీ౦256జీబీ వేరియంట్ రూ.35,999గా నిర్ణయించారు. హైఎండ్ వేరియంట్ 16జీబీ౦512జీబీ స్టోరేజీతో వస్తోంది. దీని ధరను రూ.40,999గా నిర్ణయించారు. ప్రీ బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. జూన్ 3 నుంచి అమెజాన్, ఐకూ ఇండియా ఈ స్టోర్లలో లభ్యమవుతుంది.



## నినాదం మార్కెట్

## లాభాల్లో ముగిసిన
# సూచీలు..
## 25 వేల ఎగువన నిఫ్టీ



**ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా ఐటీ, ఆటో, మెటల్ స్టాక్స్ అండతో సూచీలు వరుసగా రెండో ట్రేడింగ్ సెషన్‌లోనూ లాభపడ్డాయి. ఈయూతో వాణిజ్య చర్చల గడువును జులై 9 వరకు పొడిగిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడంతో 50 శాతం టారిఫ్‌ల అమలు వాయిదా పడింది. తాత్కాలికంగా అనిశ్చితులు చల్లారడంతో ఆసియా మార్కెట్లతో పాటు మన మార్కెట్లూ రాణించాయి. నిఫ్టీ 25 వేల మార్కు ఎగువన ముగిసింది.**

సెన్సెక్స్ ఉదయం 81,928.95 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,721.08) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా అదే జోరును కొనసాగించింది. ఇంట్రాడేలో 82,492.24 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 455.37 పాయింట్ల లాభంతో 82,176.45 వద్ద ముగిసింది. నిఫ్టీ 148 పాయింట్ల లాభంతో 25,001 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 35 పైసలు బలపడి 85.10గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టాటా మోటార్స్, నెస్లే ఇండియా, ఐటీసీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఎటర్నల్, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, సన్‌ఫార్మా, ఎన్టీపీసీ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 64.75 డాలర్లు వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,332 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# నకిలీ విత్తనాలకి అడ్డుకట్ట పడేనా

**ఆసిఫాబాద్, మే 25 (నినాదం న్యూస్):** నకిలీ పత్తి విత్తనాల దందా ఇష్టారాజ్యమైంది. ఆసిఫాబాద్ జిల్లాలోని తూర్పు నియోజకవర్గం సిర్పూర్ కాగజ్ నగర్ లో యథేచ్ఛగా అక్రమార్కులు ఈ వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఏటా వందలాది క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలు ఈ ప్రాంతానికి తీసుకోవచ్చి విక్రయిస్తున్నారు. నకిలీ విత్తనాలను నియంత్రించడం అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారనే విమర్శలు ఉన్నాయి. దీంతో రైతులు పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టినా సరైన దిగుబడి రాక తీవ్రంగా నష్టపోతున్నారు. గడిచిన రెండు నెలల్లో జిల్లా టాస్క్ఫోర్స్ పోలీసులు కాగజ్ నగర్. చింతల మానేపల్లి. పెంచికల్ పేట్ మండలాల్లో మూడుచోట్ల దాడులు చేసి సుమారు రూ.80 లక్షల విలువ చేసే 27 క్వింటాళ్ల నకిలీ విత్తనాలను పట్టుకున్నారు. ఇందులో ఒక్క కాగజ్ నగర్ లోనే రూ 60 లక్షలు విలువ చేసే రెండు టన్నుల బీటీ3 నకిలీ పత్తి విత్తనాలు పట్టుకున్నారు. అంటే ఏ స్థాయిలో నకిలీ దందా కొనసాగుతుందో అర్థం చేసుకోవచ్చు.





**.ఇతర సరుకుల మాటున జిల్లాకు..** నకిలీ విత్తనాల తరలింపులో కేటుగాళ్లు కొత్త పంథా అవలంబిస్తు న్నారు. ఎవరికి అనుమానం రాకుండా వాహనాల్లోతరలిస్తున్నారు. నిత్యా వసర సరుకులు. వడ్ల బస్తాలు. ఉల్లిగడ్డలు. గండి మాటున ఉంచి తరలిస్తున్నట్లు తెలు స్తోంది. అలాగే విత్తనాలు తరలించే వాహనా లకు కారు. బైక్ లాంటి వాటిని ఎస్కార్ట్ గా వినియోగిస్తున్నారు. ఎక్కడైనా పోలీసులు తనిఖీ చేస్తున్నట్లు కనిపిస్తే వెంటనే వాహనాన్ని వెనిక్కి పంపి.. మరోదారి కూడా తరలిస్తున్నారు. ఈ అక్రమార్కుల పై కఠినమైన చర్యలు లేకపో వడంతో పట్టుబడి కేసులు నమోదైన వారిలో ఎలాంటి మార్పు లేకుండా ఉంది.

**.సిర్పూర్ నియోజకవర్గంలో విచ్చలవిడిగా..** సిర్పూర్ నియోజకవర్గంలో నకిలీ విత్తనాలు పెద్ద ఎత్తున చేతులు మారుతున్నాయి. ఆంధ్రప్ర దేశ్ కు చెందిన కొందరు వ్యాపారులు వందలా ది క్వింటాళ్ల నకిలీ విత్తనాలు తెచ్చి అమ్ముతు న్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. కాగజ్ నగర్ కేంద్రంగా దహెగాం. పెంచి కల్ పేట్. చింతలమానేపల్లి. బెజ్జూర్. కౌటల లాంటి మండలాల్లోని గ్రామాల్లో తీసుకొచ్చి విక్రయి స్తున్నారు. ఖరీఫ్ సాగు సీజన్ సమీపించిన నేపథ్యంలో నకిలీ విత్తనాలు జిల్లా రైతులను కలవర పెడుతున్నాయి. సంబంధిత అధికా రులు నకిలీ విత్తనాలను నిర్మూలించాలన్నారు.

ఆనందోత్సాహాల మధ్య

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**.సుల్తానాబాద్, మే 25 (నినాదం న్యూస్):** ఆనందోత్సవాల మధ్య 2004-2005 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఆదివారం సుల్తానాబా ద్ మండలం నారాయణపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పదో తరగతి చదు వుకున్న పూర్వ విద్యార్థులు సమ్మేళనం నిర్వహిం చారు. సుమారు 20 ఏళ్ల తర్వాత వివిధ రంగాల్లో స్థిరపడ్డ అలనాటి పూర్వ విద్యార్థులు అంత ఒకే చోటు కు చేరుకొని ఒకరికొకరు కలుసుకొని పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ,యోగ క్షేమాలు అ డిగి తెలుసుకున్నారు.అలాగే తమ విద్య బుద్ధు లు నేర్పినగురువులు రామ్ కిషన్ రావు, శ్రీనివా స్, జగత్ పాల్,భరత్ కుమార్,చంద్రమౌళి, లక్ష్మీనా రాయణ, జ్యోతి లకు పూర్వ విద్యార్థులు జ్ఞాపిక లు అందజేసి శాలవాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాగర్ రావు, మహేందర్, విద్యా సాగర్,ఉమేష్ రాజు,మంజుల,కస్తూరి,స్వప్న,సం ధ్య, స్రవంతి, పూర్వ విద్యార్థులు, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గ్రామ పాలన అధికారి పరీక్షలు

### -అదనపు కలెక్టర్ డి.వేణు

**.పెద్దపల్లి, మే25(నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లాలో గ్రామ పాలన అధికారి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు.ఆదివారం అదనపు కలెక్టర్ డి.వేణు పెద్ద కాల్వల లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రామ పాలన అధికారి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,గ్రామ పాలన అధికారి పరీక్షలకు పెద్దపల్లి జిల్లాలో 90 మంది అభ్యర్థులు హాజరవు కావాల్సి ఉండగా 82 మంది అభ్యర్థులు హజరయ్యారని పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా వేణుగోపాల్




**.ఆసిఫాబాద్, మే 25(నినాదం న్యూస్):** ఆసిఫాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా వేణుగోపాల్ గెలుపొందారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి పదవులకు గాను 8 మందితో కూడిన ఎన్నికల నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో క్లబ్ అధ్యక్షుడిగా ఆంధ్రజ్యోతి రిపోర్టర్ వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శిగా సాక్షి రిపోర్టర్ వారణాసి శ్రీనివాస్, కోశాధికారిగా ప్రజాపక్షం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కలకుంట్ల శ్రీధర్ లు గెలుపొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తామని, జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతామని ముక్తాకంఠంతో పేర్కొన్నారు. అనంతరం గెలుపొందిన క్లబ్ సభ్యులకు జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు. ప్రెస్ క్లబ్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించిన ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులకు క్లబ్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు రామ్మోహన్, హనుమయ్య, సురేష్, అబ్దుల్ రెహమాన్, మహేష్, కృష్ణంరాజు, తారు, మీర్జా సలీంలతో పాటు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడేది సిపిఐ ఒక్కటే

### -సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి




**.జమ్మికుంట,మే 25 (నినాదం న్యూస్):** పేద ప్రజల కోసం అనునిత్యం పోరాటాలు చేస్తూ పేదల అభ్యు న్నతికి పాటుపడే పార్టీ సిపిఐ ఒక్కటే నని సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి అన్నారు. ఆదివారం రోజున ఇల్లంద కుంట మండల మహాసభ మల్యాల గ్రామంలో మాదారపు రత్నాకర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ సిపిఐ పార్టీ మార్క్సిజం, లెని నిజం పునాదులపై ఆవిర్భవించిందని సమాజంలో అంతరాలు లేని సమ సమాజ స్థాపన కోసం నిర్విరామ పోరాటం చేస్తుందని భూమి లేని నిరుపేదలకు ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు, యువతకు ఉపాధి హక్కుల సాధన కోసం, పేద పిల్లలకు ఉచిత విద్య, వైద్యం కోసం అనేక పోరాటాలు చేసిన చరిత్ర సిపిఐ కి ఉందన్నారు.దున్నేవాడికే భూమి కావాలని భూమి కోసం,భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, బానిసత్వం పోవాలని విరోచితంగా సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి సిపిఐ నాయకత్వం వహించిందని 10 లక్షల ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు పంచిన పార్టీ అని 4,500 మంది అమరవీరులు తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారని ఆయన తెలిపారు.దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చి 11 సంవత్సరాలు అవుతున్న పేదవాడి సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందిందని, ఉద్యోగ ఉపాధి కల్పించడంలో ఘోరంగా విఫలం చెందారని ఆరోపించారు. కార్పొరేట్ బడా పారిశ్రామిక వేత్తలకు ఊడిగం చేయడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పంజాల శ్రీనివాస్, ఇజ్జిగిరి రాంగోపాల్, బుర్ర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయుడు ఎండీ మునీర్ అస్తమయం

- అనారోగ్యంతో తుది శ్వాస విడిచిన పాత్రికేయుడు
- కార్మిక క్షేత్రంలో విషాద ఛాయలు
- సిఎం సంతావం



**.మంచిర్యాల ప్రతినిధి, మే 25(నినాదం న్యూస్):** సీనియర్ పాత్రికేయుడు, తెలంగాణ ఉద్యమ జర్నలిస్టు, సకల జనుల సమ్మె సింగరేణి కన్వీనర్ కామ్రేడ్ ఎండి మునీర్ (60) శనివారం అర్ధరాత్రి తుది శ్వాస విడిచారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ గచ్చిబౌలిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మందమర్రికి చెందిన ఆయన సింగరేణిలో ఉద్యోగిగా చేరిన ఆయన జర్నలిస్టుగా, ఉద్యమకారుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. సింగరేణిలో కార్మికుల పక్షాన నిలిచాడు. తెలంగాణ ఉద్యమ సమయంలో సింగరేణి జేఏసీ చైర్మన్ గా ఉండి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు ఉద్యమ సంఘాలను ఏకం చేసి ముందుండి నడిపించాడు.

**.మంచిర్యాలలో విషాద చాయలు..** మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన ఎండీ మునీర్ సింగరేణి ఉద్యోగిగా విధులు నిర్వహించారు. జర్నలిస్టుగా ప నిచేయడంతో సింగరేణి యాజమన్యం విముఖత చూపడంతో ఉద్యోగానికి రాజీనామా చేశారు. అప్పటినుంచి వటు పత్రికల్లో సేవలు అందించారు. సింగరేణి కార్మికుల సమస్యలు వెలికితీస్తూ వారి పక్షాన నిలబడ్డాడు. సింగరేణిలో విప్లవ కార్మిక సంఘాలతో కలిసి పోరాటం చేశాడు. ఆయన మృతి చెందడంతో జిల్లాలో విషాద ఛాయలు నెలకొన్నాయి. మునీర్ అంత్య క్రియలు మంచిర్యాల జిల్లా స్వగ్రామం మందమర్రిలో నిర్వ హించారు.మునీర్ అంత్యక్రియలు మంచిర్యాల జిల్లా స్వగ్రామం మందమర్రిలో నిర్వహించారు.

**.సిఎం సంతాపం..** సీనియర్ పాత్రికేయుడు ఎండీ మునీర్ మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతావం ప్రకటించాడు. ఆయన మరణం పాత్రికేయ లోకానికి తీరని లోటు అని పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## అపూర్వ కలయిక.. ఆడిపాడిన స్నేహ గణం





**.మంచిర్యాల ప్రతినిధి, మే 25 (నినాదం న్యూస్):** వారంతా ఒకే చోట చదువుకున్న మిత్రులు. పదో తరగతి పూర్తయ్యాక వివిధ కోర్సుల్లో చదివి ఉన్నత స్థానంలో ఎదిగారు. పాఠశాల జ్ఞాపకాలు ఎప్పటికీ మర్చిపోలేనివి. జీవితంలో చెరగని ముద్ర వేస్తాయి. ఆ మధురమైన క్షణాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని శ్రీరాంపూర్ శ్రీ లక్ష్మీ శిశు మందిర్ హై స్కూల్ 2003 2004 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం పాఠశాలలో ఘనంగా జరిగింది. 21 సంవత్సరాల తర్వాత ఎక్కడెక్కడో స్థిరపడిన వాళ్లంతా మళ్లీ చదువులమ్మ ఒడిలో కలుసుకున్నారు. ఆత్మీయ పలకరింపులు, నాటి చిలిపి అల్లరి చేష్టలు, మదుర స్మృతులను నెమరు వేసుకున్నారు. వారు చదువుకున్న తరగతి గదిలో కూర్చొని ఒకసారి పాత జ్ఞాపకాలు గుర్తు తెచ్చుకున్నారు. రోజంతా ఉల్లాసంగా గడిపారు. వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో సత్కరించి మెమొంటోలను అందించారు. మిత్రులందరు ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ తమ చిన్ననాటి స్మృతులను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్ , రాజ్ కుమార్, కనకయ్య, రాజలింగు, రమణారెడ్డి, పూర్వ విద్యార్థులు దిలీప్, తిరుపతి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదాన్ని నక్సలిజాన్ని ఉక్కుపాదంతో అణచివేస్తాం

### -అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**. నిజామాబాద్ ప్రతినిధి, మే 25 (నినాదం న్యూస్) :** మాన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా మార్వాడిగల్లీ బూత్ నెంబర్ 43 బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ నరేంద్రమోదీ సందేశాన్ని విక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధ న్ పాల్ మాట్లాడుతూ నరేంద్రమోదీ జాతిని ఉద్దేశించి గొప్ప సందేశాన్ని ఇచ్చారని అన్నారు.ఆపరేషన్ సిందూర్ లో భారత సైన్యం చూపిన వీరత్వానికి ప్రపంచదేశాలు అశ్చర్యపోయాయన్నారు.ఆపరేషన్ కాగర్ తో 2026 మార్చ్ లోపు దేశంలో నక్సలిజాన్ని నామరూపాలు లేకుండా చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు.ఎందరో జాతీయ వాదులను, మన జవానుల మృతికి కారకుడైనా నంబల కేశవరావు వంటి కరుడుకట్టిన తీవ్రవాదులను హతమార్చడం వల్ల దేశ ప్రజలందరు సంబురాలు చేసుకుంటున్నారన్నారు.వ్యవసాయ రంగంలో భారత దేశం సాంకేతికంగా ఎంతో అభివృద్ధిని సాధించిందని అన్నారు మన తెలంగాణలో సంగారెడ్డి జిల్లాలో డ్రోన్ పరికరంతో 50 ఎకరాలలో మహిళలు పొలాలకు స్ప్రే చేసిన విధానం నిదర్శనం అన్నారు.వ్యవసాయ డ్రోన్ పరికరాలకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ కూడా ఇస్తూ మహిళను, యువతను వ్యవసాయ రంగంలో ప్రోత్సాహిస్తుందని అన్నారు. ఆరోగ్యవంతమైన జీవనానికి ప్రతి వ్యక్తి యోగ అలవాటు చేసుకోవాలన్నారు ప్రపంచ యోగ దినోత్సవం జూన్ 21న ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ఖేలో ఇండియా పేరుతో కేంద్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సాహించే విదంగా జాతీయ, అంతర్జాతీయ, ఓలంపిక్ స్థాయిలో రానించే విదంగా క్రీడాకారులను ప్రోత్సాహించడం జరుగుతుందన్నారు.తేన ఉత్పత్తులలో భారతదేశం అగ్ర స్థానంలో ఉందన్నారు ముఖ్యంగా గిరిజన మహిళలు, యువత ఈ రంగంలో రానిస్తున్నారని తెలియజేసారు.భారత దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడుపుతు గొప్ప ఆర్థిక వ్యవస్థ కలిగిన భారత్ ను ప్రపంచంలో అగ్రగామిగా నిలబెట్టే లక్ష్యంతో బిజెపి కేంద్రప్రభుత్వం పని చేయడం జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో సీతారాం పండే, కమల్, కృష్ణ, గోపాల్ ,వినయ్, ధనరాజ్,మారుతి,జయ ప్రకాష్, బాలకిషన్,ఓం అటల్, అశోక్, రఘునాథ్ చౌదరి, శ్రీను,పవన్ ముందడ,సత్యనారాయణ, నాగలా,సుఖీరాజ్. బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ఒక వరం




**.నిజామాబాద్ ప్రతినిధి, మే 25 (నినాదం న్యూస్ ) :** ఆర్యవైశ్య అఫీషియల్స్, ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మాణిక్ భవన్ స్కూల్ లో నిర్వహించిన ప్రతిభా పురస్కారం 2025 కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ధన్ పాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోదీ అగ్రవర్ణంలో ఉన్న పేద విద్యార్థుల ఉన్నత చదువులకు, ఉద్యోగ అవకాశాలకు ఉపయోగపడే విదంగా ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ తీసుకురావడం గొప్ప చారిత్రాత్మక నిర్ణయం అన్నారు.అగ్రవర్ణ కులాలలో పేద, మధ్యతరగతి విద్యార్థులు ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. విద్యార్థులు మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం, ఆరోగ్యం కోసం విద్యాతోపాటు క్రీడలు, యోగ, కళా సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా రాణించాలని సూచించారు. విద్యార్థులు ఈ రోజుల్లో ఎక్కువ సెల్ ఫోన్ కు బంధీలు అవుతున్నారని దాని ధ్వరా బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని అన్నారు ముఖ్యంగా తల్లి, తండ్రులు వీలైనంత వరకు పిల్లలను సెల్ ఫోన్ కు దూరంగా ఉంచాలని సూచించారు.విద్యార్థులకు చిన్నప్పటినుండే మన ఆచార అలవాట్ల గురించి హిందూ ధర్మ సంస్కృతి సాంప్రదాయాలను అలవాటు చేయాలనీ సూచించారు.అనంతరం పదోతరగతి, ఇంటర్మీడియట్, ఎంసెట్ లలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులను సన్మానించి మెడల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ధన్ పాల్ శ్రీనివాస్, ఇంగు ప్రసాద్, రవీందర్, భోజ రాజు, చిరంజీవ రాజు, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**.భీమదేవరపల్లి మే 25 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని మాణిక్య పూర్ గ్రామంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ సెకండియర్ పాఠశాల లో మూడు గ్రామాలలో నుండి ఈ పాఠశాలలో విద్యార్థులుగా చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది... జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పదో తరగతి (2000-2001) చదువుకున్న రోజుల్లో గడిపిన మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు తప్పు చేస్తే దండించిన ఉపాధ్యాయులను గుర్తు చేసుకున్నారు. చిరిగిన చొక్కా అయినా వేసుకో మంచి బుక్కు కొనుక్కో అంటూ తమను క్రమశిక్షణగా మారుపేరుగా మార్చిన ప్రతి గురువుకు పేరుపేరునా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.. తరగతి గదుల్లో ఆడిన ఆటలు పాటలు ఆకతాయితనంతో చేసిన చిలిపి చేష్టలను గుర్తు చేసుకుని సరదాగా మాట్లాడుకున్నారు. ఇక్కడే పుట్టి ఎక్కడెక్కడో స్థిరపడిన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించుకున్నారు. కష్టం వస్తే తోబుట్టువులుగా మేము ఉన్నామని చిన్ననాటి స్నేహితురాళ్లకు భరోసా ఇచ్చారు మీ ఇంట్లో పండగలు జరుగుతే పిలవకుండా పరవాలేదు కానీ కష్టం వస్తే అన్నయ్య అని పిలవండి అండగా నిలబడతాము. అంటూ ఒకరినొకరు కన్నీళ్లు పెట్టుకున్నారు బరువెక్కిన హృదయాలతో చిన్ననాటి స్నేహితులు నిష్కమించారు.. ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ వీక్షించిన బిజెపి నాయకులు



**.జమ్మికుంట,మే 25 (నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెం 190 వ బూత్ అధ్యక్షులు తాటికంటి మల్లేష్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బిజెపి నాయకులు వీక్షించారు. ఈసందర్భంగా మోడీ తన మనసులోని మాటను దేశ ప్రజలతో పంచుకున్నారు, కాశ్మీర్ లోని పాహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత దేశ ప్రజలు మొత్తం ఏకతాటిపైకి వచ్చి పాకిస్థాన్ పెంచి పోషిస్తున్న ఉగ్రవాదులను అంతమొందించాలని ప్రజలు వారిలోని ఆక్రోశాన్ని వివిధ రకాల నిరసనల రూపంలో వ్యక్తంచేశారు, దాని స్ఫూర్తితోనే భారత ఆర్మీ పాకిస్థాన్ దేశంలోకి వారి ఇళ్ళలోకి వెళ్లి ఉగ్రవాద సంస్థలను ధ్వంసం చేసి ఉగ్రవాదులను అంతమొందించి, సమర్థవంతంగా వారి లక్ష్యాన్ని పూర్తి చేసిందని కొనియాడారు, అలాగే మన తెలంగాణ రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లాలో మహిళా రైతులు వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని డ్రోన్ల ద్వారా రోజులో రెండు మూడు గంటల్లో వ్యవసాయం చేస్తూ మన తెలంగాణా ఆడబిడ్డలు దేశానికి ఆదర్శంగా నిలిచారని, వారిని స్కై వారియర్స్ గా కొనియాడారు, చేతి వృత్తుల్లో నైపుణ్యం పెంచుకుని డిజిటల్ పద్దతిలో అనూహ్య వేగంగా అభివృద్ధి చెందేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని దీనిని దేశ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి శక్తి కేంద్ర ఇంచార్జి ఆకుల రాజేందర్, బూత్ అధ్యక్షులు తాటికంటి మల్లేష్, మదిర పద్మలత, పొనగంటి రవి, ఉడుగుల మహేందర్, కైలాసకోటి గణేష్, యగ్గని చందు, ఆకుల పోచయ్య, బిట్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ సింధూర్‌తో


## దేశం ఖ్యాతి పెరిగింది

### -మన్‌కి బాత్ వీక్షించిన పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు



**.కరీంనగర్, మే 25(నినాదం న్యూస్):** కరీంనగర్ పట్టణం విద్యానగర్ 39 వ డివిజన్ బిజెపి శ్రేణులతో కలిసి పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ఆదివారం రోజున ప్రసారమైన ప్రధాని మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మన్ కి బాత్ కార్యక్రమాన్ని 2014 అక్టోబర్ 3వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారని, అప్పటినుండి ప్రతి నెల చివరి ఆదివారం ఉదయం 11 గంటలకు ఈ కార్యక్రమం ఆల్ ఇండియా రేడియోలో ప్రసారమవు తుందన్నారు. ముఖ్యంగా ఆ నెలలో జరిగిన అంశాలు వివిధ రంగాల్లో భారతీయులు సాధించిన విజయాలను ప్రధాని మోదీ ప్రజలతో పంచుకుంటారని తెలిపారు. ఆపరేషన్ సింధూర్ వల్ల దేశ ఖ్యాతి ఎంతో పెరిగిందని, ఐక్యత ,ప్రదర్శనల తో ప్రతి ఒక్కరు దేశానికి అండగా నిలిచిన అంశాన్ని ప్రధానంగా పీఎం మోదీ ప్రస్తావించారని తెలిపారు. ముఖ్యంగా ప్రధానమంత్రి మన్ కీ బాత్ కార్యక్రమం ప్రతినెల 23 జాతీయ భాషలు, 31 మండలి కాళ్లలో అన్ని కేంద్రాల ద్వారా ఆకాశవాణి ప్రసారం చేస్తుందన్నారు. అలాగే ఇంగ్లీష్ సహా 11 అంతర్జాతీయ భాషల్లోనూఇదిప్రసారమవుతుందన్నారు . సామాన్యులతో అనుసంధానానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ ప్రోగ్రాం ప్రధాని మోదీని ప్రజలకు మరింత చేరువ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో .గుండారపు సంపత్, ప్రదీప్.న్యాత ప్రవీణ్.లక్ష్మణ్ .అశోక్ .చైతన్య అభి .రాంచరణ్,బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఆవు మృతి




**.పెద్దపల్లి రూరల్, మే 25(నినాదం న్యూస్):** జిల్లాలోని పెద్దపెల్లి మండలం గౌరెడ్డిపేట గ్రామానికి చెందిన రైతు బబ్బూరి శ్యామ్ కు చెందిన ఆవు పొలం వద్ద విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ షాక్ తగిలి మృతి చెందింది.పొలం వద్ద ఆవు మేత తింటూ ట్రాన్స్ఫర్ వద్దకు వెళ్ళగా అక్కడ విద్యుత్ షాక్ గురై మృతి చెందినట్లు రైతు విలపిస్తూ వెల్లడించారు.సుమారు ఈ ఆవు విలువ రూ.60 వేల వరకు ఉంటుందని, నిరుపేద రైతును ప్రభుత్వం ఆదుకోవాలని ఊరేడుపేట ప్రజా ప్రతినిధులు, రైతులు కోరారు.

# విద్యుత్ కార్మికులకు రూ. కోటి ప్రమాద బీమా

**దేశ చరిత్రలోనే ఓ రికార్డు**

**ఇందిరమ్మ ప్రభుత్వ ఆలోచనకు అద్దం పడుతుంది**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు**




హైదరాబాద్, (నినాదం): విద్యుత్ కార్మికులకు కోటి రూపాయలకు పైబడి ప్రమాద బీమా అందించడం దేశ చరిత్రలోనే ఒక రికార్డు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఉదయం ప్రజాభవన్‌లో ఎన్‌పీడీసీఎల్ పరిధిలో విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన జోగు నరేష్ కుటుంబ సభ్యులకు రూ.కోటి ప్రమాద బీమా చెక్కుతో పాటు విద్యుత్ శాఖలో నరేష్ శ్రీమతికి కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేసిన సందర్భంగా డిప్యూటీ సీఎం ప్రసంగించారు. విద్యుత్ కార్మికునికి కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కును అందించడం కేవలం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వంలోని సాధ్యం అయ్యింది అన్నారు. గతంలో కార్మికుల కోసం ఏ ప్రభుత్వం ఇంత గొప్పగా ఆలోచన, ప్రయత్నం చేయలేదని తమ ప్రభుత్వం వచ్చాకే ఇది సాధ్యం అయింది అన్నారు. ప్రమాద బీమా మరియు కారుణ్య నియామక పత్రం అందించడం ప్రభుత్వ ఆలోచనకు, కార్యాచరణకు, మానవీయ కోణానికి అద్దం పడుతుంది అన్నారు. కార్మికులకు ప్రమాద బీమా పథకాన్ని మొదట సింగరేణిలో ప్రవేశపెట్టి అనంతరం విద్యుత్ సంస్థల్లోనూ ఆచరణలోకి తీసుకువచ్చిన విషయాన్ని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. కోటి రూపాయల పైబడి ప్రమాద బీమా విద్యుత్ సంస్థలో పనిచేసే కార్మికుల అందరిలో ఓ కొత్త భరోసా నింపుతుంది అన్నారు. విద్యుత్ ఉద్యోగులు అంకితభావంతో రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని డిప్యూటీ సీఎం కోరారు. ప్రభుత్వ ఆలోచనను సమర్థవంతంగా అమలు చేసిన Dp ÈMD వరుణ్ రెడ్డిని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అభినందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి విద్యుత్తు, బ్యాంకు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

**కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్**

**ఇందిరా మహిళా శక్తి కింద రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన కార్యక్రమం**




మేడ్చల్ మల్కాజిగిరి,మే26,(నినాదం న్యూస్): కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో మారేడ్ పల్లి మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లో మెప్మా అధికారులు, బ్యాంకు మేనేజర్లు మహిళా సంఘాలతో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా మహిళా శక్తి కింద రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అధికారులు అవగాహన కల్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంలో భాగంగా కంటోన్మెంట్ మహిళలను కోటీశ్వరులను చేయడమే తన లక్ష్యం అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా బ్యాంకు అధికారులు ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న పథకాలను, వినియోగించుకునే విధానాన్ని మహిళా సంఘాల సభ్యులకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సక్రమంగా వినియోగించుకుంటే విజయం సాధించవచ్చని, సలహాలు, సూచనలు అందించడానికి అధికారులతో పాటు తను ఎప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. ఆలోచనలు ఎప్పుడూ పెద్ద స్థాయిలో ఉండాలని, దానికి తగ్గటు పట్టుదల కృషి ఉంటే తప్పక విజయం సాధించవచ్చని అన్నారు. పథకాలను వినియోగించుకునే వారికి ఎమ్మెల్యే అన్ని విధాల సహకారం అందిస్తానని హామి ఇచ్చారు. మహిళలు బాగుంటేనే కుటుంబం బాగుంటుంది, కుటుంబం బాగుంటేనే సమాజం బాగుటుందని అందుకే కాంగ్రెస్ ప్రభుత్వ మహిళల అభివృద్ధికి, సాధికారితకు పెద్ పీటవేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా పట్టణ మిషన్ కో ఆర్డినేటర్ ప్రకాశ్, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ నర్సింహులు, ఎస్‌బిఐ బ్రాంచ్ మేనేజర్ రాజు నాయక్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సునంద తో పాటు పెద్ద ఎత్తున మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** రానున్న వర్షాకాలం నేపథ్యంలో సంబం ధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని హను మకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం వివిధ శాఖల అధికారులతో వరద ముప్పు నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, మున్సిపల్, వైద్య ఆరోగ్య, విద్యుత్, పోలీస్, అగ్నిమాపక, వ్యవసాయ, ఆర్ అండ్ బి, తదితర శాఖల అధికారులు రానున్న వర్షాకాలంలో ఆయా శాఖల తరపున తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ రానున్న వర్షాకాలం నేపథ్యంలో ముంపు ప్రాంతాలను అధికారులు ముందస్తుగా గుర్తించాలని సూచించారు. ముంపు ప్రాంతాల్లో తీసుకోవలసిన చర్యలకు సిద్ధంగా ఉండాలన్నారు. రోడ్లు తెగిపోయే ప్రాంతాలను ఆ శాఖ అధికారులు ముందస్తుగానే గుర్తించాలన్నారు. గ్రామీణ, అర్బన్ ప్రాంతాలలో వర్షపునీరు కారణంగా రాకపోకలకు ఇబ్బందికరంగా మారే ప్రాంతాలను గుర్తించాలన్నారు. చెరువులు, వాగుల స్థితిని ఎప్పటికప్పుడు శాఖ అధికారులు గుర్తించి చర్యలు చేపట్టాలన్నారు. వాగులు పారే ప్రాంతాలను అధికారులు గుర్తించాలని, వాటిని సంబంధిత మండలాల తహసీల్దారులు పర్యవేక్షించాలన్నారు. చెరువుల కట్టలు బలోపేతంగా ఉండేటట్టు ఆ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎస్డిఆర్ఎఫ్ సిబ్బంది సిద్ధంగా ఉండాలన్నారు. వర్షాకాలంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. శిథిలావస్థకు చేరిన పాత భవనాలను అధికారులు ముందస్తుగా గుర్తించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సరిపోను మందులు నిల్వలు ఉంచాలని పేర్కొన్నారు. వర్షాకాలం నేపథ్యంలో కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేయాల న్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరం గల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిష నర్ అశ్వినితానాజీ వాకడే మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో గ్రేటర్ వరంగల్ పరిధిలో అన్ని చర్యలు తీసుకుంటున్న ట్లు తెలిపారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిపి సలీమా, ఇన్చార్జి కలెక్టర్ వై వి గణేష్, మేన శ్రీను, సిపిఓ సత్యనారాయణరెడ్డి, డీఏవో రవీందర్ సింగ్, డిపిఓ లక్ష్మి రమాకాంత్, డిఎం హెచ్ఓ అప్పయ్య, ఆర్డిఓ కే.నారాయణ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనులను
# త్వరగా పూర్తి చేయాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు**

**సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సమీక్ష**

**ఆసుపత్రి నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన సీఎస్, ఆర్ అండ్ బీ స్పెషల్ సీఎస్**



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించేందుకు నిర్మిస్తున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణాభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు అన్నారు. ఆయన సోమవారం ఆర్ అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్‌తో కలిసి కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆస్పత్రి ప్రాంగణంలోని సమావేశపు హాలులో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ ప్రజల వైద్య అవసరాల కోసం నిర్మిస్తున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను వేగవంతంగా పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని అన్నారు. దేశంలోనే అత్యదిక నిధులతో మెరుగైన వైద్య సేవలు, ఆధునిక సదుపాయాలతో నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి పనులను నిర్దేశిత గడువు నాటికి పూర్తి చేయాలన్నారు. ఉత్తర తెలంగాణకు తలమానికంగా... జిల్లాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని పేర్కొన్నారు. ఆసుపత్రి నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలన్నారు. వరంగల్‌లో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఐకానిక్ హాస్పిటల్ అని పేర్కొన్నారు. అనంతరం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్ అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆసుపత్రి భవన నిర్మాణానికి సంబంధించి ఇప్పటివరకు పూర్తయిన పనుల గురించి అధికారులు సీఎస్ కు వివరించారు. ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి మ్యాప్ లను పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తి చేసిన పనులను అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు వివరించారు. ఇదిలా ఉండగా అంతకుముందు హైదరాబాద్ నుండి వరంగల్ ఎన్ఐటి అతిథి గృహానికి చేరుకున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన రామకృష్ణారావుకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్, హనుమకొండ, జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్యశారద,ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. ఈ సమీక్షలో వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, ప్రావీణ్య, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ హెల్త్ నరేంద్ర కుమార్, ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్‌రెడ్డి, ఎస్ ఈ నాగేంద్ర, ఎల్ అండ్ టి ఏరియా మేనేజర్ సెంకట్ రెడ్డి, కెఎంసి ప్రిన్సిపాల్ రాంకుమార్ రెడ్డి, ఎంజిఎం సూపరింటెండెంట్ కిషోర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూముల సర్వేల్లో...
# సర్వేయర్ల పాత్ర గణనీయమైంది

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**




నల్లగొండ ప్రతినిధి, (నినాదం): భూముల సర్వేలో సర్వేయర్ల పాత్ర ముఖ్యమైనదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం ఉదయాదిత్య భవన్ లో నిర్వహించిన లైసెన్స్ సర్వేయర్ల ధ్రువపత్రాల పరిశీలన, సామగ్రి పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ నెల 26 నుండి సుమారు 50 పనిదినాలు లైసెన్స్ సర్వేయర్లకు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. వివిధ సందర్భాలలో నిర్వహించే సర్వే సమయంలో సర్వేయర్ల పాత్ర మరువలేనిదని అన్నారు. భూములకు సంబంధించి సర్వేయర్లు వివిధ రకాల సర్వే నిర్వహించాల్సి ఉంటుందని, ప్రభుత్వ భూముల సర్వే, అసైన్డ్ భూముల సర్వే, ప్రాజెక్టుల సందర్భంగా భూసేకరణకు సంబంధించి నిర్వహించే సర్వే, ఎఫ్ లైన్ సర్వే వంటి సర్వేల సమయంలో సర్వేయర్లు ముఖ్యపాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ప్రత్యేకించి రెవెన్యూకు సంబంధించి గ్రామాలు,మండలాల అంతర్గత సరిహద్దుల నిర్ణయంలో, అలాగే అంతర్గత సరిహద్దుల వివాదాల పరిష్కారానికి నిర్వహించే సర్వే విషయంలో సర్వేయర్లది కీలక పాత్ర అని అన్నారు. అందువలన సర్వేయర్లు శిక్షణకు హాజరై జాగ్రత్తగా అన్ని అంశాలను క్షుణ్ణంగా విని అర్థం చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ 150 మంది లైసెన్స్ సర్వేయర్ల కు సర్వే సామాగ్రిని పంపిణీ చేశారు. కాగా జిల్లాలో లైసెన్స్ సర్వేయర్లకై మీ సేవ ద్వారా 819 మంది దరఖాస్తు చేసుకోగా, మొదటి విడతన సోమవారం 409 మంది ధ్రువపత్రాలు పరిశీలించడం జరిగింది. 2వ విడత ఆగస్టులో మరో 410 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.లైసెన్స్ సర్వేయర్లకు మహాత్మా గాంధీ యూనివర్సిటీలో శిక్షణ ఇవ్వనున్నారు.ఈ కార్యక్రమానికి సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఇంచార్జ్ ఏడి సుజాత, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్స్ రమణయ్య,సూపరింటిండెంట్ రాధాకృష్ణ, తదితరులు హాజరయ్యారు.

NINADAM CINEMA

## పవన్ కళ్యాణ్ సినిమాలు
# ఆపే దమ్ము ఎవరికీ లేదు





మరి హరవీరమల్లు విషయంలో తప్పుగా వెళ్లింది. థియేటర్ల బంద్ అన్నది లేనేలేదు. మంత్రి దుర్గేశ్‌కు ఇదే విషయం చెప్పారు. మీడియా సమావేశంలో నిర్మాత దిల్ రాజ్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సినిమాలు నడవకుండా ఆపే దమ్ము ఎవరికీ లేదని, థియేటర్ల మూసివేత జరగదని దిల్‌రాజ్ స్పష్టం చేశారు. రెంట్, పర్సెంట్ గొడలవలతో అనవసరంగా థియేటర్ల మూత అంశం ప్రచారం జరిగిందన్నారు. థియేటర్ల వివాదం అంశం మీద అనేక చర్చలు జరుగుతున్న క్రమంలో నిన్న అల్లు అరవింద్ తర్వాత సోమవారం దిల్ రాజు మీడియా ముందుకు వచ్చారు. నిర్మాతలందరం ఎగ్జిబిటర్ల సమస్యలపై చర్చించాం. 'హరిహర వీరమల్లు' విషయంలో తప్పుగా వెళ్లింది. పవన్‌కల్యాణ్ సినిమాలను ఆపే దమ్ము, ధైర్యం ఎవరికీ లేదు. మంత్రి దుర్గేష్కు ఫోన్ చేస్తే థియేటర్లు మూసివేయరని స్పష్టంగా చెప్పా. తప్పుడుగా సమాచారం వచ్చిందని ఆయనకు వివరించా. జూన్ నెలంతా పెద్ద సినిమాలున్నాయి. ఈ సమయంలో సినీ పరిశ్రమను ఎలా కాపాడుకోవాలనేదే అందరి తపన అని అన్నారు. జూన్, జులై, ఆగస్టు సినిమాలకు కీలక సీజన్. ఈస్ట్ గోదావరిలో ఓ వ్యక్తితో మొదలైన సమస్య తెలంగాణకు ఆపాదించారు. సినిమా వాళ్లకు రెండూ ప్రభుత్వాలు చాలా ముఖ్యం. సినీ పరిశ్రమకు, ప్రభుత్వానికి మధ్యలో అనుసంధానంగా ఉండాలనే సీఎం రేవంత్‌రెడ్డి నన్ను ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా పెట్టారు. కళ్యాణ్‌గారు చెప్పాక పక్కంటికి వెళ్లినంత సులభంగా వెళ్లి పేపర్ పట్టుకొని టికెట్ ధరలు పెంచుకొని వస్తున్నారు. అందరం కలిసి ఐక్యంగా ఉండాలనే ఆలోచన మా దగ్గర తక్కువ. ఉత్తరాంధ్రలో మాకు డిస్ట్రిబ్యూషన్ ఆఫీసు ఉంది, అక్కడ 20 థియేటర్లు ఉన్నాయి. రెండు ప్రభుత్వాలు సినీ పరిశ్రమకు అండగానే ఉన్నాయి. ఛాంబర్‌లోనే కొట్టుకుంటారు. ఐక్యత లేదు. ఈ ఎపిసోడ్‌తో ఇప్పటికైనా తెర దించుదాం అని దిల్‌రాజు అన్నారు. ఇకపోతే అసలు ఈ వివాదం ఎక్కడ మొదలైంది అనే విషయం మీద ఆయన క్లారిటీ ఇచ్చారు. ఈ అంశం ఎక్కడ మొదలైంది అంటే ఏప్రిల్ 19వ తేదీన ఈస్ట్ గోదావరి డిస్ట్రిబ్యూటర్స్ ఎగ్జిబిటర్స్ అందరూ ఒక మీటింగ్ పెట్టుకున్నారు. అప్పుడు ఆ మీటింగ్ లో ఎగ్జిబిటర్లు వాళ్లకున్న సమస్యలు చెప్పుకొని రెంటల్ విధానాల్లో సినిమాలు ఆడిస్తే మాకు వర్కౌట్ కావడం లేదు కాబట్టి మాకు పర్సంటేజీ విధానం ఉంటే బాగుంటుందని డిస్ట్రిబ్యూటర్లకు చెప్పడం జరిగింది. ఈరోజు ప్రతి సినిమా సంవత్సరంలో 150 సినిమాలు రిలీజ్ అయితే 90 సినిమాలు అందరూ పర్సంటేజ్ విధానంలోనే రిలీజ్ చేస్తున్నారు. కొన్ని సినిమాలు మాత్రమే రెంట్ ఆర్ పర్సంటేజ్ విధానాల్లో ఆడుతున్నారు. అక్కడే ఎగ్జిబిటర్లకు కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. ఈ క్రమంలోనే ఈస్ట్ గోదావరిలో డిస్ట్రిబ్యూటర్లు ఎగ్జిబిటర్లు మీటింగ్ పెట్టుకుని వారు ఈ విధానం తీసుకురావాలని కోరడం జరిగింది. అయితే డిస్ట్రిబ్యూటర్లు ఆ విషయాన్ని ఒప్పుకోలేదు. అదే విషయం మా హైదరాబాదులో ఉన్న నిర్మాతల దృష్టికి వచ్చింది. ఏప్రిల్ 26వ తేదీన నిర్మాతల గిల్డ్ మీటింగ్ జరిగింది. ఆ మీటింగ్ సమయానికి ఒకవేళ జూన్ 1వ తేదీకి వారు కోరుకున్న విధంగా పర్సంటేజీ విధానంలో సినిమాలు ఆడించకపోతే సినిమా థియేటర్లో ఆపాలమే నిర్ణయం తీసుకున్నట్లు మా దృష్టికి తీసుకువచ్చారు. ఇది ఎగ్జిబిటర్లు డిస్ట్రిబ్యూటర్లు మధ్య ఈస్ట్ గోదావరి జిల్లాలో జరిగిన సంఘటన.. అది మా గిల్డ్ దృష్టికి వచ్చినప్పుడు గిల్డ్ లో ఉన్న నిర్మాతలు అందరూ అసలు వాళ్ళకి ఎందుకు వర్కౌట్ కావడం లేదు అని ఆలోచించి, ఒక ఆరు నెలలు వారికి అవుతున్న ఖర్చు ఏమిటి వారికి వస్తున్న ఆదాయం ఏమిటి అనే విషయాలు బేరీజు వేసి వారికి ఎందుకు వర్కౌట్ అవడం లేదు అనేది పరిశీలించడం కోసం వారిని స్టేట్‌మెంట్స్ తీసుకురావాలని అడుగుదామనుకున్నాం. వచ్చినప్పుడు డిస్కషన్ లో పెట్టి నిజంగా ఎగ్జిబిటర్లకు సమస్య ఉందా లేదా అనేది పరిశీలించాలి అనుకున్నాం. నిజానికి నేను డిస్ట్రిబ్యూటర్ గా దాదాపు అన్ని ఏరియాలో కవర్ చేస్తున్నాను. ఎగ్జిబిటర్ల కష్టాలు కూడా మాకు తెలుసు. మేము నిర్మాతలుగా లేదా డిస్ట్రిబ్యూటర్లుగా బాగా డబ్బులు వస్తుంటే మొదటి వారం రెంట్ ఇస్తున్నాం రెండోవారం పర్సంటేజీ విధానం ఇస్తున్నాం. ఇది వాళ్లకు నిజంగా ఇబ్బందికరమైన విషయమే. దానికి సొల్యూషన్ మేము చాలా రోజుల నుంచి అనుకుంటు-న్నాం కానీ ఉన్న పరిస్థితుల కారణంగా నిర్మాతలు కూడా హ్యాపీగా లేరు. కాబట్టి ఆ సొల్యూషన్ రావడం లేదు. అని ఆయన అన్నారు.

## అంజలి టాలెంట్‌ను గుర్తించని టాలీవుడ్

హీరోయిన్ అంజలి గురించి పరిచయం అక్కర్లేదు. తెలుగు అమ్మాయి అయినప్పటికి తమిళంలో స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. టాలీవుడ్‌లో మాత్రం ఎప్పుడూ ఛాన్సుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి. వెంకీ, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, రామ్ చరణ్ వంటి స్టార్ హీరోలు జతకట్టిన.. అవకాశాలు మాత్రం దక్కడం లేదు. ఆమె మంచి నటిగా గుర్తింపు పొందినా పెద్దగా పట్టించుకోవడం లేదు. ప్రజెంట్ ఆమె చేతిలో ఒక్కటంటే ఒక్క తెలుగు సినిమా కూడా లేదు. గీతాంజలి మళ్లీ వచ్చింది, గేమ్స్ ఆఫ్ గోదావరి, గేమ్ ఛేంజర్ లాంటి వరుస ప్లాపులు ఆమెకు ఛాన్సులు లేకుండా చేస్తున్నాయి. గ్లామర్ షో చేస్తూ టాలెంట్ ఉన్నప్పటికి.. టాలీవుడ్ దర్శకులు ఆమెను కన్సిడర్ చేయడం లేదు. కానీ..తెలుగు ఇండస్ట్రీ కాదంటున్నా.. తమిళ చిత్ర పరిశ్రమ అంజలికి ఎప్పుడూ ఛాన్సులు ఇస్తూనే ఉంది. రీసెంట్‌గా 'మదగజరాజా'తో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ తెలుగమ్మాయి.. ప్రస్తుతం కోలీవుడ్‌లో రెండు సినిమాలు చేస్తోంది. 'ఈగై' తో పాటు 'పరందు పో' అనే మూవీ చేస్తోంది. పరాయి ఇండస్ట్రీ హీరోయిన్స్ ని కోట్లు పెట్టి తీసుకుంటారు.. కానీ తెలుగు టాలెంటెడ్ యాక్టర్స్ ను మాత్రం గుర్తించరు అనే అపవాదు ఎప్పటి నుంచో ఉంది. ఇక అంజలి విషయంలో ఇదే జరుగుతుంది.



## 28న మిరాయ్ మూవీ టీజర్



హనుమాన్' మూవీతో తేజ సజ్జా మార్కెట్ ఎలా పెరిగిందో తెలిసిందే. ఒక్కసారిగా పాన్ ఇండియా హీరో అయ్యాడు. తెలుగు సూపర్ హీరోగా మారిపోయాడు. దీంతో తన తదుపరి ప్రాజెక్టులు ఆచితూచి ఎంచుకుంటూ వస్తున్న తేజ, ప్రస్తుతం 'మిరాయ్' అనే చిత్రంలో ఫుల్ బిజీగా ఉన్నాడు. సూపర్ యోధ పాత్ర కోసం మరోసారి కంప్లీట్‌గా మేకోవర్ అయ్యారు తేజ. మనోజ్ మంచు విలన్‌గా, రీతికా నాయక్ కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, స్పెషల్ గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. ఇక తాజాగా ఇప్పుడు మూవీ టీం నుంచి అప్డేట్ అయితే వచ్చింది. మే 28న టీజర్ రాబోతున్నట్లు ప్రకటించారు. మిరాయ్ టీజర్ వచ్చిన తర్వాత లెక్క వేరేలా ఉంటుందని టీం హైప్ పెంచేస్తోంది. కాగా ఈ ప్రకటనలో భాగంగా ఓ పోస్టర్ కూడా రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో తేజ రన్నింగ్ ట్రైన్‌పై వెళ్తు కనిపించాడు. ఇక వీరికి తగ్గట్టుగా రానా కూడా మిరాయ్ మీద అంచనాలు పెంచే పనిలో పడ్డారు. కాగా ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా 8 భాషల్లో, 2డీ, 3డీ ఫార్మాట్లలో గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు.

## కన్నప్పలో ప్రభాస్ పాత్ర అమోఘం

**ప్రమోషన్ కార్యక్రమంలో మంచు విష్ణు**



కన్నప్ప ప్రమోషన్లు జోరుగా సాగుతున్నాయి. జూన్ 27న వస్తున్న ఈ సినిమాపై అంచనాలు రోజురోజుకూ పెంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభాస్, కాజల్, అక్షయ్ కుమార్, మోహన్ లాల్ కీలక పాత్రల్లో చేస్తున్న సంగతి తెలిసిందే కదా. అయితే ప్రభాస్ పాత్ర గురించి పెద్ద చర్చ జరుగుతోంది. ఇప్పటికే ప్రభాస్ పాత్ర గురించి మంచు విష్ణు రకరకాల కామెంట్లు- చేస్తూ వస్తున్నాడు. తాజాగా ప్రభాస్ పాత్ర కన్నప్పలో ఎంత టైమ్ ఉంటుందో చెప్పి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాడు. ఈ సినిమాలో ప్రభాస్ ను అతిథి పాత్ర కోసం తీసుకోవాలని ముందుగా అనుకున్నాం. కానీ తర్వాత 30 నిముషాల వరకు ప్రభాస్ పాత్రను పెంచేశాం. చివరి 50 నిముషాలు ప్రభాస్ ను ప్రేక్షకులు చూసి ఎంజాయ్ చేస్తారు. నాకు తెలిసి ఈ పాత్ర ప్రభాస్ లైఫ్ లో ది బెస్ట్ అవుతుందని నేను అనుకుంటు-న్నాను. పాత్ర అద్భుతంగా వచ్చింది. ప్రభాస్ హైట్, ఫేస్ కట్ అవన్నీ దృష్టిలో పెట్టు-కుని డిజైన్ చేశాం. ప్రభాస్ కు మా నాన్న మోహన్ బాబుకు మధ్య వచ్చే సీన్లు అద్భుతంగా ఉంటాయి. ఇందులో మోహన్‌లాల్ పాత్ర 15 నిమిషాలు, అక్షయ్ కుమార్ 10 నిమిషాలు కనిపిస్తారు. సినిమా మొత్తం3 గంటల 10 నిమిషాలు ఉంటుంది. ప్రభాస్ పాత్ర మూవీపై మంచి ఇంపాక్ట్ చూపిస్తుంది' అంటూ చెప్పారు విష్ణు.



## గ్యాంబ్లర్ టీజర్ విడుదల

సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'గ్యాంబ్లర్స్'. చైతన్య దర్శకత్వం వహించిన ఈ సినిమా జూన్ 6న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా దీని టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. 'యుద్ధం ఎక్కడ మొదలు పెట్టాలో తెలియాలి.. జూదం ఎక్కడ ఆపాలో తెలియాలి' అనే డైలాగుతో ప్రారంభమైన టీజర్ ఆసక్తిగా ఉంది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741